అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :26 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 05 - అక్టోంబర్ - 2025

## ఆదాయంలో ఏపీ జోరు.. జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు




- సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు
- నికర జీఎస్టీ రాబడి రూ.2,789 కోట్లుగా నమోదు
- గతేడాదితో పోలిస్తే 7.45 శాతం పెరిగిన నికర రాబడి
- పెట్రోలియం వ్యాట్‌తో ఖజానాకు రూ.1,380 కోట్ల ఆదాయం
- వృత్తిపన్ను వసూళ్లలో 43.75 శాతం భారీ వృద్ధి
- తొలి ఆరు నెలల్లో రూ.26,686 కోట్లకు చేరిన మొత్తం రాబడి

అమరావతి : ఏపీ ఆదాయార్జనలో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ ఆర్థికంగా పటిష్టమైన పునాదులపై పయనిస్తోంది. ప్రత్యేకించి 2025 సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు మిగతా..2లో

## తెలంగాణ స్థానిక ఎన్నికల యుద్ధం



### : కోర్టు తీర్పు ముందే అభ్యర్థుల ఖరారుకి నేడే ముగ్గురు చొప్పున పేర్ల సిఫారసుకు సీఎం రేవంత్ ఆదేశం

- గెలుపు ప్రతిష్ఠాత్మకం కావడంతో, కాంగ్రెస్ నోటిఫికేషన్‌కు ముందే (అక్టోబర్ 9) అభ్యర్థులను ఖరారు చేసేందుకు కసరత్తు వేగవంతం చేసింది.
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, నేడు (ఆదివారం) సాయంత్రంలోగా ప్రతి స్థానానికి సామాజిక సమీకరణాల ఆధారంగా ముగ్గురు అభ్యర్థుల పేర్లను సిఫారసు చేయాలని మంత్రులకు సూచన.
- జెడ్పీటీసీ ఎంపికను టీపీసీసీ కమిటీకి, సర్పంచ్, ఎంపీటీసీ ఎంపికను డీసీసీలకు అప్పగిస్తూ కీలక నిర్ణయం.
- కోర్టు తీర్పునకు ఒక రోజు ముందే, అంటే ఈ నెల 8వ తేదీన అన్ని స్థానాలకు అభ్యర్థుల ప్రకటన చేయాలని టీపీసీసీ లక్ష్యంగా పెట్టుకుంది.

హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థలకు కాంగ్రెస్ సమాయత్తం అవుతోంది. అధికారంలో ఉండటంతో ఈ ఎన్నికల్లో గెలుపును ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. 42 శాతం బీసీ రిజర్వేషన్లు...పథకాలు తమకు కలిసి వస్తాయని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. అటు బీఆర్ఎస్ పార్టీ మిగతా..2లో

# యువశక్తికి 60 వేల కోట్ల బలం

### : దేశవ్యాప్తంగా వెయ్యి ఐ.టి.ఐ.లకు కొత్త జీవం పోసిన పీఎం-సేతు

2లో

- రూ. 60,000 కోట్ల పెట్టుబడితో 1,000 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థల (ఐ.టి.ఐ.ల) అభివృద్ధి.
- ఈ సంస్థలను 'కేంద్ర-శాఖ' (హబ్-అండ్-స్పోక్) పద్ధతిలో ఆధునిక వసతులు, డిజిటల్ తరగతులతో మెరుగుదల.
- దేశవ్యాప్తంగా 47 నైపుణ్య ప్రయోగశాలలు ఏర్పాటుచే పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ.
- పట్టభద్రులకు 1,000 ఆర్థిక సాయం, నైపుణ్య విశ్వవిద్యాలయం, ఎన్.ఐ.టి. పాట్నా కొత్త ఆవరణ ఆవిష్కరణ.



న్యూఢిల్లీ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు యువత భవిష్యత్తును బలోపేతం చేసే లక్ష్యంతో రూ. 62,000 కోట్లకు పైగా విలువైన పలు ముఖ్యమైన కార్యక్రమాలను తాజాగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానమైనది రూ. 60,000 కోట్ల భారీ పెట్టుబడితో కూడిన కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం-సేతు (ప్రధానమంత్రి నైపుణ్యం, ఉపాధి మార్పు). ఈ పథకం కింద,

# "ప్రాణం పోయినా అన్యాయం జరగనివ్వను"

### - (ఆర్.ఆర్.ఆర్.) మార్పులపై రైతుల ఆందోళనల వేళ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ప్రకటన

- రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్.ఆర్.ఆర్.) మార్పులపై రైతులు ధర్నాలు, ఆందోళనలు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి.
- ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) మాత్రమే పూర్తయిందిబీ అలైన్‌మెంట్ ఇంకా సిద్ధం కాలేదని స్పష్టీకరణ.
- భూములు కోల్పోతున్న రైతులకు ఇచ్చే నష్ట పరిహారం మొత్తాన్ని మరింత పెంచుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ.
- కొత్త అలైన్‌మెంట్‌తో ప్రాజెక్టు దూరం 189 కి.మీ. నుండి 198 కి.మీ.లకు, వ్యయం రూ. 20 వేల కోట్లకు పెరిగింది.




హైదరాబాద్ : ప్రాణం పోయినా అన్యాయం జరగనివ్వ.. ఆర్.ఆర్.ఆర్.పై మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్.ఆర్.ఆర్.) ప్రాజెక్టు అలైన్‌మెంట్‌లో ప్రభుత్వం చేసిన మార్పులపై రైతులు రోడ్లెక్కి తీవ్ర స్థాయిలో ఆందోళనలు మిగతా..2లోం

## అమెరికాలో దుండగుడి కాల్పుల్లో హైదరా బాద్ విద్యార్థి మృతి




2లో

- అమెరికాలో ప్రజ్వరిల్లిన తుపాకీ సంస్కృతి
- ఉదయం డాలస్ నగరంలో కాల్పుల ఘటన
- ప్రాణాలు కోల్పోయిన చంద్రశేఖర్
- చంద్రశేఖర్ స్వస్థలం హైదరాబాదులోని ఎల్బీనగర్
- బీడీఎస్ అనంతరం ఉన్నత చదువుల కోసం అమెరికా పయనం

## ఒకవైపు శాంతి చర్చలు.. మరోవైపు గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. ఆరుగురి మృతి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి ప్రణాళికకు హమాస్ సుముఖత

ఒప్పందంలోని మొదటి దశ అమలుకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్

శాంతి చర్చల మధ్యే గాజాపై ఇజ్రాయెల్ దాడుల కొనసాగింపు

తాజా దాడుల్లో ఆరుగురు పాలస్తీనియన్ల మృతి చెందినట్లు వెల్లడి



### గాజాపై బాంబు దాడులు ఆపాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ పిలుపు

న్యూఢిల్లీ : గాజాలో శాంతిస్థాపన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనిపిస్తున్న వేళ కూడా, ఇజ్రాయెల్ తన దాడులను ఆపలేదు.

## భారత్‌కు నీరవ్ మోదీ.. అప్పగింతకు డేట్ ఫిక్స్?



- పీఎన్‌బీ స్కామ్ నిందితుడు నీరవ్ మోదీ అప్పగింతలో కీలక పరిణామం
- నవంబర్ 23న భారత్‌కు తీసుకొచ్చే అవకాశం
- బ్రిటన్ ప్రభుత్వానికి భారత్ అధికారిక హామీ
- ఆర్థిక మోసం, మనీ లాండరింగ్‌పైనే విచారణ అని స్పష్టీకరణ
- ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలుకు తరలింపునకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్ల రూపాయల మేర మోసగించి, దేశం విడిచి పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అప్పగింత విషయంలో కీలక ముందడుగు పడింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, నవంబర్ 23న నీరవ్ మోదీని బ్రిటన్ నుంచి భారత్‌కు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

## కనుమరుగయ్యాయనుకుంటే.. 40 ఏళ్ల తర్వాత కనిపించిన అరుదైన పక్షులు!



- చెన్నై అడయార్ తీరంలో రెండు అరుదైన పక్షి జాతుల ప్రత్యక్షం
- దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కనిపించిన ఆయిస్టర్‌క్యాచర్, సాండర్స్ టెర్న్
- ఒకప్పుడు తమిళనాడు తీరంలో విరివిగా కనిపించే పక్షులు
- ఆవాసాల విధ్వంసంతో కనుమరుగైన వైనం
- పర్యావరణ పునరుజ్జీవనానికి ఇది సంకేతమంటున్న నిపుణులు

న్యూఢిల్లీ : చెన్నైలోని పక్షి ప్రేమికులకు ఓ అద్భుతమైన, అరుదైన దృశ్యం కనువిందు చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత రెండు అరుదైన తీరప్రాంత పక్షి జాతులు నగరంలో మళ్లీ కనిపించాయి. ఆయిస్టర్‌క్యాచర్, సాండర్స్ టెర్న్ అనే ఈ పక్షులు ఇటీవల అడయార్ నదీ ముఖద్వారం వద్ద సందడి చేయడంతో పర్యావరణవేత్తలు, బర్డ్ వాచర్లలో ఆనందం వెల్లివిరుస్తోంది.

# 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభం..

- ఏపీలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభం
- ఒక్కో డ్రైవర్‌కు రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం
- మొత్తం 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 436 కోట్లు విడుదల
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా శ్రీకారం
- ఆగస్టు 15న ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- ఆధార్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో స్టేటస్ తెలుసుకునే సౌకర్యం
- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రి ఆటోలో ప్రయాణించి, డ్రైవర్లతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.

### డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.15,000 జమ



అమరావతి : ఆంధ్రప్రదేశ్లో ఆటో డ్రైవర్లకు పండగ రోజు. వారి ఖాతాల్లో ప్రభుత్వం 15 వేలు జమ చేసింది. ఈ కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించింది ప్రభుత్వం.వేడుకలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. జిల్లాల్లో మంత్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. పథకాన్ని ప్రారంభించిన తర్వాత బహిరంగ సభలో నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## ఇవ్వని హామీ కూడా అమలు చేశాం: హెూంమంత్రి అనిత



2లో

- ఆటో డ్రైవర్లకు ఏటా రూ. 15,000 ఆర్థిక సాయం
- ఉచిత బస్సు ప్రయాణ నష్టాల భర్తీకి కొత్త పథకం
- విజయనగరంలో పథకాన్ని ప్రారంభించిన హెూంమంత్రి అనిత
- జిల్లాలో రూ. 3.38 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- ఆటోలో ప్రయాణించి, ఖాకీ చొక్కా ధరించిన మంత్రి
- ఎన్నికల హామీ కాకపోయినా అమలు చేస్తున్నట్లు వెల్లడి

అమరావతి : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఏటా రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందించే 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకాన్ని ఏపీ కూటమి ప్రభుత్వం నేడు ప్రారంభించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మిగతా..2లో

## మావోయిస్టులతో చర్చలు లేవుద : 'మాట్లాడేందుకు ఏం మిగిలింది?'



- 2026 నాటికి నిర్మూలనే లక్ష్యం: అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గారు మావోయిస్టులతో చర్చలను ఖండించారు. ఆయుధాలు వదిలిపెట్టి బేషరతుగా లొంగిపోవాలని డిమాండ్ చేశారు.

2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని, లేదంటే భద్రతా దళాల వేట ముమ్మరం అవుతుందని హెచ్చరించారు.

లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసేవారికి పునరావాసంతో సహా రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతామని హామీ ఇచ్చారు.

గత దశాబ్దంలో (2014-2024) భద్రతా సిబ్బంది మరణాలు 70%, పౌరుల మరణాలు 85% తగ్గాయని, అలాగే 10,500 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు.

మాట్లాడేందుకు ఏం మిగిలి ఉంది.. మావోయిస్టులతో చర్చలపై అమిత్ షా

# భారత్‌కు నీరవ్ మోదీ.. అప్పగింతకు డేట్ ఫిక్స్?

మొదటి పేజి తరువాయి

ఇది నిజమైతే, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిని స్వదేశానికి రప్పించేందుకు భారత దర్యాప్తు సంస్థలు చాలాకాలంగా బ్రిటన్‌లో చేస్తున్న న్యాయపోరాటం ఫలించినట్లే అవుతుంది. ఈ అప్పగింత ప్రక్రియ వేగవంతం కావడానికి భారత ప్రభుత్వం ఇటీవలే బ్రిటన్‌కు ఇచ్చిన ఓ కీలక హామీయే ప్రధాన కారణమని తెలుస్తోంది. నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించిన తర్వాత కేవలం ఆర్థిక మోసం, మనీ లాండరింగ్ అభియోగాలపై మాత్రమే విచారణ జరుపుతామని, ఇతర కేసులేవీ నమోదు చేయబోమని కేంద్రం స్పష్టమైన పూచీకత్తు ఇచ్చింది. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ), కస్టమ్స్, ఆదాయపు పన్ను శాఖ అధికారులు సంయుక్తంగా ఈ హామీపత్రాన్ని బ్రిటన్ ఉన్నతాధికారులకు అందజేశారు. నీరవ్ మోదీని భారత్‌కు తీసుకువచ్చిన వెంటనే ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలుకు తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. అక్కడ ఇప్పటికే అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖైదీల కోసం నిర్మించిన ప్రత్యేక సెల్‌లో ఆయనను ఉంచనున్నారు. ఈ పరిణామంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పీఎన్‌బీ కుంభకోణం కేసు విచారణలో కీలక పురోగతి లభించనుంది.ం

# కనుమరుగయ్యాయనుకుంటే.. 40 ఏళ్ల తర్వాత కనిపించిన అరుదైన పక్షులు!

మొదటి పేజి తరువాయి

దాదాపు 40 ఏళ్ల తర్వాత చెన్నైలో వీటిని గుర్తించడం ఇదే తొలిసారి. ఒకప్పుడు తమిళనాడులోని పాయింట్ కాలిమెర్, కన్యాకుమారి వంటి తీర ప్రాంతాల్లో ఈ రెండు జాతుల పక్షులు విరివిగా కనిపించేవి. ఇక్కడి వాతావరణానికి ఎంతగానో అలవాటు పడి, ప్రతీ సీజన్‌లోనూ ఇక్కడికే వలస వచ్చేవి. అయితే, కాలక్రమేణా తీరప్రాంత విధ్వంసం, ఆవాసాలు దెబ్బతినడం, ఆహార కొరత వంటి కారణాలతో వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయి, చెన్నై పరిసరాల్లో దాదాపు కనుమరుగయ్యాయి.ఆయిస్టర్‌క్యాచర్ అనేది ఇసుక, బురద నేలల్లో గూళ్లు కట్టుకుని నివసించే సముద్ర పక్షి. ఇది చేపలు, పీతలు, నత్తలను ఆహారంగా తీసుకుంటుంది. ఇక సాండర్స్ టెర్న్ పక్షిని చాలాకాలం పాటు 'లిటిల్ టెర్న్' అనే మరో జాతిలో ఉపజాతిగా పొరబడటంతో దీని ఉనికిపై సరైన రికార్డులు లేవు. పట్టణీకరణ, కాలుష్యం, ఆక్రమణల వల్ల తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అడయార్ నదీ ముఖద్వారం ఇప్పటికీ అరుదైన వలస పక్షులను ఆకర్షించే జీవవైవిధ్యాన్ని కలిగి ఉండటం విశేషం. హిందూ మహాసముద్ర వలస మార్గంలో (ఇండియన్ ఓషన్ ఫ్లైవే) ఇది ఒక కీలకమైన కేంద్రంగా నిలుస్తోందని ఈ ఘటన రుజువు చేస్తోంది. చాలాకాలంగా కనిపించని పక్షులు తిరిగి రావడం పర్యావరణ వ్యవస్థ మెరుగుపడుతోందనడానికి ఒక సానుకూల సంకేతమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బురద నేలలను పునరుద్ధరించి, కాలుష్యాన్ని నియంత్రించడం ద్వారా ఒకప్పుడు ఇక్కడ కనిపించి కనుమరుగైన మరిన్ని జీవజాతులను తిరిగి తీసుకురావచ్చని సంరక్షకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతికి తనను తాను బాగుచేసుకునే శక్తి ఉందని ఈ పక్షుల పునరాగమనం నిశ్శబ్దంగా గుర్తు చేస్తోంది.

# మావోయిస్టులతో చర్చలు లేవుం : 'మాట్లాడేందుకు ఏం మిగిలింది?'

: మావోయిస్టులతో మాటల్లేవని.. ఆయుధాలు వదిలిపెట్టి లొంగిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో 'దసరా దర్బార్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శాంతి చర్చలపై మవోయిస్టు పార్టీ నుంచి వరుస లేఖలు వెలువడుతున్న నేపథ్యంలో ఆ విషయంపై స్పందించారు. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని అన్నారు. వారితో చర్చల ప్రసక్తే లేదని, బేషరుతుగా ఆయుధాలు వదిలి సరెండర్ అవ్వాలని వార్నింగ్ ఇచ్చారు. మాట్లాడేందుకు ఏం మిగిలి ఉందని.. చర్చలు లేఖలు రాస్తున్నారని ప్రశ్నించారు. కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేవని మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చే వారికి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతామని, వారికి పునరావాసం కూడా కల్పిస్తామని అన్నారు. ఇప్పటికైనా మావోయిస్టులు ఆయుధాలు వదలకపోతే.. భద్రతా దళాలు వేటను ముమ్మరం చేస్తాయని హెచ్చరించారు. 2014-2024 మధ్య కాలంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో భద్రతా సిబ్బంది మరణాలు 70 శాతం, పౌరుల మరణాలు 85 శాతానికి తగ్గాయని తెలిపారు. సుమారు 10,500 మంది మావోయిస్టులు లొంగిపోయారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడించారు.

# ఇవ్వని హామీ కూడా అమలు చేశాం: హోంమంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర చీఫ్ మాధవ్ నేడు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దీనిపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోషల్ మీడియాలో స్పందించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాకుండా, ఇవ్వని హామీ కూడా అమలు చేసి ఆటోడ్రైవర్లను ఆదుకుంటున్నామని చెప్పారు. "గత ఏడాదిన్నరగా పేదల సేవలో తరిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం... ఇప్పుడు ఆటో డ్రైవర్లకు ఇవ్వని హామీని కూడా అమలు చేసి వారి కష్టాలు తీరుస్తోంది. రాష్ట్రంలో మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు నష్టపోతారన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలు అమలుతో ప్రజల చేత సూపర్ హిట్ అనిపించుకుంటున్న ప్రభుత్వం... ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా ఆటోడ్రైవర్లకు సేవలో పథకాన్ని అమలు చేస్తోంది. విజయనగరంలో నిర్వహించిన 'ఆటోడ్రైవర్ల సేవలో' కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది. విజయనగరం జిల్లాలో ఆటోడ్రైవర్ల కోసం విడుదల చేసిన రూ.3 కోట్ల 38 లక్షల 70 వేల రూపాయల చెక్కును ఆటోడ్రైవర్లకు అందించడం జరిగింది. అంతకుముందు విజయనగరం జిల్లా పరిషత్ అతిథి గృహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఆటోలో ప్రయాణించాను. కష్టానికి, శ్రామికశక్తికి ప్రతిరూపమైన ఖాకీ షర్ట్ వేసుకోవడం గౌరవంగా అనిపించింది. కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ యశస్విని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు" అని అనిత తన పోస్టులో వివరించారు.

# ఆదాయంలో ఏపీ జోరు.. జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

మొదటి పేజి తరువాయి




ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలాన్ని స్పష్టం చేస్తోంది. అంచనాలను మించి రాబడి నమోదు కావడం, వాణిజ్య పన్నుల శాఖ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.

సెప్టెంబర్‌లో రికార్డు స్థాయి వసూళ్లు

ఈ ఏడాది సెప్టెంబర్‌లో రాష్ట్రానికి నికర జీఎస్టీ రూపంలో రూ.2,789 కోట్ల ఆదాయం రాగా, స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,653 కోట్లుగా నమోదయ్యాయి. 2024 సెప్టెంబర్‌తో పోల్చి చూస్తే నికర రాబడి 7.45 శాతం పెరిగింది. ఇది రాష్ట్ర ఆర్థిక చరిత్రలో ఓ మైలురాయిగా అధికారులు అభివర్ణిస్తున్నారు. రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్‌టీ) రూపంలో రూ.1,185 కోట్లు, ఐజీఎస్‌టీ సర్దుబాటు ద్వారా మరో రూ.1,605 కోట్లు ఖజానాకు చేరాయి. రాష్ట్రంలో వస్తు వినియోగం పెరగడంతో పాటు, పన్నుల సేకరణలో అధికారులు కఠినంగా వ్యవహరించడమే ఈ వృద్ధికి కారణమని ప్రధాన వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఎ. బాబు తెలిపారు.

ఇతర పన్నుల రాబడిలోనూ వృద్ధి

జీఎస్టీతో పాటు ఇతర పన్నుల వసూళ్లలోనూ ఏపీ ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధించింది. పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూపంలో సెప్టెంబర్‌లో రూ.1,380 కోట్ల ఆదాయం వచ్చింది. గత మూడు నెలలుగా పెట్రోల్ అమ్మకాలు నిలకడగా పెరగడమే ఇందుకు దోహదం చేసింది. మరోవైపు వృత్తిపన్ను వసూళ్లలో ఏకంగా 43.75% వృద్ధి నమోదవడం విశేషం. రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాలు, ఉద్యోగిత పెరిగిందనడానికి ఇది సూచికగా నిలుస్తోంది.


తొలి ఆరు నెలల్లో ఆశాజనక ఫలితాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి ఆరు నెలల కాలంలో రాష్ట్రానికి అన్ని పన్నుల రూపంలో కలిపి మొత్తం రూ.26,686 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఇదే సమయానికి వచ్చిన రూ.25,373 కోట్లతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో కొన్ని తగ్గింపులు ప్రకటించినప్పటికీ, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ సమర్థవంతమైన పనితీరుతో రాబడి తగ్గకుండా చూసుకోగలిగింది.

# 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభం..

మొదటి పేజి తరువాయి

ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా వారి బాగోగుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. విజయవాడలోని సింగ్నగర్లోని మానినేని బసవపున్నయ్య స్టేడియండో ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఆటోలో ప్రయాణించారు. డ్రైవర్లతో మాట్లాడి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. సీఎన్జీ, ఎలక్ట్రిక్ ఆటోలతో కలిగే లాభం గురించి ఆటో డ్రైవర్ల వివరించారు. డబ్బులు ఖాతాలో పడ్డాయో లేవో చూసుకోవాలని డ్రైవర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. డబ్బులు పడితే సెల్ ఫోన్లల్లో వచ్చిన బ్యాంక్ మెసేజీలను చూపించిన సూచించారు. ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరుతున్నాయని సంక్షేమం ఇంటికి చేరుతోందని పేర్కొన్నారు. " ఆటో డ్రైవర్ల కోసం ఒక యాప్ తయారు చేసి బుకింగ్ లు వచ్చేలా చేస్తాం. ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల భవిష్యత్తు కోసం పనిచేస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం.ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. మీకు మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఇవాళ ఆటో డ్రైవర్లు, మాక్సీ క్యాబ్, క్యాబ్ డ్రైవర్లకు పండుగ. గతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డబ్బులన్నీ రిపేర్లకే సరిపోయేవి...



జరిమానాలు కూడా వేసి వేధించారు.2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది." అని అన్నారు. "2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశాం. ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా రిపోర్టు చేస్తే అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి వేదిక వరకూ వచ్చాను. వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. గత పాలకులు అస్సలు పట్టించుకోకపోవటంతో రోడ్లన్నీ గుంతలు పడ్డాయి.రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు.

విజయవాడలో 90 శాతం వాహనాలు సీఎన్జీ ఇంధనంతోనే నడుస్తున్నాయి. వచ్చే రోజుల్లో అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. గతంలో పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు... జరిమానాలు భారంగా కాకుండా చూస్తాం." అని చంద్రబాబు మాట ఇచ్చారు. అంతే కాకుండా డ్రైవర్లు కూడా క్రమశిక్షణతో వ్యవరించాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు సహకరించాలని రాష్ట్రాభివద్ధికి తోడ్పడటాలని హితవులు పలికారు. "ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. క్రమశిక్షణగా ఉండి, ప్రజలకు సౌకర్యం కల్పించండి. తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. ఆటోలను దశలవారీగా ఈవీలుగా మార్చేందుకు ప్రభుత్వం సహకరిస్తుంది. రాష్ట్ర పునర్నిర్మాణం, సుపరిపాలను కేవలం 16 నెలల్లోనే తెచ్చాం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య భీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. కేంద్రం అమలు చేసిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది." అని అన్నారు. " మన సంస్కృతిలో భాగమైన పండుగల్ని అంతే ఉత్సాహంతో చేసుకోవాలి. 16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని, గోతులు తవ్వారు. ప్రజల్ని భయంలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన వాళ్లు రాజకీయానికి పనికిరారు. ఇలాంటి దుష్టశక్తులు రాకుండా, ప్రజలకు చెడు జరక్కుండా కాపాడుకోవాలి. అదే మనకు ఈ దసరా, దీపావళి పండుగల పాఠాలు. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు. ఆ దుష్టులు మళ్లీ వస్తే అన్నీ పీకేస్తాడు. అందుకే అలాంటి వారి పాలన మనకు వద్దు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని చంద్రబాబు తెలిపారు.

# యువశక్తికి 60 వేల కోట్ల బలం

మొదటి పేజి తరువాయి

సమూలంగా ఆధునికీకరిస్తారు. ఈ సంస్థలను 'కేంద్ర-శాఖ' (హబ్-అండ్-స్పోక్) పద్ధతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 200 కేంద్ర సంస్థలు (హబ్ ఐ.టి.ఐ.లు) మరియు 800 శాఖా సంస్థలు (స్పోక్ ఐ.టి.ఐ.లు) ఉంటాయి. ప్రతి కేంద్ర సంస్థ నాలుగు శాఖా సంస్థలకు అనుసంధానించబడి, అధునాతన వసతులు, ఆధునిక వ్యాపార రంగాలు, డిజిటల్ అభ్యాస విధానాలు మరియు అంకుర కేంద్రాల (ఇంక్యుబేటర్) సౌకర్యాలతో కూడిన సమూహాలను ఏర్పాటు చేస్తారు. దీనితో పాటు, దేశమంతటా 47 నైపుణ్య ప్రయోగశాలలు కూడా అందుబాటులోకి వచ్చాయి.

బీహార్ యువతకు ఊతం

ప్రధానమంత్రి మోదీ బీహార్ రాష్ట్ర యువత కోసం పలు విద్యా, ఆర్థిక పథకాలను ప్రారంభించారు. దీనిలో భాగంగా, ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయ భత్య పథకాన్ని ప్రారంభించారు, దీని ద్వారా ఐదు లక్షల మంది పట్టభద్రులకు రెండేళ్లపాటు నెలకు రూ. 1,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతుంది. పరిశ్రమ ఆధారిత విద్యను ప్రోత్సహించడానికి జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. బీహార్‌లోని నాలుగు విశ్వవిద్యాలయాలలో కొత్త విద్య, పరిశోధన వసతులకు శంకుస్థాపన చేసి, ఎన్.ఐ.టి. పాట్నా కొత్త ఆవరణను కూడా ప్రధాని ఆవిష్కరించారు.

ప్రధానమంత్రి సందేశం

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, గత పదేళ్లలో తమ ప్రభుత్వం సుమారు 4,000 ఐ.టి.ఐ.లను మెరుగుపరిచిందని తెలిపారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న యువత



నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జీ.ఎస్.టీ. సంస్కరణలు మరియు ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా బీహార్ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ప్రధాని వివరించారు.

నైపుణ్య సాధికారతకు కేంద్రం పెద్ద పీట: 60 వేల కోట్లతో వెయ్యి ఐ.టి.ఐ.ల ఆధునికీకరణబీ దేశమంతటా 47 నైపుణ్య ప్రయోగశాలల స్థాపన

పథకం మొత్తం విలువ: 62,000 కోట్లకు పైగా.

పీఎం-సేతు పెట్టుబడి: 60,000 కోట్లు.

ఐ.టి.ఐ. లక్ష్యం: 1,000 ప్రభుత్వ ఐ.టి.ఐ.లు (200 కేంద్రాలు ం 800 శాఖలు).

బీహార్ భత్యం: 5 లక్షల పట్టభద్రులకు నెలకు 1,000 చొప్పున.

# తెలంగాణ స్థానిక ఎన్నికల యుద్ధం

మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జ్ లకు స్థానిక ఎన్నికల బాధ్యతలు కేటాయించింది. బీజేపీ ఈ సారి తమ సత్తా ఏంటో నిరూపిస్తామని చెబుతోంది. కాగా, కాంగ్రెస్ ముందుగానే అభ్యర్థుల ఖరారు పైన కీలక నిర్ణయం తీసుకుంది. పోటీ విషయంలోనూ స్పష్టత ఇస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలను సీఎం రేవంత్ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల ముందుగానే ఎన్నికల పైన పూర్తి కసరత్తు చేసారు. ఇప్పుడు పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల పైన దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టారు. రేపు(ఆదివారం) సాయంత్రంలోగా ప్రతీ స్థానానికి ముగ్గురు అభ్యర్థుల చొప్పున సిఫారసు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో జిల్లాల ఇంఛార్జ్ మంత్రులు వరుస సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు.. నియోజకవర్గ ఇంఛార్జ్ లతో మంత్రాంగం సాగిస్తున్నారు. అభ్యర్థుల ఖరారు పైన సామాజిక సమీకరణాలు.. రిజర్వేషన్ల ఆధారంగా ముగ్గురు చొప్పున ఎంపిక చేస్తున్నారు. అదే విధంగా జెట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యతని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ కమిటీకి అప్పగించారు. కాగా, సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికని డీసీసీలకు అప్పగిస్తూ నిర్ణయించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల నియోజక వర్గాల్లో అభ్యర్థుల ఎంపిక బాధ్యతను సెక్రటరీలకు అప్పగించారు రేవంత్. ఈ నేపథ్యంలో ఈనెల 8వ తేదీన అన్ని స్థానాలకు అభ్యర్థుల ప్రకటన చేయాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ నెల9న కోర్టు తీర్పు తరువాత తమ కార్యాచరణ వేగవంతం చేయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు మాత్రం కోర్టు తీర్పు సమయానికి అభ్యర్థుల ఖరారు తో పాటుగా పూర్తి స్థాయిలో ఎన్నికలకు సమాయత్తం కావాలని నిర్ణయించారు. దీంతో.. కాంగ్రెస్ తాజా నిర్ణయాలు ఎంత వరకు కలిసి వస్తాయనేది తేలాల్సి ఉంది.ం

# "ప్రాణం పోయినా అన్యాయం జరగనివ్వను"

మొదటి పేజి తరువాయి



శనివారం గాజాపై జరిపిన దాడుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామం శాంతి ప్రక్రియపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది. స్థానిక అధికారుల కథనం ప్రకారం, గాజా సిటీలోని ఒక ఇంటిపై జరిగిన దాడిలో నలుగురు, దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో జరిగిన మరో దాడిలో ఇద్దరు మరణించారు. బందీల విడుదల, యుద్ధ విరమణ లక్ష్యంగా ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందానికి హమాస్ సానుకూలంగా స్పందించిన కొద్ది గంటల్లోనే ఈ దాడులు జరగడం గమనార్హం. అంతకుముందు, ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు హమాస్ అంగీకారం తెలపడంతో, ఇజ్రాయెల్ కూడా ఒప్పందంలోని మొదటి దశను తక్షణమే అమలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ప్రకటించింది. బందీల విడుదలను ఈ దశలో చేపట్టనున్నారు. ఈ పరిణామాలపై డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, "హమాస్ శాశ్వత శాంతికి సిద్ధంగా ఉందని నేను నమ్ముతున్నాను. బందీలను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి ఇజ్రాయెల్ తక్షణమే గాజాపై బాంబు దాడులను ఆపాలి" అని తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో పిలుపునిచ్చారు. ఇది కేవలం గాజాకు సంబంధించింది మాత్రమే కాదని, మధ్యప్రాచ్యంలో దీర్ఘకాల శాంతికి సంబంధించిన విషయమని ఆయన వివరించారు. ట్రంప్ విజన్‌కు అనుగుణంగానే యుద్ధాన్ని ముగించడానికి తాము సహకరిస్తామని నెతన్యాహు కార్యాలయం తెలిపింది. అయితే, ఒకవైపు బందీల కుటుంబాలు యుద్ధాన్ని ఆపాలని ఒత్తిడి చేస్తుండగా, మరోవైపు సంకీర్ణ ప్రభుత్వంలోని తీవ్రవాద వర్గాలు దాడులను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో నెతన్యాహు తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడితో ఈ యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆ దాడిలో 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించగా, 251 మందిని బందీలుగా తీసుకెళ్లారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక చర్యలో గాజాలో 66,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు అక్కడి ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు.

# అమెరికాలో దుండగుడి కాల్పుల్లో హైదరా బాద్ విద్యార్థి మృతి


అమెరికాలో తుపాకీ సంస్కృతి మరోసారి పడగవిప్పింది. ఓ దుండగుడు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి పోలే చంద్రశేఖర్ మృతి చెందాడు. చంద్రశేఖర్ స్వస్థలం హైదరాబాద్ లోని ఎల్బీనగర్. బీడీఎస్ అనంతరం ఉన్నత చదువుల కోసం అతడు అమెరికా వెళ్లాడు. డాలస్ నగరంలో ఉదయం జరిగిన ఈ కాల్పుల ఘటనలో అతడు ప్రాణాలు కోల్పోయాడు. చంద్రశేఖర్ ఓ పెట్రోల్ బంకులో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు. పెట్రోల్ కోసం వచ్చిన ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చంద్రశేఖర్ మృతి చెందాడు. దాంతో హైదరాబాద్ లోని అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. చంద్రశేఖర్ మరణవార్త విని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని భారత్ కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# ఒకవైపు శాంతి చర్చలు.. మరోవైపు గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. ఆరుగురి మృతి

మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఈరోజు (శనివారం) కీలక ప్రకటన చేశారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ, త్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన అలైన్‌మెంట్ ఇంకా పూర్తిగా సిద్ధం కాలేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు కేవలం వివరాల ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) మాత్రమే పూర్తి అయిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎవరూ ఆందోళనలు, ధర్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. "నా ఊపిరి ఉన్నంత వరకు ఎవరికీ అన్యాయం జరగనివ్వను" అని ఆయన రైతులకు ధైర్యం చెప్పారు. నష్ట పరిహారం పెంపు హామీ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఇచ్చే నష్ట పరిహారం మొత్తాన్ని మరింత పెంచుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, 2018లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఈ ప్రాజెక్టును అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అలైన్‌మెంట్‌లో మార్పులు - వివాదాల కేంద్ర బిందువు ఆర్.ఆర్.ఆర్. ప్రాజెక్ట్ అలైన్‌మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మార్పులు ప్రస్తుతం రాష్ట్రంలో వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. ముఖ్యంగా దక్షిణ భాగంలో సంగారెడ్డి-ఆమనగల్లు-షాద్ నగర్-చౌటప్పల్ మధ్య దూరం 189 కిలోమీటర్ల నుంచి 198 కిలోమీటర్లకు పెరిగింది. దీంతో ప్రాజెక్టు వ్యయం కూడా రూ. 20 వేల కోట్లకు చేరింది. ఈ పరిణామం వల్ల సుమారు 20 వేల ఎకరాల సారవంతమైన భూములను రైతులు కోల్పోతున్నారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ?కొత్త అలైన్‌మెంట్‌తో ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల భూములను కాపాడుతూ, చిన్న రైతులను లక్ష్యంగా చేసుకుందనే ఆరోపణలు వినవస్తున్నాయి. మునుగోడు, చౌటప్పల్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, గాజ్వేల్ జిల్లాల రైతులు ఈ అలైన్‌మెంట్ మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# దేశం కోసం అవసరమైతే మేం సరిహద్దులు దాటుతాం: రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



భారత ప్రజల రక్షణ, దేశ సమగ్రత కోసం ఎన్డీయే ప్రభుత్వం సరిహద్దులు దాటేందుకు కూడా సిద్ధంగా ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. దేశానికి ముప్పు వాటిల్లితే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకైనా వెనుకాడబోమని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా నిరూపించామని ఆయన అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ వైమానిక దాడులను కూడా ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు పౌరులను వారి మతం ఆధారంగా కాల్చి చంపారని, అయితే భారత్ మాత్రం మతం కోణంలో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. పాకిస్థాన్ లేదా పీవోకేలో ఏ సైనిక లేదా పౌర సంస్థలపైనా భారత్ దాడి చేయలేదని గుర్తు చేశారు.

# అమ్మవారి లడ్డు కైవసం చేసుకున్న బబ్బురి రాములు గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. దుర్గామాత లడ్డు వేలం పాటలో పాల్గొని 21 వేయి ఒక వంద రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న మాజీ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దుర్గామాత అనుగ్రహంతో అందరూ బాగుండాలని,అమ్మ దయ అందరిపై ఉండాలని కోరుకుంటూ దుర్గామాత లడ్డు వేలం పాటలో మాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించిన నిర్వాహకులను యువకులను అభిందిస్తూ అందరూ దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు.

# దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువనాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి



**అక్షర విజేత, దుండిగల్ :-** దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, రాష్ట్ర యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి. చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నాము" అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మెంటాడ లో మహా అన్నదాన సమారాధన





**అక్షర విజేత మెంటాడ:** మండల కేంద్రమైన మెంటాడ మండల వీధిలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి 11 రోజులు గ్రామ పురోహితులు శ్యాం బాబు మండల వీధి మండపంలో విగ్రహ ప్రతిష్ట చేసి ఆవాహనం, అష్టోత్తర శతనామావళి, ధూప దీప నైవేద్యాలు, వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు చిన్నలు మహిళలు యువత అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించి అమ్మవారి ఆశీస్సులు పొంది అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గురువారం శ్రీ శ్రీ కనక దుర్గాదేవి ఊరేగింపు మహోత్సవం సాంస్కృతి కార్యక్రమాలు మేళ తాళాలతో మెంటాడ పురవీధులలో ఊరేగింపు జరిపి గురువారం రాత్రి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ఈరోజు స్థిరవారం మహా అన్నదాన సమారాధన నిర్వహించడం జరిగింది. గ్రామస్తులు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల వారు సుమారు 3000 మంది అన్నదానాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో మెంటాడ గ్రామ యువత మహిళలు పెద్దలు సహకరించి పెద్ద ఎత్తున అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తాగిన మైకంలో తల్లిని చంపిన కొడుకు

**తాగడానికి డబ్బులు ఇవ్వలేదని కర్రతో తలపై దాడి.**

**ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయిన ఐలమ్మ.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆరుట్ల గ్రామంలో నవమాసాలు మోసి కని పెంచిన తల్లిని జీవితాంతం అత్యంత జాగ్రత్తగా చూసుకోవలసిన ఓ కసాయి కొడుకు, కన్న తల్లినే కడతేర్చాడు. ఈ ఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా, మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మానిపాటి ఐలమ్మ సోమయ్య దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉండగా, వీరి ముగ్గురి పెళ్లిలు అయ్యాయి. తల్లి ఐలమ్మ, తమ కులవృత్తి అయినటువంటి బుట్టలు అల్లే పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమె పెద్ద కుమారుడు శ్రీకాంత్ (34) కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే గత కొంతకాలంగా మద్యానికి బానిసైన శ్రీకాంత్ డబ్బు కోసం తల్లితో తరచూ గొడవపడేవాడని, డబ్బులు ఇవ్వకపోవడంతో కిరాతకుడిగా మరిన కొడుకు, తల్లిని కర్రతో తలపై కొట్టడంతో రక్తపు మడుగులో పడిఉన్న ఐలమ్మను గమనించిన స్థానికులు వెంటనే ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి హైదరాబాద్ నగరంలోని కామినేని హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. కాగా పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంచాల సీఐ మధు తెలిపారు.

# రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి







**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలి.**

**వానాకాలం ధాన్యం కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం: -** పత్తి, ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

**కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు** సన్నద్ధతపై, కపాస్ కిసాన్ యాప్ పై శనివారం సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ** రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ఉందని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుతో పాటు 3 నుంచి 4 నెలల లోపు మిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తూర్పారా పట్టిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన యంత్రాలను అందుబాటులో పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఏ.ఈ.ఓ. సర్టిపై చేయాలని అన్నారు. ధాన్యం కోతలు క్రమ పద్ధతిలో జరిగేలా చూడాలని, హార్వెస్టర్ల పనితీరు సరిగా ఉండేలా ఏ.ఈ.ఓ. లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో అవసరమైన గన్ని బ్యాగులు వారికి కేటాయించిన మిల్లుల నుంచి తెచ్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. రైతులకు గన్ని బ్యాగులను ముందే ఇచ్చే పద్ధతి మారాలని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు అందుబాటులో పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు సులభతరం చేసే కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

**ఈ సందర్భంగా మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ**

బహిరంగ మార్కెట్ లో పత్తి ధర పడిపోతున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర చెల్లించి సిసిఐ ద్వారా కొనుగోలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. నాణ్యమైన పత్తి పంట (8 శాతం తేమ) క్వింటాల్ 8110 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. తేమ శాతం తగ్గుతూ ఉంటే మద్దతు ధర తగ్గుతుందని దీనిపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. పత్తి రైతులు మార్కెట్ కు వచ్చి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్ద నుంచి స్లాట్ బుక్ చేసుకునే విధంగా కపాస్ కిసాన్ యాప్ లో సౌకర్యం కల్పించామని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలని తెలిపారు అనంతరం మండలాల వారీగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పత్తి కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. శ్రీలత, సంబంధిత అధికారులు, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత రా శీ రెడ్డి దామోదర్ రెడ్డికినివాళులర్పించిన మల్లి బాబు యాదవ్







**అక్షర విజేత కామేపల్లి :** మాజీ మంత్రి, సీనియర్ శాసనసభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రా%శీ% రెడ్డి దామోదర రెడ్డి పార్థివ దేహానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం నాడు ఘనం గా నివాళులర్పించారు.

**ఈనెల 1వ తారీఖున మాజీ మంత్రి**

రాం రెడ్డి దామోదర్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్ లోతుది శ్వాస విడిచిన విషయం విధితమే. శనివారం నాడు తుంగతుర్తి లో అంత్యక్రియలు జరుగుతున్న నేపథ్యంలో కామేపల్లి మండలం నుండి భారీగా వాహనాలతో అభిమానులు కార్యకర్తలు తరలివెళ్లి దివంగత నేత ను కడసారి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఘనంగా అశ్రునివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత రా%శీ% రెడ్డి దామోదర్ రెడ్డి లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా మా మండల ప్రజలందరకు, వ్యక్తిగతంగా నాకు తీవ్ర వేదన మిగిల్చిందని, మా తోడబుట్టిన సోదరుడు విడిచిపెట్టి వెళ్ళినంతగా బాధాకరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రతి శ్వాస ఊపిరి రాం రెడ్డి కుటుంబానికి అంకితం అని, వారి నుండి చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, వారి ధైర్యం తెగువ మంచితనం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, తోటకూరి శివయ్య బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, నాగండ్ల జగ్గయ్య చల్ల మల్లయ్య, దొడ్డ శ్రీను, భూక్య నాగేంద్రబాబు, రాంబాబు ప్రసాదు నాగేంద్రబాబు ప్రతాప్, జలగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అక్షరవిజేత మహబూబాబాద్ :** విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు.మహబూబాబాద్ పట్టణ శివారు అనంతరం ప్రాథమిక పాఠశాలలో 2004,5 సంవత్సరంలో 5వ తరగతి వరకు చదివిన ఐదవ తరగతి బ్యాచ్ విద్యార్థులతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి అనిత అధ్యక్షతన పూర్వ విద్యార్థిని పూర్వ విద్యార్థిని కాడెం సింధు సారధ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించరు.పనిచేసిన ఉపాధ్యాయులతో కార్యక్రమం ఘనంగా జరిగింది.2005లో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్ నాయక్ కి ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారు హెచ్ఎంగా నాడు విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ అభివృద్ధికి అనేక సామాజిక కార్యక్రమాలు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి అనేక సేవలు అందించిన వారికి ప్రస్తుతం ఉన్న హెచ్ఎం జి అనిత రత్న కుమారి ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరూ కలిసి గురువులను గుర్తుంచుకొని ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ సమాజానికి దిక్సూచి అని ఇది ఐక్యత ఈ సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని చిన్నతనంలో 5వ తరగతిలో చదువు చెప్పిన గురువులను గుర్తించి పిల్లలు కలిసి ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింధుజ కృష్ణవేణి యమునా కళ్యాణి సౌజన్య స్వప్న నాగమణి యమునా హేమలత రజిత రాజు పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ అనుష సురేష్ రమ్యశ్రీ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఆటపాటలతో విందు భోజనాలతో ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించి ఘనంగా నిర్వహించారు.



# ఘనంగా దుర్గామాత నిమజ్జనం



**అక్షర విజేత మరిపెడ :** తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న దుర్గమ్మ నిమజ్జనం శనివారం గుండెపూడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాటాల, నృత్యాలు చేస్తూ అమ్మవారి శోభాయాత్ర కొనసాగించారు. గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు డీజే సౌండ్స్‌కు నృత్యాలు, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు దుండగుల అరెస్ట్

**4 కట్టలలో 8.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం పోలీసులు గున్ గల్ బస్ స్టాప్ వద్ద పహారా నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా బ్యాక్‌ప్యాక్స్‌తో సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా నాలుగు కట్టలలో మొత్తం 8.400 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులుగా బలరామ్ కోబాసి (21), ఉంగా పడియామి (21), వీరిద్దరూ ఒడిశా రాష్ట్రం మల్కాంగిరి జిల్లా వాసులని గుర్తించారు. విచారణలో వీరు తమ గ్రామ అటవీ ప్రాంతంలో గంజాయి పండించి, దాన్ని హైదరాబాద్‌కు చెందిన నిరజ్ కుమార్ యాదవ్ కు 80,000/- రూపాయలకి విక్రయించేందుకు తెచ్చినట్లు ఒప్పుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి, బ్యాగులు, మొబైల్స్‌ను పంచాయితీదారులు, క్లూస్ టీం సమక్షంలో సీజ్ చేశారు. నిందితులను అరెస్ట్ చేసి ఎస్.ఎహ్.ఓ సమక్షంలో హాజరుపరిచారు. ఈ కేసు ఎన్.డి.పి.ఎస్ చట్టం 1985 ప్రకారం నమోదు చేసి దర్యాప్తు జరుగుచున్నది.

# పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక



**అక్షర విజేత ఖమ్మం :** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.

# గ్రామీణ క్రీడాకారులు కోసమే ఇండోర్ స్టేడియం......



**అక్షర విజేత కోటనందూరు :** గ్రామీణ క్రీడాకారుల కోసమే ఇండోర్ స్టేడియం నిర్మించినట్లు కొంకిపూడి ఆనంద్ తెలియజేశారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం, కాకరపల్లి గ్రామానికి చెందిన కొంకిపూడి ఆనంద్ ప్రవాస భారతీయుడు. స్వదేశంలో ఉన్న తన సొంత మండలంలోని మరియు ఏజెన్సీ ప్రాంతాలలో సేవ చేయాలనే ఉద్దేశంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామీణ యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో కోటనందూరు లో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం ను నిర్మించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ యువత చెడుమార్గాల్లోనికి వెళ్లకుండా క్రీడలలో నైపుణ్యం పెంచుకుంటే రాణించగలరని మరియు మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలియజేస్తూ, ఏజెన్సీ ప్రాంతాలలో ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి మంచినీటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ నందిక జాన్ విక్టర్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలంటే గ్రామీణ ప్రాంతాల నుండి సాధన చేయాలని అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త గురుస్వామి అమలకంటి కొండలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన ఆనందకు శ్రీ అయ్యప్ప స్వామి కృప ఉండాలని దీవించారు. అనంతరం స్పోర్ట్స్ లో భాగస్వామ్యం అవుతున్న క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకటకృష్ణారావు, కే సతీష్, కె వీర వెంకట సూరిబాబు, దేవారపు శ్రీను, జి నాని (పి ఈ టి) తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తుమ్మల





**అక్షర విజేతదమ్మపేట:-** దమ్మపేట మండలం లింగాలపల్లి లో ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, జారే ఆదినారాయణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పామాయిల్ రైతులు.మంత్రి తుమ్మల ను సన్మాంచిన పామాయిల్ రైతులు.

**మంత్రి తుమ్మల కామెంట్స్**

పూజ్యులు ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్క ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు బాటలు వేశారు 31 జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశాలు ఉన్నాయి ఏ ప్రభుత్వంలో ఉన్నా ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు కృషి చేశా అప్పారావు పేట పామాయిల్ ఫ్యాక్టరీ ఓ.ఈ.ఆర్ ఆధారంగానే పామాయిల్ గెలలు ధర నిర్ణయం 15 వేలు ఎకరాలు పైగా ఆయిల్ ఫామ్ ఉన్నచోట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం.నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ అత్యాధునిక టెక్నాలజీ తో నిర్మాణం త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం.ఆయిల్ ఫామ్ లో అంతర పంటల సాగుతో రైతులకు అదనపు లాభాలు.కోకో జాజి వక్క అవకాడో అంతర పంటల సాగు లక్షన్నర కోట్ల రూపాయలు విలువ చేసే వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్నాం.పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కార్బన్ క్రెడిట్ పథకంలో నిధుల ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం అన్ని మండలాల్లో రైతు సమావేశాలు.పామాయిల్ గెలలు ధర టన్ను ఇరవై ఐదు వేలు మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి.సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతు సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు.ఏడాదికి రెండు లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు ప్రణాళిక

**ఎమ్మెల్యే కూన%శీ%నేని కామెంట్స్**



వ్యవసాయమే ఊపిరిగా బావించే మంత్రి తుమ్మల కి వ్యవసాయ శాఖ మంత్రి పదవి రైతులకు వరం వరి సాగు స్థాయిలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం మంత్రి తుమ్మల కృషి చేస్తున్నారు.

# ఏడుపాయల మంజీర లో వైభవోపేతంగా దుర్గామాతల నిమజ్జనం




## రాజగోపురంలో దుర్గాదేవిని దర్శించుకున్న భక్తజనం

**అక్షరవిజేత, పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న మంజీరా నదీ పాయల్లో వందలాది దుర్గామాత అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. దేవీ శరన్నవరాత్రుల దసరా ఉత్సవాలలో భాగంగా 11 రోజులపాటు విశేష పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాలను భారీ శోభాయాత్రతో బ్యాండ్ మేళా తలాలతో అంగరంగ వైభవంగా భారీ ఊరేగింపులతో నిర్వహించి, హైదరాబాద్ జంట నగరాలుతో పాటు వివిధ తదితర ప్రాంతాల నుండి భారీ ఎత్తున మంజీరా చెక్ డ్యాంల వద్ద విశేష పూజల మధ్య నిమజ్జనం చేశారు. దుర్గాదేవి అమ్మవారి దీక్ష బూనిన విశేష భక్తజనం రాజగోపురంలో ఉత్సవ మూర్తి దుర్గామాత అమ్మవారికి కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు.గత 50 రోజులుగా దుర్గాదేవి అమ్మవారి ప్రధాన ఆలయం నీట జలదిగ్బంధంలో చిక్కుకొని మునగగా, భక్తులు అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నది ప్రవాహాన్ని భక్తులు, యాత్రికులు తిలకిస్తూ మంత్రముగ్దులయారు.అమ్మవారి దీక్ష బూనిన పలువురు సినీ సీరియల్ యాంకర్స్, ఆర్టిస్ట్ శ్రీదేవి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పర్యాటకులు, భక్తులు దుర్గాదేవి



అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన తదితరులు విశేష పూజలు



నిర్వహించారు. ఆర్టిస్ట్ శ్రీదేవిని ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు.

# పల్లె పకృతి వనం వల్ల కోతులతోఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు !

## సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి రమాదేవికి వినతి!!

**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో దుర్గ భవాని నగర్ ప్రకృతి వనం వల్ల కోతులతో చాలా ఇబ్బందికరంగా మారింది అని ప్రకృతి వనంలో ఉన్న చెట్లపై కోతులు కూర్చుని చిన్నపిల్లలను కరవడం ద్వారా చిన్నపిల్లలు ఇబ్బందికి గురవుతున్నారన,ఇక్కడనే అంగన్వాడి కేంద్రం ఉండడంతో చిన్నపిల్లలు కోతుల వల్ల చాలా భయంభ్రాంతులకు గురవుతున్నారని అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను పంపాలంటే భయం వేస్తుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు .ఈ సమస్యను పరిష్కరింప చేయాలని గ్రామపంచాయతీ వద్దకు వచ్చి



గ్రామ కార్యదర్శి రమాదేవికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, మాజీ వార్డ్ నెంబర్ వంజరి కొండల్ కోపూరి వెంకటేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎంపికైన డిఎస్పి శివకుమార్ కు సన్మానం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన బత్తుల రవీందర్ కరుణ దంపతుల కుమారుడు శివకుమార్ ఇటీవల గ్రూప్ 1 లో డీఎస్పీగా ఎంపికయ్యాడు, ఈ సందర్భంగా కందికట్కూరు గ్రామ మున్నూరు కాపు సంఘ భవనంలో మండల అధ్యక్షుడు యాస తిరుపతి ఆధ్వర్యంలో సంఘ సభ్యుల తో కలిసి శివకుమార్ ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి వ్యవసాయం చేస్తూ కష్టపడి చదివించారాని పదవ తరగతి వరకు ఇల్లంతకుంట లోని ఒక ప్రైవేటు పాఠశాలలో చదివాఅని ఇంటర్మీడియట్ డిగ్రీ కరీంనగర్ లో చదివినా అని తర్వాత హైదరాబాదులో ఐఏఎస్ అకాడమీ చేరానని రెండుసార్లు సివిల్స్ రాశాను కొద్దిలో పోయిందని, తర్వాత గ్రూప్ 4 పరీక్షలు రాసి జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికై హైదరాబాద్ లో పని చేస్తున్నానని తెలిపాడు, ఈ కార్యక్రమంలో కందికట్కూరు గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఈర్ల కిష్టయ్య, ఉపాధ్యక్షులు బత్తుల స్వామి, క్యాషియర్ సిద్ధం కరుణాకర్, కార్యవర్గ సభ్యులు బత్తుల జోగయ్య, బత్తుల మోహన్, చదవాల సుధాకర్, పోతరాజు కనకయ్య, పేరుక సత్తయ్య, సిద్ధం మల్లేశం, పోతరాజు తిరుపతి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చేసింది చెప్పండి చేయాల్సింది వివరించండి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

## కాంగ్రెస్ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయండి కె ఎల్ ఆర్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం నేతలతో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేయలేని.చేయని ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో అందిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం, కందుకూరు మండల నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఏకకాలంలో రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు పేదలకు అందిస్తున్నామని చెప్పారు.ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారనుందని ప్రతీ ఓటర్ కు వివరించాలని కే ఎల్ ఆర్, సూచించారు. గతంలో లేని భూముల ధరలు, అందరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చెప్పండి. ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేస్తామని ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల కో-ఆర్డినేటర్లు, ఇన్చార్జులు, పాల్గొన్నారు.

# దశదిన కర్మ లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి సోదరుడు మంకాల రవీందర్ రెడ్డి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచి రెడ్డి వెంకట్ రెడ్డి, పట్నం బీరప్ప, ఆర్కే బలరాం, ఇక్క మహేందర్, ఆర్క మహేందర్, ఆర్కసురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, కొట్టంల శ్రీశైలం, గట్టు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన షఫీ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సవిత ఇంద్రారెడ్డికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ హైదరాబాదులోని ఆమె నివాసానికి వెళ్లి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ మీడియాతో మాట్లాడుతూ, దసరా పండుగ అంటేనే చెడుపై మంచి విజయం సాధించడం అని, తెలంగాణ రాష్ట్రంలో సబితా ఇంద్రారెడ్డి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే మంచి మనసున్న నాయకురాలని కొనియాడారు. ఆమె సేవలు మన రాష్ట్రానికి ఎంతో అవసరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు అత్యంత సన్నిహితంగా ఉండే మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబిత ఇంద్రారెడ్డి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ పేదల కోసం నిరంతరం కృషి చేసే మనసున్న నాయకురాలని కొనియాడారు.

# నీళ్లు సరఫరా లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు

## మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం

### సబితాఇంద్రారెడ్డి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల నియోజకవర్గం అంతారం గ్రామం లో మిషన్ భగీరథ నీళ్లు సరఫరా లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజల కష్టాలను తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు. పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం పిల్లలకు శాపంగా మారిందని, తల్లిదండ్రులు పొలం పనులకు పోతే నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాల్సిన ఈ చిన్న పిల్లలు మిషన్ భగీరథ రాక బోరు నీళ్ల పట్టుకోవడం చాలా బాధాకరమని, గ్రామ ప్రజలు తాగు నీటి కోసం పడుతున్న కష్టం మారుమూల ప్రజలకు శాపంగా మారింది అని ఆవేదన వ్యక్తము చేశారు, ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నాం అని తెలిపారు. పథకాలు అమలులో వైఫల్యం. పరిపాలనలో వైఫల్యం చివరకు కెసిఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందినదని తెలిపారు .

# పూర్వ విద్యార్థులే ఆపద్బంధువులయ్యారు

## తోటి స్నేహితురాలికి అండ



**అక్షర విజేత గజ్వేల్ :** చిన్ననాటి స్నేహితులు కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాల్లో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి స్నేహితురాలు వాళ్ల అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితురాలు కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే జగదేవపూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన గోలి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు, 2007 - 2008 బ్యాచ్ కు చెందిన బాల్య మిత్రులంతా కలిసి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో 50 కిలోల సన్న బియ్యంనిత్య అవసర సరుకులు స్నేహితురాలు లావణ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లావణ్య కుటుంబానికి ఏప్పుడు అండగా ఉంటామని చెప్పారు, తమలో తమకే కాదు మా తోటి మిత్రుల కుటుంబంలో ఎవరికి కష్టం వచ్చినా అందరం కలిసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

# మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకుల సమావేశం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల కోసం నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిజెపి కరీంనగర్ జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్, సంఘ నరేష్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలో జడ్పిటిసి స్థానాన్ని, మెజారిటీ ఎంపిటిసి స్థానాలు బిజెపి సొంతం చేసుకోబోతుంది అన్నారు. కేంద్ర పథకాలు నరేంద్ర మోడీ పాలన చూసి ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అని అన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులచే బోర్ బావులు,సిసి రోడ్లు , కుల సంఘాల కు నిధులు ఇచ్చారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి వాటర్ ప్లాంట్ లు ,హైమాక్స్ లైట్లు ఇచ్చారని అన్నారు. అనేక నిధులు కేంద్రం నుంచి ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చారని ఈ సందర్భంగా గుజ్జ శ్రీనివాస్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ ఆరు గ్యారెంటీల గురించి ప్రజలకు తెలిసిందే, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజల్లో విశ్వాసనీయత కోల్పోయాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బండి సంజయ్ నాయకత్వాన్ని చూసి గ్రామాల్లో కూడా భారతీయ జనతా పార్టీ నాయకులు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణ బ్రిడ్జి వద్ద శాశ్వత చెక్పోస్ట్ ఏర్పాటు కృష్ణ ఎస్సై నవీద్






అక్షర విజేత కృష్ణ : కృష్ణమండలకేంద్రంలో తెలంగాణ కర్ణాటక సరిహద్దుల్లోని కృష్ణ బ్రిడ్జ్ వద్ద 24ి7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ నవీద్ తెలిపారు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట జిల్లాలోకి అనధికార రవాణా, మద్యం, గంజాయి ఇతర చట్ట విరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారించడానికి మరియు దొంగతనాల నివారణకు చెక్ పోస్ట్ కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతిరోజు నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఐ నవీద్ తెలిపారు అలాగే చెక్పోస్ట్ వద్ద సిసి కెమెరాలు లైటింగ్, 24 గంటల షిఫ్ట్ ల వారిగా పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ నవీద్ తెలిపారు. ఎ ఎస్ ఐ సురేందర్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన లచ్చ నాయక్



అక్షర విజేత మహేశ్వరం : విజయదశమి పండగ సందర్భంగా మాజీ విద్య శాఖమంత్రి మహేశ్వరం నియోజకవర్గం మ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలపన లచ్య నాయక్, రాములు నాయక్,రమేష్ నాయక్, శంకర్ నాయక్ ,తేజ నాయక్

# దుర్గామాత అమ్మవారి చీరలను దక్కించుకున్న భక్తులు



అక్షర విజేత ..( తుర్కపల్లి) : తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ శ్రీ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి నిమజ్జన కార్యక్రమం శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన చీరల వేలం పాటలో గ్రామస్థుడు గోగికర్ శ్రీనివాస్ స్రవంతి దంపతులు అమ్మవారి చీరను దక్కించుకున్నారు.దసరా నవరాత్రుల్లో దుర్గామాత అమ్మవారు రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అట్టి పూజలు అందుకున్న అమ్మవారి చీర తమకు దక్కడం తమఅదృష్టమని వారు సంతోషం వ్యక్తం చేశారు.కాగా శనివారం రోజున మధ్యాహ్నం దుర్గామాత నిమజ్జనం శోభాయాత్ర ను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఈ నిమజ్జనం శోభాయాత్రలో ఎమ్మెల్యే పిఆర్వో ఆదిమూలం సురేష్ పాల్గొన్నారు.గ్రామప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి శోభాయాత్రను భక్తితో తిలకించారు.

# హలో మాదిగ చలో చిత్తూరు

## మందకృష్ణ మాది పర్యటన విజయవంతం చేయండి

## నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటేష్



అక్షరవిజేత, రామకుప్పం : మండల పరిధిలో గల యావత్ మాదిగ జాతి బిడ్డలందరూ కూడా తరలి రావాలని పిలుపునిచ్చిన మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కో ఇన్చార్జి వెంకటేష్ మాదిగ రామకుప్పం హెడ్ క్వార్టర్ లోని ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్రపతి భవనం వరకు మాదిగ అనే పదాన్ని మార్మోగించినారు ఆత్మగౌరవం ఐక్యతను మందకృష్ణ మాదిగ సాధించిన గ్రామస్థాయిలో కమిటీలు పూర్తిచేసుకుని జండా కార్యాచరణ చేపట్టాలన్నారు పద్మశ్రీ అందుకున్న తర్వాత తొలిసారి చిత్తూరు జిల్లాకి వచ్చేస్తున్న సందర్భంలో మందకృష్ణ మాది పర్యటనను విజయవంతం చేసేందుకు యువకులు సీనియర్ నాయకులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ రామకుప్ప%శీ% మండల ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ. జయప్ప మాదిగ. శ్రీరాములు. హరి. రంగ. నరసింహులు. సుబ్రహ్మణ్యం. జి వెంకటేషు. యువతలు పాల్గొన్నారు.

# చర్ల పటేల్ గూడలో ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

## 50 వేలకు అమ్మవారి లడ్డు తాళ్ల దర్శన్ గౌడ్ కైవసం.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- యువసేన యూత్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనోత్సవ శోభాయాత్ర నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం చర్ల పటేల్ గూడ యువసేన యూత్ అధ్వర్యంలో 20వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి శోభాయాత్ర శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలలో భాగంగా వేలంలో అమ్మవారి చీర ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ 31,101/- రూపాయలకు, ముక్కుపుడక కర్రే శ్రీనివాస్ కురుమ 42,222/- రూపాయలకు, అమ్మవారి లడ్డు తాళ్ల దర్శన్ గౌడ్ 50,001/- కి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పట్నం శ్రీశైలం కుర్మ, ఉపాధ్యక్షుడు మారమోని నరేష్, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గామాత నవరాత్రి ముగింపు ఉత్సవాలు







అక్షర విజేత రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ పట్టణంలోని వివిధ కాలనీల్లో ప్రతిష్టించుకొని నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాత విగ్రహాలను భాజా భజంత్రీలతో ఆటపాటలతో గంగామాత కు నిమజ్జనం చేయడానికి ఊరేగింపుతో తీసుకొని వెళ్లారు. దుర్గాదేవి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో పెట్టి శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు రామకృష్ణాపూర్ ప్రాంతంలోని అన్ని దుర్గామాత విగ్రహాలను వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేసి వివిధ వాహనాల్లో అలంకరించి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు మంగళహారతులతో డీజే సప్పుదుల మధ్య ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేలా మహిళల నృత్యాలు కోలాటాల మధ్య శోభాయాత్ర కొనసాగించారు.

# దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు జరగని రీతిలో రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు..

## గత సంవత్సరం సంక్షేమ కార్యక్రమాలకు 46 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసాం.

## ఎన్నికల ఇచ్చిన హామీలే కాక చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్నాం

## జిల్లాలో 10 వేల 655 మంది లబ్దిదారులకు రూ. 16 కోట్లు పంపిణీ


## ఏలూరులో ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్..





అక్షరవిజేత., ఏలూరు:- దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొని ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ దారులకు 15 వేల రూపాయల చొప్పున చెక్కును స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నదని, గత సంవత్సరం 46 వేల కోట్ల రూపాయలను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేశామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఏలూరు జిల్లాలోని 10 వేల 655 మంది లబ్ధిదారులకు రూ. 16 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటె, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను రాజకీయ లబ్ది కోసం కాకుండా బాధ్యతగా నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకం సూపర్ హిట్ అయిందన్నారు. అవ్వా ,తాతలకు పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచామన్నారు, ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలు పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. గత దీపావళికి ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేసే సమయానికి గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు రైతులకు, 1674 కోట్ల రూపాయలు, మిల్లర్లకు వెయ్యి కోట్ల బకాయిలు పెట్టిన బకాయిలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ పంపిణీకి ముందుకు వెళ్లండని చెప్పారని, 2500 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 2. 81 కోట్ల గ్యాస్ సిలెండర్లను కోటీ 4 లక్షల కుటుంబాలకు అందించామన్నారు. స్త్రీ శక్తీ పథకం కింద 96 శాతం మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారన్నారు. మహిళల విద్య, ఉపాధికోసం దూర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగపడుతున్నదన్నారు. తల్లికివందనం పథకాన్ని కుటుంబంలో ఒక్కరికి అమలు చేసేందుకే గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నప్పటికీ అందరికీ తల్లికి వందనం కార్యక్రమం అమలుచేశామన్నారు. తమ ప్రభుత్వం ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే ప్రభుత్వమని, ఆటో డ్రైవర్లు గ్రీన్ టాక్స్ సమస్యపై తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చినప్పుడు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండవ కేబినెట్ మీటింగ్ లో పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి లో ఎక్కడా వెనుకడుగు వేయబోమని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. ఆటోలపై విధించిన అపరాధ రుసుము తగ్గించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తానన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో వాహనానికి భీమా, ఫిట్నెస్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏలూరు జిల్లాను రాష్ట్రంలోని అభివృద్ధిలో మొదటి 5 స్థానాలలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. జీఎస్టీ 2. %ూ% లో 800 కు పైగా వస్తువులపై పన్నులను తగ్గించామన్నారు. కొత్త ఆటో కొనుగోలులో 24 వేల రూపాయల వరకు ఆదా చేయవచ్చన్నారు. విద్యా, వైద్యం, భీమా లపై జీఎస్టీ ని ఎత్తివేశామన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంలో 10 వేల 655 మంది అర్హులుగా గుర్తించామని, వీరికి 15 రూపాయలు చొప్పున 15. 98 కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటె, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ 6.. సూపర్ హిట్ అయిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఉచిత బస్సు పథకం కారణంగా తమ జీవనభృతి పోతుందన్న ఆటో డ్రైవర్ల విజ్ఞప్తి పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని హామీ ఇవ్వకున్నా కూడా అమలు చేశారన్నారు. ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో వంటి గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏలూరు పట్టణంలో 1880 మంది ఆటో డ్రైవర్లకు 2.82 కోట్ల రూపాయలు అందించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పాల్గొన్న 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని సభావేదిక వద్ద ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వి. విశ్వేశ్వరరావు, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఆర్టీఓ యం.అచ్యుత అంబరీష్, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఉప రవాణా కమీషనర్ కరీం , ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు, వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, ఆటో యూనియన్ నాయకులు లీలాకృష్ణ, సూరిబాబు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు, ప్రభృతులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంఎల్ఏ బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. మంత్రి నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) , మేయర్ షేక్ నూర్జహాన్, వివిధ ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ దుస్తులతో ఆటోలో సభాస్థలికి వచ్చారు.

# జమలాపురంలో సీతారామయ్య దంపతుల వితరణతో మహా అన్నదానం



అక్షర విజేత ఎర్రుపాలెం : అన్ని దానాల్లోకెల్లా అన్నదాన మహా గొప్పదని దయార్థ హృదయంతో తమ దానగుణంతో ముందుకు వచ్చారు ఎన్టీఆర్ జిల్లా మురుసుమల్లి గ్రామానికి చెందిన గొల్లపూడి సీతారామయ్య మహాలక్ష్మి దంపతులు. ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. దానిలోని భాగంగాశనివారం ఎన్టీఆర్ జిల్లా మొరుసుమల్లి గ్రామస్తులు గొల్లపూడి సీతారామయ్య మహాలక్ష్మి దంపతులు అన్నదాన వితరణ చేశారు. సేవా సమితి సభ్యుల తరపున దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దానధర్మాలు చేయాలన్న సంకల్పంతో ఎవరైనా ఉంటే తమ సేవా సమితి సభ్యులకు తెలిపినచో వారి పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి, ఉపాధ్యక్షులు ఇమ్మిడి ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్ వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింతాకిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ,కాకుమాను లీలా కృష్ణ,మాజీ ఈవో ఏ విష్ణుమూర్తి, శ్రీ వేంకటేశ్వర సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ కి సిద్ధం .. దివ్వెల

## బిజెపి మినహా కలిసొచ్చే పార్టీలతో పొత్తు

## ఒంటరిగానైనా సై అభ్యర్థులను ఖరారు చేసిన సిపిఎం




అక్షర విజేత ఎర్రుపాలెం : స్థానిక సంస్థలఎన్నికలు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఎం సిద్ధంగా ఉందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ప్రకటించారు. మండల కేంద్ర కేంద్రమైన కామ్రేడ్ రాంశెట్టి పుల్లయ్య భవనంలో ఎర్రుపాలెం గ్రామ శాఖ సమావేశం శనివారం దేవరకొండ రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల షెడ్యూల్ విడుదలైన దృష్ట్యా బిజెపి మినహా కలిసొచ్చే పార్టీలతో ఎన్నికల అవగాహన పొత్తులు,సీట్లు సర్దుబాటు ఉంటాయని లేనిపక్షంలో ఒంటరిగానైనా జడ్పిటిసి ,ఎంపిటిసి,సర్పంచ్ స్థానాల్లో అభ్యర్థులను నిలుపుతామన్నారు.ముఖ్యంగా అక్టోబర్ 8న బీసీ రిజర్వేషన్లపై కోర్టు తీర్పు వెలువడనున్న నేపథ్యంలో ఆ తీర్పు ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయి అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దూదిగం బసవయ్య, డివైఎఫ్ఐ జిల్లా మండల అధ్యక్షులు దివ్వెల వీరాంజనేయులు, సగ్గుర్తి వెంకటకృష్ణ,ఆకుల రవి,కోటి సుబ్బారెడ్డి, నక్క పుల్లయ్య, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో భూముల

## రీ సర్వే పనులకు రైతులు సహకరించాలి

## తహసిల్దార్ ఆర్ నరసింహమూర్తి

## భూముల రి సర్వే పై డిఎల్ పురం దేవవరం గ్రామాల్లో అవగాహన సదస్సులు

## ఏఏ సర్వే నెంబర్లలో ఏ రోజు రీ సర్వే చేసేది పంచాయతీలో నోటీసులు

## రైతులకు వాట్సాప్ గ్రూపుల ద్వారా ముందుగా సమాచారం



అక్షర విజేత నక్కపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాలలో భూముల రీ సర్వే పనులకు మండల వ్యాప్తంగా రైతుల సహకరించాలని స్థానిక తహసిల్దార్ రేగులగెడ్డ నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు.భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలోని డిఎల్ పురం,దేవవరం గ్రామాల్లో శనివారం ఆయన రెవెన్యూ, మండల సర్వేయర్ పి.సత్తిబాబు సహ సిబ్బందితో కలిసి ఎఅవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆ గ్రామాలలో రీ సర్వే వలన కలిగే ప్రయోజనాల గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాఈ తహసిల్దార్ నరసింహమూర్తి మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఏఏ సర్వే నెంబర్లలో ఏ రోజు రీ సర్వే చేసేది ముందుగా పంచాయతీలో నోటీసులు పెడతారన్నారు.అలాగే రైతులతో వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు ద్వారా ఏ రోజు ఏ ఏ రైతుల సర్వే నెంబర్లలో భూములు రీ సర్వే జరిపేది ముందుగా వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం తెలియజేస్తారన్నారు. డిఎల్ పురంలో 2, దేవవరంలో 3 సర్వే టీంలు భూముల రీ సర్వే పనులు చేపడతారన్నారు. ఒక్కో సర్వే బృందంలో ఇద్దరేసి చొప్పున గ్రామ సర్వేయర్లు,ఒక వీఆర్ఏ, వీఆర్వోలు బృందంగా ఏర్పడి భూముల రిసర్వే పనులు చేపడతారన్నారు.ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ నరసింహుమూర్తి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ అబ్దుల్ గఫార్,మండల సర్వేయర్ సత్తిబాబు, అర్ఐ రవికుమార్, వీఆర్వోలు,సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ ప్రసవాలు పెంచాలి

## అర్వపల్లి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంచేలా చూడాలని, ఈ విషయంలో గర్భిణీలకు సైతం అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఎశనివారం ఆయన అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.పి హెచ్ సి ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి రిజిస్టర్స్, రికార్డ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# సమాజానికి ఆదర్శం గా నిలవాలి: మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

## వైద్య విద్యలో సీట్ సాధించిన విజేత అక్షర కు ఘన సన్మానం

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రానికి చెందిన యాతాకుల అక్షర వైద్య విద్యలో ప్రతిష్ఠాత్మకమైన ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని, అక్షర సమాజానికి ఆదర్శం గా నిలవాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు జగదీశ్వర్ రెడ్డి అన్నారు .తన క్యాంపు కార్యాలయంలో అక్షర ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు, ఊరికి పేరు తీసుకురావాలని నిరుపేదలకు సేవ చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు , ప్రయత్నం చేస్తే ఏ కలనైనా నిజం చేసుకోవచ్చని అక్షర నిరూపించిందన్నారు . గ్రామీణ ప్రాంతాల నుంచే ప్రతిభావంతులైన విద్యార్థులు వెలువడతారనేది ఈ విజయానికి నిదర్శనం" అని ఆయన అన్నారు. కుటుంబానికి, ఊరికీ గర్వకారణంగా నిలిచిందన్నారు. చదువులోనే కాకుండా అక్షర లో ఉన్న వినయశీలత, క్రమశిక్షణ, పట్టుదల ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయంటూ పెద్దలు సూర్యాపేట మునిసిపల్ మాజీ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ప్రశంసలు కురిపించారు.



**యాతాకుల మంగమ్మ మనుమరాలుకి మెడికల్ సీట్**

తెలంగాణ చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్%-%ఉపేంద్ర దంపతుల కుమార్తైన అక్షర చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగింది. ఆమె నీట్ పరీక్షలో మంచి స్కోర్ సాధించి ఎస్సి%-%2 కేటగిరీ కింద మల్లారెడ్డి మెడికల్ కళాశాల (సి.ఎం.ఆర్.ఎం.)లో ఎంబీబీఎస్ సీటు పొందింది. గ్రామస్థులు అక్షరను అభినందిస్తూ "మన ఊరి కూతురు వైద్యురాలు అవుతుందనేది గర్వకారణం" అన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పట్టుదలతో శ్రమిస్తే ఎలాంటి లక్ష్యమైన సాధ్యమని మరోసారి నిరూపించిందని ప్రశంసించారు. వైద్యురాలిగా మారబోయే ఈ యువతి భవిష్యత్తులో నిరుపేదలకు అండగా నిలిచి, తన ఊరి పేరును రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిష్ఠింపజేస్తుందని అందరూ విశ్వాసం వ్యక్తం చేశారు.

# దామన్న ఆశయ సాధనకు కృషి













కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు విస్మరించ లేనివి

రాజకీయాలలో.ప్రజా జీవితంలో ఆయనకు ప్రత్యేక స్థానం

ఆటుపోట్లను అధిగమించి కాంగ్రెస్ పార్టీ జెండాను రెప రెప లాడించిన ఘనత ఆయనది

ఆస్తులు కర్పూరంలా కరిగి పోయినా

క్యాడర్ ను లీడర్ ను పార్టీనీ కాపడుకున్న నాయకుడు

1994 ప్రాంతంలో ఆయన తనకు అందించిన చేయూత ఎప్పటికీ మరువలేను

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట :** ప్రతినిధిః దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశయ సాధనకు అవిరళ కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు ఇటీవల మరణించిన దివంగత నేత ఆర్.దామోదర్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం ఆయన శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నారు. దివంగత నేత దామన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి విస్మరించలేనిదని ఆయన కొనియాడారు.అన్ని రకాల ఆటుపోట్లను అధిగమించి కాంగ్రెస్ జెండాను రెప రెప లాడించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. వ్యాపారదృక్పథంతో రాజకీయాలు నెరుపుతున్న ఈ రోజుల్లో పార్టీని పార్టీ యంత్రాంగాన్ని కాపాడుకునేందుకు సొంత ఆస్తులను కర్పూరంలా కరిగించుకున్న మహానేత దామోదర్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు.రాజకీయాలతో పాటు ప్రజాజీవితంలో ఆయనది ప్రత్యేక స్థానమన్నారు. తాను తొలిసారి 1994 ప్రాంతంలో శాసనసభ్యుడిగా ఓటమి చవి చూసినప్పుడు ఆనాటి తెలుగుదేశం, సిపిఎం వామపక్షాలు కోదాడ నియోజకవర్గం ల హింసాత్మక సంఘటనలతో పెట్రేగి పోతున్న తరుణంలో దివంగత దామోదర్ రెడ్డి అందించిన చేయూతను ఎప్పటికీ మరచి పోలేమన్నారు.అటువంటి మహానేత మననుండి నిష్క్రమించడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూనే ఆయన ఆశయాలు ముందుకు తీసుకు పోయేందుకు సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు, లోకసభ సభ్యులు పార్టీ యంత్రాంగంతో కలసి పనిచేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# చట్టసభల్లో 50% రిజర్వేషన్ లే లక్ష్యంగా ముందుకు సాగుదాం

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** చట్టసభల్లో ఇక 50% రిజర్వేషన్లే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు అయన సూర్యాపేటలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ..... కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చినందుకు హర్ష వ్యక్తం చేస్తున్నామని, కానీ బీసీలకు అట్టి రిజర్వేషన్ రాకుండా బిజెపి మోకాలడ్డుతోందని, తెలంగాణలో స్థానిక సంస్థల్లో బిజెపిని బొంధ పెట్టేందుకు బీసీలంతా ఐక్యం




కావాలని, ఆయన కోరారు. బీసీల హక్కులు సాధించుకునేందుకు తమ సంఘం నిరంతరం పోరాడుతుందని ఏ పార్టీ అధికారంలో ఎవరుఉన్నా, బీసీల క్షేమం కొరకు అలాగే సంక్షేమం కొరకు ప్రభుత్వాలను ఒప్పించి బీసీలకు మేలు కలిగేలా తమ సంఘం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని అర్థమవుతుందని, ఒకపక్క స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లులు షెడ్యూలు తొమ్మిదిలో చేర్చకుండా అడ్డుపడుతూ మరోపక్క స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రెండు నాల్కల ధోరణి బిజెపి పార్టీ అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు ఆయన వెంట ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి ఉన్నారు

# నియోజకవర్గంలో 1472 మంది ఆటో డ్రైవర్లకు రెండు కోట్ల 22 లక్షల ఎనభై వేల రూపాయలు కుటమి ప్రభుత్వము ఆర్థిక సాయం...



**అక్షర విజేత కోటనందూరు. :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తే తుని నియోజకవర్గ ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తీపికబురు పంపించారు.ఇవాళ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా రాజా గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1472 మంది డ్రైవర్లు కు 2కోట్ల 22లక్షల 80 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈసందర్బంగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆటో డ్రైవర్లకు సందేశం పంపించారు.మూడు మండలాల్లోని ఆటో యూనియన్లకు భవన నిర్మాణం చేపడతామని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సందేశాన్ని సీనియర్ నేత చింతంనీడి అబ్బాయి చదివి వినిపించారు సంక్షోభం నుంచి సంక్షేమం వైపు దూసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా వాగ్దానాలను నెరవేరుస్తూ ప్రజాపక్షాన నిలుస్తుందీ చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం.ఆడబిడ్డలకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలను చకచకా అమలు చేస్తుంది. ఈనేపథ్యంలో ఉచిత బస్ పథకం మహిళల కోసం చంద్రబాబు నాయుడు అమలు లోకి తెచ్చారు. దీని వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి పడుతుందన్న విషయాన్ని గుర్తెరిగిన కూటమి ప్రభుత్వం ఎవరూ అడగకపోయినా ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా ఇచ్చింది.ఒక్కొక్క ఆటో యజమానికి 15వేలు ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో...పేరిట కొత్తపథకాన్ని కూటమి ప్రభుత్వం ఇవాళ లాంచ్ చేసింది.ఇందులో భాగంగా టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు




సూచనలకు అనుగుణంగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆదేశాల మేరకు తునిలో ఆటో డ్రైవర్ల సేవలో... పథకం లాంచింగ్ అట్టహాసంగా జరిగింది.సీనియర్ నేత యనమల రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, చైర్ పర్సన్ నార్ల భువన సుందరి, వైస్ చైర్మన్ ఆచంట సురేష్, గాడి రాజబాబు, పెంటకోట భాస్కర సత్యనారాయణ చోడిశెట్టి గణేష్,వెలుగుల గోపాలకృష్ణ తదితరులతో ఆటో డ్రైవర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, మోతుకూరి వెంకటేష్,సుర్ల లోవరాజు,ఇనుంటి సత్యనారాయణ యనమల లక్ష్మణరావు,అరిగెల నర్సింహమూర్తి, చోడిశెట్టి గణేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్,పోతల సూరిబాబు,కుసుమంచి సత్యనారాయణ,కుండల రామకృష్ణ, చొక్కా అప్పారావు,పెంటకోట భాస్కర సత్యనారాయణ, వెలగా వెంకట కృష్ణారావు, దంతులూరి చిరంజీవి రాజు సూరంపూడి చంద్రశేఖర్,పూడి సత్యవేణి, తటవర్తి రాజా ,కుక్కడపు బాలాజీ,తమరాన వరలక్ష్మి,కాదంబరి రామకృష్ణ, పరవాడ తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరం

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**అక్షర విజేత, దేవరకొండ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నల్లగొండ రాజకీయాలలో కీలకమైన పాత్ర పోషించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి పరమదించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పట్టణంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ఏర్పాటు చేసిన అంతిమయాత్రలో పాల్గొని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం వారి యొక్క పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ పెండ్లి రోజు వేడుకలు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లయన్స్ క్లబ్ సబ్యులు నాతి సవిందర్ పెండ్లి రోజు వేడుకలు లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుచ్చకాయ కట్ చేశారు. పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన అధ్యక్షులు చేర్యాల వేణుగోపాల్, సెక్రటరీ రేశం రాజు, బ్రహ్మదేవర మధు కుమార్, సముద్రాల మనోహర్ బాబు, నీలా శ్రీనువాసు, సింగిరికొండ సుకుమార్, ఏపూరి శ్రవణ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఉన్నం సత్యనారాయణ, విడెం శ్రీనివాస్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన సిపిఎం నాయకులు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి





**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి, సిపిఎం నాయకులు మండ్ల ఆంజనేయులు వారి సతిమణి సువర్ణను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. గోపాల్పేట్ గ్రామ ప్రజల పట్టణ కమిటీ అధ్యక్షులు శివన్న ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి ఇలాంటి వ్యక్తులు రావడం ఎంతో గొప్ప గర్వకారణం సమాజానికి ఉపయోగపడే వ్యక్తులు పార్టీలోకి వచ్చి మరింత అభివృద్ధిని ప్రజలకు అందిస్తారని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యశీలారెడ్డి, జైపాల్ రెడ్డి,కృష్ణయ్య,తెలుగుబాలయ్య, శాంతయ్య, మండ్ల తిరుపతయ్య మండ్ల శివుడు, కొంకలి వెంకట్ రాములు, వెంగాలయపల్లి బాలయ్య, కొంకలి శివాలు, కొంకలి రాములు, కొంకలి మల్లేష్, కొంకలి రవి, గూపని మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అందరి సమక్షంలోనే ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ లక్కీడ్రా..

## తీన్మార్ స్టెప్పులతో అలరించనున్న ఫోక్ సింగర్ జాను లిరి..

## నోరూరించే రుచికరమైన వంటకాలు.!!

## ప్రోగ్రామ్ కు 5వేల మంది వచ్చే అవకాశం

## ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై, ఎండి జలగం రాకేష్




**అక్షర విజేత ,శివంపేట :** ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ సిఎండి కిరణ్ మై పుట్టినరోజు సందర్భంగా 1100 కి 11 గిఫ్టులు. మొదటి గిఫ్ట్ 18 లక్షల ప్లాట్. రెండు ,మూడు, గిఫ్టులు 50 ఇంచుల ఎల్ఈడి టీవీలు. నాలుగు ఐదు ఆరు గిఫ్టులు రిఫ్రిజిరేటర్స్, ఏడు, ఎనిమిది,తొమ్మిది ,పది ,పదకొండు, మిక్సీ గ్రైండర్స్, అంతేకాకుండా 1100 కట్టిన ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుందని, హెచ్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై, ఎండి జలగం రాకేష్ తెలిపారు. అందరి సమక్షంలోనే ఈ లక్కీ డ్రా లు తీయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని అన్నారు.



# దొండవాక గ్రామంలో జనసేన నేతలపై వైఎస్ఆర్సిపి నేతలు దాడి.....



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,తుని మండలంలో వైకాపా దాష్టీకాలు పెచ్చుమీరుతున్నాయి ప్రత్యర్ధులపై దాడులకు ఎగబడుతున్నారు.దొండవాక గ్రామ జనసేన నాయకులు లంక నానాజీ, లంక చిట్టిబాబు,లంక లక్ష్మీ,లంక ఏలియా,సోసన్, సంజీవ్ కకుమార్ లపై ఆగ్రామ వైకాపా నేత మడగల చంటి అనుచరులు దాడికి పాల్పడ్డారు.గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను టీడీపీ సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, చోడిశెట్టి గణేష్,ఇనుగంటి సత్యనారాయణ,మోతుకూరి వెంకటేష్ పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్ కుక్కడపు బాలాజీ, దంతులూరి శ్రీనివాసరాజు,బొప్పన రాంబాబు ,యనమల లక్ష్మణరావు,మంతిన గంగాధర్, దండెం రామకృష్ణ,గంట్ల సత్యనారాయణ,గంట్ల చిట్టిబాబు, గంట్ల చిన్నారావు,బోడాల జమీలు, నల్లమట్టి రాము, వంగలపూడి వాసు తదితరులు పరామర్శించారు.

# ఈనెల 7 వ తేదీన విద్యాసంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ఆసిఫాబాద్ :** కొమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలకు పాఠశాలలు కళాశాలలు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ నెల 7వ తేదీన ప్రకటించిన సెలవుకు బదులుగా నవంబర్ 8వ తేదీ రెండవ శనివారం రోజున పని దినముగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

# బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక



**అక్షరవిజేత, రాయికల్** రాయికల్ మండలం లోని గ్రామాలలోబతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో గ్రామంలోని మహిళలు, చిన్నపిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందని . గౌరమ్మ పూజ ద్వారా మహిళల ఆధ్యాత్మిక శక్తి, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని, వేర్వేరు రకాల పువ్వులతో బతుకమ్మను అలంకరించడం ప్రకృతి పట్ల గల గౌరవానికి ప్రతీక బతుకమ్మ ప్రతి మహిళకు సంబంధించిన పండుగ మాత్రమే కాకుండా, సమాజాన్ని కలుపుకునే వేదిక అని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ఉత్సవం ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు,చిన్నపిల్లలు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేసి వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కూడళ్ళ వద్ద వలయాకారంలో చుట్టూ ఆడుతూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు .అనంతరం గ్రామాలలోని చెరువులో బతుకమ్మను ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, చిన్న పిల్లలు,వృద్దులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి( దామన్న ) మృతి బాధాకరం

### మునగాల మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి



**అక్షర విజేత మునగాల:-** మండల కేంద్రంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటోకి పూలు వేసి నివాళులర్పించిన మండల శాఖ , ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వైయస్ హయాంలో ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన దామన్న తుంగతుర్తించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సూర్యాపేట ఎమ్మెల్యేగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుని కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు జానకి రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు కే ఈదారావు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ మండల సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు కుక్కడపు లక్ష్మయ్య కొండ రామాంజిగౌడ్ తదితరులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ తరఫున సంతాపం ప్రకటించారు..

# స్థానికేతరులు పోటీకి వస్తే పొలిమేర దాటే దాక తరిమి కొడతాం

### బంజారాల ఇంటర్నేషనల్ ఈసీ మెంబర్ గుగులోత్ విక్రమ్ నాయక్



**అక్షరవిజేత బయ్యారం :** బహుజన వాదులము వెంకట్రాంపురం ఎంపీటీసీ స్థానం ఏర్పడినప్పటి నుండి2001సంవత్సరంలో బీసీ మహిళ 2006సంవత్సరంలో జనరల్ స్థానం ఏర్పడినది 2001సంవత్సరంలో బండి కౌసల్య స్థానిక మహిళను గెలిపించుకున్నాము,2006 సంవత్సరంలో వేల్పుల శ్రీనివాస్ ముదిరాజ్ ని వైస్ ఎంపీపీ చేసిన చరిత్ర వెంకట్రాంపురం ఎంపీటీసీ స్థానానికి ఉన్నది.కానీ నేడు వెలువడిన ఎన్నికల నోటిఫికేషన్ గత 20సంవత్సరాల తరువాత మరల నేడు ఆ అవకాశం వచ్చినది.దానిని ఆసరాగా చేసుకొని దానిని ఆసరాగా చేసుకొని కొన్ని రాబందుల కళ్ళు నేడు వెంకటరాంపురం ఎంపీటీసీ స్థానం పైనే ఉన్నది.వెంకట్రాంపురం ఎంపిటిసి స్థానంలో వెంకట్రాంపురం,సంగ్య తండా, చొక్లతండా, జగ్నతండా, జాప్రాబాద్, చర్లపల్లి, బండ్లకుంట, చిన్యతండా, బాల్యతండా, తీత్రితండా, దుబ్బాతండా, బాలాజీపేట, జగ్నితండా, పల్తీయ్యతండా, పాప్లితండ ఇలా 15గ్రామాలు ఉన్న ఇక్కడ ఉన్న ప్రజలకు ఎలాంటి కష్టాలు నష్టాలు వచ్చిన వాటిలో పాలుపంచుకొని ఇక్కడ ఉన్న ప్రజలకు ధైర్యాన్ని నింపి వారిని కంటికి రెప్పలాగా కాపాడుకొని వస్తున్నాము.అలాంటిది నేడు20సంవత్సరాల తరువాత వచ్చిన జనరల్ స్థానంపై స్థానికేతురులు చాప క్రింద నీరు లాగా పావులు కదుపుతున్నారు.వెంకట్రాంపురం ఎంపీటీసీ పరిధిలో బిసి,ఎస్సీ ఎస్టీ ఓసి సామాజిక వర్గాలు ఉన్నాయి.వారిని కాదని స్థానికేతర్లు గద్దల్లాగా వారి స్థానాన్ని ఎగిరేసు పోదామని చూస్తున్నారు ప్రియమైన వెంకట్రాంపురం ఎంపిటిసి ఓటర్లారా తస్మాత్ జాగ్రత్త ఈ స్థానంపై ఇస్తానంపై ఎవరైనా స్థానికేతర్లు పోటీ చేయాలని భావిస్తేమనం అందరము ఏకతటి పై వచ్చి స్థానికేతరులను తరిమి కొట్టాలి.వెంకటరాంపురం ఎంపీటీసీ స్థానం ఏర్పడిన నుండి ఇక్కడ అనేక ఇబ్బందులకు గురి అయ్యాము,అనేక కేసులకు గురి అయ్యాము అయినా ఇక్కడ కష్టాలను భరించి ఉన్నాము అయినా స్థానికులను కాదని స్థానికేతరులు ఈ ఎన్నికలలో పోటీకి వస్తే పొలిమేర దాటే వరకు తరిమి కొడతాం ఖబర్దార్ స్థానికేతరులారా.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన పల్లవి



ప్రత్యేకంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి.

**అక్షర విజేత ఖమ్మం :** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో సత్తా చాటిన ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాల్లూరి పల్లవిని చూసి ఖమ్మం జిల్లా మొత్తం గర్విస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాకు చెందిన బిడ్డ జాతీయ స్థాయిలో సత్తా చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో టాపర్ గా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్



దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పల్లవి శనివారం జాతీయ అవార్డును స్వీకరించడం సంతోకరమని అన్నారు. తాల్లూరి పల్లవిని ఆదర్శంగా చేసుకుని యువత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, శాస్త్రసాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను



చాటాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాల్లూరి పల్లవి తల్లిదండ్రులు తల్లూరి రవి, అజితలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు.

# పనిగంటలు దేశగతిని మారుస్తాయా?



ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు. 48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు. 'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది. మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు దిగకుండా ఫ్యాక్టరీల్లో ఎక్కువ గంటలు పని చేసేవారనే ప్రచారం దేశవ్యాప్తంగా నడిచింది.

# డ్రాగన్ ఫ్రూట్ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా ఇవి తెలిస్తే వెంటనే తింటారు



చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా మనకు డ్రాగన్ ఫ్రూట్ పండ్లు కనిపిస్తాయి. వీటినే పిటాయా అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఇప్పుడు ఎక్కడ చూసినా అందుబాటులో ఉంటున్నాయి. కేవలం చైనాకు మాత్రమే పరిమితం అయిన ఈ పండును ప్రస్తుతం మన దేశంలోనూ సాగు చేస్తున్నారు. అందువల్ల మనకు డ్రాగన్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. ఇక సీజన్ కావడంతో ప్రస్తుతం మనకు రహదారుల పక్కన డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి పైకి పింక్ రంగులో, లోపల తెలుపు రంగులో ఉంటాయి. తింటే రుచి కాస్త చప్పగా, వగరుగా ఉంటుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ పండ్లను నిజంగా మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు అనేక పోషకాలు లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

**ప్రాణాంతక వ్యాధులు రావు..**

డ్రాగన్ ఫ్రూట్‌లో మన శరీరానికి కావల్సిన అనేకే విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా వీటిల్లో అధికంగానే ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల బీటా సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తాయి. అందువల్ల డ్రాగన్ ఫ్రూట్స్‌ను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.

**అధిక బరువు, షుగర్‌కు చెక్..**

డ్రాగన్ ఫ్రూట్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. దీంతో ఇతర అవయవాల ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..**

డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు, కాలుష్యం బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, అసిడిటీ, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

# నయా చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ ప్రత్యేకతలు ఇవే

**సింగిల్ చార్జింగ్‌తో 153 కి.మీ.**

**గరిష్ఠ ధర రూ.1.27 లక్షలు**



ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ బజాజ్ ఆటో..చేతక్ బ్రాండ్‌లో మరో ఎలక్ట్రిక్ స్కూటర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 35 సిరీస్‌లో భాగంగా సంస్థ విడుదల చేసిన స్కూటర్లు మూడు రకాలు 3501, 3502, 3503గా లభించనున్నాయి. తొలి రెండు స్కూటర్ల ధర వరుసగా రూ.1.27 లక్షలు, రూ.1.20 లక్షలుగా నిర్ణయించిన సంస్థ, మూడో మాడల్ ధరను ప్రకటించలేదు. ఈ ధరలు బెంగళూరు షోరూంనకు సంబంధించినవి. వీటిలో 3501 రకం ఈ నెల చివరి నుంచి, మరో రకం 3502 మాడల్ వచ్చే నెల నుంచి డెలివరీ చేయనున్నట్లు బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేశ్ శర్మ తెలిపారు. వచ్చే ఏడాది ఈ-స్కూటర్‌ను ఇతర దేశాలకు ఎగుమతి చేసేయోచనలో సంస్థ ఉన్నట్లు చెప్పారు. ఈ-స్కూటర్ విభాగంలో సంస్థకు 27.6 శాతం వాటా ఉన్నది.

**చేతక్ ఈ-స్కూటర్ ప్రత్యేకతలు**

**సింగిల్ చార్జింగ్‌తో 153 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.**

**3.5 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ స్కూటర్ గంటకు 73 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్నది.**

**ఈ స్కూటర్ రూ.1.2-1.27 లక్షల ధరల శ్రేణిలో నిర్ణయించింది.**

**3.25 గంటల్లో బ్యాటరీ 80 శాతం రీచార్జికానున్నది.**

# పడిపోతున్న కరెన్సీ విలువ కరిగిపోతున్న విదేశీ నిల్వలు



విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. వరుసగా కొన్ని వారాలుగా తగ్గుతూ వచ్చిన ఫారెక్స్ రిజర్వులు గతవారంలోనూ 2 బిలియన్ డాలర్లకు తరిగిపోయాయి. దీంతో ఈ నెల 13తో ముగిసిన వారాంతానికిగాను విదేశీ మారకం నిల్వలు 1.988 బిలియన్ డాలర్లు తగ్గి 652.869 బిలియన్ డాలర్లకు పడిపోయాయని రిజర్వు బ్యాంక్ వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 3.235 బిలియన్ డాలర్లు తగ్గిన విషయం తెలిసిందే. డాలర్‌తో పోలిస్తే ఇతర కరెన్సీలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావడంతో విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 3.047 బిలియన్ డాలర్లు పతనమై 562.576 బిలియన్ డాలర్లకు తగ్గాయని పేర్కొంది. కానీ, పసిడి రిజర్వులు 1.121 బిలియన్ డాలర్లు ఎగబాకి 68.056 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సెప్టెంబర్‌లో 704.885 బిలియన్ డాలర్లకు చేరుకున్న రిజర్వులు గడిచిన నాలుగు నెలల్లో ఏకంగా 50 బిలియన్ డాలర్లకు పైగా తగ్గాయి.

# స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర ఆవిరైన 18 లక్షల కోట్లు

**గత ఐదు రోజులో మదుపరుల నష్టపోయిన సంపద**

**4 వేల పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్**



స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. వచ్చే ఏడాది రేట్లను ఆశించిన స్థాయిలో కోతలు ఉండకపోవచ్చున్న అమెరికా ఫెడరల్ రిజర్వు సంకేతాలు ఇవ్వడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో వరుసగా అంతర్జాతీయ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల భారీగా తమ పెట్టుబడులను తరలించుకుపోతుండటంతో వరుసగా ఐదోరోజూ శుక్రవారం సూచీలు నష్టాలు ఏరులైపారాయి. ఇంట్రాడేలో 1,300 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 1,176. 46 పాయింట్లు లేదా 1.49 శాతం పతనం చెంది 79 వేల పాయింట్ల దిగువకు 78,041. 59 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ కూడా 364.20 పాయింట్లు లేదా 1.52 శాతం కోల్పోయి 23,587.50 వద్ద ముగిసింది. దీంతో వరుసగా ఐదు రోజుల్లో మదుపరులు రూ.18 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.18,43,121. 27 కోట్లు కరిగిపోయి రూ.4,40,99,217. 32 కోట్లకు(5.18 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 4,091.53 పాయింట్లు లేదా 4.98 శాతం, నిఫ్టీ 1,180.8 పాయింట్లు లేదా 4.76 శాతం కోల్పోయింది.

# ఐదు రోజుల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.18.43 లక్షల కోట్లు ఆవిరి



అంతర్జాతీయంగా బలహీనతలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణతో దేశీయ స్టాక్ మార్కెట్లలో గత ఐదు సెషన్లలో ఇన్వెస్టర్లు రూ.18.43 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయారు. గత ఐదు రోజుల్లో బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 4091.53 పాయింట్లు (4.98 శాతం0 నష్టపోయింది. ఫలితంగా బీఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18,43,121.27 కోట్లు కోల్పోయి రూ.4,40,99,217.32 కోట్లకు చేరింది. శుక్రవారం బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1,176.46 పాయింట్లు నష్టపోయి 78,041.59 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్‌ఈ సెన్సెక్స్-30 ఇండెక్సులో టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), లార్సెన్ అండ్ టర్బో, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్ భారీగా నష్టపోయాయి. నెస్లే ఇండియా, టైటాన్ స్టాక్స్ లాభ పడ్డాయి. అంచనాలకు భిన్నంగా యూఎస్ ఫెడ్ రిజర్వు.. రెండు సార్లు మాత్రమే వడ్డీరేట్ల తగ్గింపు ఉంటుందని ప్రకటించడంతో ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలహీన పడింది.

# మహిళలకు గుడ్‌న్యూస్.. మూడోరోజు తగ్గిన బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతుందంటే



బంగారం ధరలు ప్రతిరోజూ పెరుగుతూ, తగ్గుతుంటాయి. అంతర్జాతీయ పరిణామాలతో ఈ మార్పులు చోటుచేసుకుంటుంటాయి. కాగా, నిన్న స్వల్పంగా తగ్గిన బంగారం ధర, నేడు అంటే శుక్రవారం భారీగా తగ్గింది. దీంతో వినియోగదారులకు గుడ్ న్యూస్ వచ్చినట్లైంది. వెండి కూడా అదే బాటలో పయణిస్తోంది. తాజాగా దేశంలో ప్రధాన నగరాల్లో బంగరం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. గత కొన్ని రోజులుగా క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా అంటే శుక్రవారం గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. శుక్రవారం (20 డిసెంబర్ 2024) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.300లు తగ్గి రూ.70,390లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 330లు తగ్గి రూ.76,790లకు చేరుకుంది. వెండి కిలో ధర నిన్నటితో పోల్చితే రూ. 1,000లు తగ్గి రూ.98,900లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,390లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,390, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,540లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,940లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.70,390లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.70,390లుకాగా, 24 క్యారెట్లు రూ.76,790 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.70,390లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.97,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో రూ.97,900లుగా ఉంది. ఢిల్లీలో వెండి కిలో ధర రూ.92,400లు కాగా, ముంబైలో రూ.90,400, బెంగళూరులో రూ.90,400, చెన్నైలో రూ.97,900 లుగా ఉంది. కాగా, ఈ ధరలు పలు వెబ్‌సైట్లలో ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# సిగరెట్‌లతో పాటు ఇవి మరింత ఖరీదు భారీగా పెరగనున్న జీఎస్టీ!



జీఎస్టీ కౌన్సిల్ 55వ సమావేశం నేటి నుంచి జైసల్మేర్‌లో ప్రారంభమైంది. కౌన్సిల్ తన నిర్ణయాన్ని రేపు అంటే డిసెంబర్ 21న వెలువరించనుంది. పాత కార్లు, ఉపయోగించిన ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీని పెంచే అంశాన్ని జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పరిశీలిస్తున్నారు. ఇది కాకుండా పొగాకు, సిగరెట్‌ల వంటి ఉత్పత్తులపై కూడా జీఎస్టీని 7% నుంచి 35% పెంచే అవకాశం ఉంది. కొద్ది రోజుల క్రితం సిగరెట్లు, పొగాకు ధరలు గణనీయంగా పెరుగుతాయని భావించారు. ఇప్పుడు పొగాకుతో పాటు సిగరెట్ ధరలు కూడా మరింత పెరగనున్నాయని తెలుస్తోంది. ఈ అన్ని వస్తువులపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ని పెంచుతూ నిర్ణయం తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. జీఎస్టీపై ఏర్పాటు చేసిన మంత్రుల బృందం పొగాకు ఉత్పత్తిపై 35 శాతం పన్నును సిఫారసు చేసింది. ప్రస్తుతం ఈ రేటు 28 శాతంగా ఉంది. ఈ పెరుగుదల వల్ల సిగరెట్లు, పొగాకు వినియోగం తగ్గుతుందని అంచనా. అలాగేఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీని పెంచే అంశాన్ని జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పరిశీలిస్తున్నారు.

**సిగరెట్లు, పొగాకుపై నిషేధం...**

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇటువంటి నిర్ణయం పొగాకు, సిగరెట్ల వినియోగాన్ని తగ్గిస్తుంది. ధరల పెరుగుదల వినియోగదారుల జేబులకు చిల్లు పడుతుంది. అవి ఈ వ్యసనాల వాడకాన్ని తగ్గిస్తాయి. దీంతో మరణాల రేటు తగ్గుతుంది. నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ప్రకారం.. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతంగా ఉంది. భారతదేశంలోని అన్ని పొగాకు ఉత్పత్తులను బలమైన పన్ను విధానంలోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. ఈ వస్తువులు ఖరీదైనవిగా మారితే, దాని వినియోగం తగ్గే అవకాశం ఉంది. ఇది ఆరోగ్యానికి హాని కలిగించే ఈ వస్తువుల వినియోగాన్ని స్వయంచాలకంగా అరికట్టవచ్చు. డిసెంబర్ 21న జీఎస్టీ మంత్రుల బృందం సమావేశం కానుంది. శీతల పానీయాలు, పొగాకుతో సహా ఇతర వస్తువులపై 35 శాతం కొత్త పన్ను శ్లాబ్‌ను ప్రవేశపెట్టాలని సిఫారసు చేసింది. నోట్‌బుక్‌లు, బాటిల్ వాటర్, సైకిళ్లు వంటి నిత్యావసర వస్తువులపై జిఎస్‌టి రేట్లు తగ్గుతాయని, ఆరోగ్య, జీవిత బీమాపై ప్రీమియంలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఉత్పత్తిపై 28% జీఎస్టీ విధిస్తున్నారు. ఇప్పుడు దీనిని 35%గా ప్రతిపాదించారు. ఆదాయం పెంచేందుకు ఈ ప్రయత్నం చేయనున్నారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని మంత్రుల బృందం రేట్లు నిర్ణయించడానికి రేపు బాధ్యతలు చేపట్టనుంది. పొగాకుపై 35% సుంకాన్ని ప్రతిపాదించేందుకు ఈ బృందం అంగీకరించింది. దాని కోసం విభజన 5%, 12%, 18%, 28% అనే నాలుగు స్థాయిలలో ఉంటుంది. ఇందులో 35 శాతం కొత్త రేటును కూడా ప్రతిపాదించారు. బీమా రంగంపై జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి నెలకొంది . ఈ సమావేశంలో బీమా రంగంలోని కొన్ని ఉత్పత్తులపై భారీ తగ్గింపును ప్రకటించే అవకాశం ఉంది. అందుకే వినియోగదారులు గొప్ప ఉపశమనం పొందవచ్చు. బీమా చౌకగా ఉంటుంది. ఆరోగ్య బీమా చౌకగా మారితే, బీమా కొనుగోలులో మధ్యతరగతి వారికి ఎంతో ఉపశమనం కలుగనుంది.

# మీ పీఎఫ్ క్లెయిమ్ రిజెక్ట్ అయ్యిందా కారణాలు ఏంటో తెలుసా ఇలా చేయండి

మీకు పీఎఫ్ అకౌంట్ ఉందా..? ప్రైవేట్ రంగంలోని దాదాపు 20 మందికిపైగా ఉద్యోగులు ఉన్న ప్రతి కంపెనీ పీఎఫ్ అకౌంట్ తెరుస్తుంది. దీనిని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తుంటుంది. మన వేతనం నుంచి (బేసిక్ పేండీఏ) 12 శాతం పీఎఫ్ అకౌంట్లోకి వెళ్తుంది. ఇంకా కంపెనీ కూడా 12 శాతం యాడ్ చేయాలి.. చాలా మంది భారతీయ ఉద్యోగులకు ఉద్యోగుల భవిష్య నిధి కింద (%ాఖీ%) ఖాతాలు ఉన్నాయి. వారి అవసరమైన అవసరాల కోసం పీఎఫ్ ఖాతా నుండి డబ్బును విత్‌డ్రా చేసుకుంటారు. డబ్బు విత్ డ్రా చేసుకునేందుకు ప్రయత్నించే కొందరికి వారి అభ్యర్థన రిజెక్ట్ అవుతుంది. ఇలా చేయడం వల్ల ఉద్యోగులు తమ ఆర్థిక సేవలను పూర్తి చేయలేకపోతున్నారు. ఈ దశలో పీఎఫ్ క్లెయిమ్ దరఖాస్తు తిరస్కరణకు గురికాకుండా ఉండాలంటే ఏం చేయాలి? దరఖాస్తు ఎలా చేయాలో చూద్దాం.

**పీఎఫ్ మొత్తం ఎంత?**

ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద పిఎఫ్ ఖాతా భారతదేశంలోని అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లపై నిర్వహించబడుతోంది. అదేవిధంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా పీఎఫ్ ఖాతాలు ఉన్నాయి. ఈ ఖాతాలో ఉద్యోగుల నెలవారీ జీతం నుంచి కొంత మొత్తాన్ని మినహాయించి జమ చేస్తారు. అలా తీసివేసిన మొత్తానికి ప్రభుత్వం వడ్డీ కూడా చెల్లిస్తుంది. ఈ సందర్భంలో పీఎఫ్ ఖాతాలో జమ అయిన డబ్బును ఎప్పుడైనా విత్‌డ్రా చేసుకునేందుకు ఉద్యోగులు అనుమతి ఉంటుంది. అంటే ఉద్యోగులు తమ పెళ్లి ఖర్చులు, ఇల్లు కొనుగోలు లేదా నిర్మాణం మొదలైన వాటికి పీఎఫ్ డబ్బు తీసుకోవచ్చు.

**పీఎఫ్ దరఖాస్తు తిరస్కరణకు ప్రధాన కారణాలు...**


తమ అవసరాల కోసం పీఎఫ్ సొమ్మును విత్‌డ్రా చేయాలనుకునే ఉద్యోగుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ధృవీకరణ, తప్పు పుట్టిన తేదీ, తప్పు బ్యాంక్ వివరాలు, పత్రాలు సరిగ్గా లేకపోవడం, చెక్ స్పష్టంగా లేకపోవడం వంటి కారణాలు కావచ్చు. ఈ దశలో పీఎఫ్ క్లెయిమ్ తిరస్కరణను నివారించడానికి ఏం చేయాలో చూద్దాం.

**రిజెక్ట్ కాకుండా ఉండాలంటే..**



పీఎఫ్ డబ్బును క్లెయిమ్ చేయడానికి సమాచారాన్ని అప్‌డేట్ చేయండి. అన్ని వివరాలను సరిగ్గా పూరించండి. పేరు, పుట్టిన తేదీతో సహా వ్యక్తిగత వివరాలు సరైనవని నిర్ధారించుకోండి. పీఎఫ్ క్లెయిమ్ ఫారమ్‌ను పూరించే ముందు, మీరు అందించిన అన్ని బ్యాంక్ వివరాలు సరైనవని మీరు నిర్ధారించుకోవాలి. ఆ తర్వాత మీరు మీ పీఎఫ్ క్లెయిమ్ అప్లికేషన్‌తో పాటు స్పష్టమైన, సరైన పత్రాలను అప్‌లోడ్ చేయాలి. పైన పేర్కొన్న విధానాలను అనుసరించి మీరు పీఎఫ్ క్లెయిమ్ కోసం దరఖాస్తు చేస్తే, మీ దరఖాస్తు తిరస్కరించబడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని గమనించడం ముఖ్యం.

# చర్మం రంగు మారుతుందన్న ప్రచారం ఒట్టిదే ఆ కంపెనీకి భారీ జరిమానా



సాధారణంగా ఫెయిర్ నెస్ కంపెనీలు అమ్మకాలను పెంచుకునేందుకు టీవీల్లో ప్రకటనలు ఇస్తూ ఉంటాయి. చాలా మంది ఆ ప్రకటనలు చూసి ఆ క్రీమ్‌లు వాడితే తెల్లగా అవుతామనుకుని వెంటనే కొనుగోలు చేసి వాడుతూ ఉంటారు. కానీ కొంత మందికి అవి అనుకున్న ఫలితాలు ఇవ్వవు. ఫెయిర్ నెస్ క్రీమ్ వాడినా తెల్లగా అవ్వలేదంటూ ఒక వ్యక్తి ఇమామి కంపెనీ ఫెయిర్‌నెస్ క్రీమ్‌పై వినియోగదారుల కమిషన్ ఆశ్రయించాడు. ప్రసిద్ధ ఫెయిర్‌నెస్ క్రీమ్ కంపెనీ అయిన ఇమామి తన చర్మ రంగును మెరుగుపర్చడంలో విఫలమైందని పేర్కొంటూ ఒక వినియోగదారు ఢిల్లీ కన్స్యూమర్ ఫోరమ్‌ను ఆశ్రయించాడు. ఆ ఫిర్యాదును విచారించిన కమిషన్ మోసపూరిత ప్రకటనలకు సంబంధించిన ఫెయిర్ అండ్ హ్యాండ్సమ్ క్రీమ్ తయారీదారు ఇమామీ లిమిటెడ్‌పై రూ. 15 లక్షల జరిమానా విధించింది. 2013లో ఓ వినియోగదారుడు రూ. 79తో ఇమామి ఫెయిర్‌నెస్ క్రీమ్‌ను కొనుగోలు చేశాడు. ఈ క్రీమ్‌ను రెగ్యులర్‌గా వాడితే చర్మం కాంతివంతం అవుతుందనే ప్రకటనకు ఆకర్షిస్తుడై ఫెయిర్‌నెస్ క్రీమ్‌ను కొనుగోలు చేశాడు. ముఖ్యంగా ఆ వ్యక్తి ప్యాకెట్‌పై నిబంధనలకు అనుగుణంగా ఫెయిర్‌నెస్ క్రీమ్‌ను వాడినా ఎలాంటి ప్రయోజనం లేదు. దీంతో అతడు ఆ ప్రకటన తప్పుదారి పట్టించేలా ఉందని వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. అప్పటి నుంచి సుదీర్ఘ విచారణల తర్వాత డిసెంబర్ 9న సెంట్రల్ ఢిల్లీ డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెసల్ కమిషన్ ఫిర్యాదుదారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ప్యాకేజింగ్‌లోని సూచనల ప్రకారం క్రీమ్‌ను ఉపయోగించినప్పటికీ అతని చర్మం మారలేదని, అతనికి ప్రచారం చేసిన ప్రయోజనాలేవీ కనిపించడం లేదని వినియోగదారు వాదనను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అయితే వినియోగదారు సూచనలను సరిగ్గా పాటించలేదని, అతను సిఫార్సు చేసిన నియమావళికి కట్టుబడి ఉన్నాడని నిరూపించడంలో విఫలమయ్యాడని కంపెనీ పేర్కొంది. ఆశించిన ఫలితాలను సాధించడానికి సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన అలవాట్లు వంటి అంశాలు చాలా అవసరమని ఇమామి వాదించింది. అయితే ఈ పరిస్థితులు ఉత్పత్తి లేబుల్‌పై పేర్కొనబడలేదు. ఇమామి క్లెయిమ్‌లు అసంపూర్తిగా, అస్పష్టంగా ఉన్నాయని పేర్కొంటూ కోర్టు ఇమామి వాదనలను తిరస్కరించింది. అలాగే ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్ ఇమామీ లిమిటెడ్‌ను కస్టమర్‌కు రూ. 15 లక్షల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ముఖ్యంగా కంపెనీ ప్రకటనల పద్ధతులు వినియోగదారులను తప్పుదారి పట్టించాయని, అలాగే న్యాయమైన వాణిజ్య ప్రమాణాలను ఉల్లంఘించాయని పేర్కొంది. ఈ జరిమానా మొత్తం ఫిర్యాదుదారుకు చెల్లించాలని స్పష్టం చేసింది.

# గీతకార్మికుల రాత మారేదెప్పుడు?



కల్లుగీత వృత్తి ప్రమాదాలతో కూడుకున్నది. అయినప్పటికీ బతుకుదెరువు కోసం చాలామంది గీతకార్మికులు ఈ వృత్తిని కొనసాగిస్తున్నారు. తెలంగాణలో సుమారు 5 లక్షల కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. వృత్తిలో భాగంగా అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారు. అయితే, గతేడాది ఎన్నికల వేళ గీతకార్మికులకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చింది. కానీ, వాటిలో కాటమయ్య రక్షణ కవచం పంపిణీ మినహా ఏ హామీ అమలుకు నోచుకోలేదు. అయితే ఇది కూడా అరకొరగానే అని చెప్పుకోవాలి. ప్రభుత్వ లెక్కల ప్రకారం.. రాష్ట్రంలో సుమారు 2.50 లక్షల మంది గీతకార్మికులుండగా, 10 వేల మందికే ఈ సేఫ్టీ కిట్‌ను అందజేశారు. ఈ ఏడాది జూన్‌లో వీటి పంపిణీ చేపట్టగా.. అప్పటినుంచి సుమారు 16 మంది గీతకార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోయారు. జనవరి నుంచి మళ్లీ సీజన్ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అందరికీ కిట్‌లు అందేలా చూడాలి. అంతేకాదు, ఏడాదికాలంలో చనిపోయిన, అవయవాలు కోల్పోయిన వారికి రావాల్సిన రూ.7.90 కోట్ల ఎక్స్‌గ్రేషియాను వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చినట్టుగా ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలి. ఏజెన్సీ ఏరియాలోని గీత కార్మికులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి. సొసైటీలను పునరుద్ధరించాలి. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత ప్రభుత్వం నిర్మించిన నీరా కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి ఉపాధి కల్పించాలి. హైదరాబాద్‌లోని నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలి. దాని ద్వారా వచ్చే లాభాలను గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి. టాడి కార్పొరేషన్ ద్వారా ఇచ్చే ఆర్థికసాయాన్ని కొనసాగించాలి. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేసి, జనగామ జిల్లాకు ఆయన పేరు పెట్టాలి. గీత కార్మికుల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాలి. మద్యం షాపుల్లో గౌడ్‌లకు ఇస్తున్న 15 శాతం రిజర్వేషన్లను 25 శాతానికి పెంచాలి. గీతకార్మిక సొసైటీల భూములకు రక్షణ కల్పించాలి. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలనే జీవో నం.560ని అమలు చేయాలి. హైబ్రీడ్ తాటి, జీలు, ఖర్జూర, ఈత చెట్లను అభివృద్ధి చేసి సొసైటీలకు అప్పగిస్తే యువత ఈ వృత్తి వైపు ఆకర్షితులవుతారు. లేకపోతే వృత్తి అంతరించిపోతుంది. ఇప్పటికైనా గీతకార్మికులకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి.

# ప్రోటీన్లు కావాలా ఈ నట్స్‌ను రోజూ తినండి కండరాలు నిర్మాణం అవుతాయి



మన శరీరం ఆరోగ్యంగా ఉండాంటే అందుకు అనేక పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి తెలిసిందే. అయితే పోషకాల్లో రెండు రకాలు ఉంటాయి. స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు. కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు అని వీటిని స్థూల పోషకాలు అంటారు. ఇవి మనకు ఎక్కువ మొత్తంలో రోజూ అవసరం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలను సూక్ష్మ పోషకాలు అంటారు. వీటిని రోజూ తీసుకోవాల్సిన పనిలేదు. కానీ ఇవి మన శరీరానికి అవసరమే. ఇవి చాలా తక్కువ మొత్తంలో అవసరం అవుతాయి. అయితే చాలా మంది రోజూ పిండి పదార్థాలను ఎక్కువగా తింటుంటారు. దీంతో బరువు పెరుగుతారు. కానీ పిండి పదార్థాలతోపాటు ప్రోటీన్లను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రోటీన్లు మన శరీరానికి అనేక విధాలుగా పనిచేస్తాయి.

### బాదంపప్పు..

ప్రోటీన్లు మన శరీరంలో కండరాలను నిర్మాణం చేస్తాయి. ఎముకలను ఆరోగ్యంగా ఉంచి దృఢంగా మారుస్తాయి. మనకు ప్రోటీన్లు శక్తిని కూడా అందించి అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అయితే ప్రోటీన్లను సరిగ్గా తీసుకోవడం లేదని బాధపడుతున్నవారు పలు రకాల డ్రై ఫ్రూట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే చాలు. దాంతో ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ప్రోటీన్లు మనకు మాంసాహారంలోనే కాదు, పలు డ్రై ఫ్రూట్స్‌లోనూ లభిస్తాయి. 100 గ్రాముల మేర బాదంపప్పు ద్వారా సుమారుగా 21 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. బాదంపప్పులో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్ కూడా సమృద్ధిగానే లభిస్తుంది. బాదంపప్పును తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. అలాగే బాదం పప్పును తింటే విటమిన్ ఇ ని పొందవచ్చు. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

### వాల్ నట్స్..

వాల్ నట్స్‌లోనూ ప్రోటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. 100 గ్రాముల వాల్ నట్స్‌ను తింటే సుమారుగా 15 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ నట్స్‌లో ఆల్ఫా లినోలియిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను రోజూ గుప్పెడు తింటుంటే పోషకాలను సమృద్ధిగా పొందవచ్చు. పిస్తా పప్పును 100 గ్రాముల మేర తినడం ద్వారా సుమారుగా 20 గ్రాముల వరకు ప్రోటీన్లను పొందవచ్చు. రోజూ గుప్పెడు పిస్తా పప్పును తింటున్నా కూడా ప్రోటీన్లు మనకు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.

### పల్లీలు..

జీడిపప్పులో కేవలం ప్రోటీన్లు మాత్రమే కాదు మన శరీరానికి ఉపయోగపడే అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బరువు పెరగకుండా ఉంటారు. ఇక 100 గ్రాముల జీడిపప్పును తింటే సుమారుగా 18.22 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. అలాగే ప్రోటీన్ల కోసం పల్లీలను కూడా తినవచ్చు. వీటికి అయ్యే ఖర్చు చాలా తక్కువ. పైగా ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. 100 గ్రాముల పల్లీలను తింటే సుమారుగా 25.80 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. చాలా మంది ఫిట్‌నెస్ ట్రెయినర్లు కూడా పల్లీలను తినాలని సూచిస్తుంటారు. కనుక వీటిని రోజూ నానబెట్టి తింటే ఫలితం ఉంటుంది. ఇలా పలు రకాల నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు.

# షట్‌డౌన్ దిశగా అమెరికా

## కీలక బిల్లును తిరస్కరించిన ప్రతినిధుల సభ
## ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి

వాషింగ్టన్, డిసెంబర్ 20: అధికార మార్పిడికి సిద్ధమవుతున్న అమెరికా ఆర్థిక ప్రతిష్ఠంభన దిశగా అడుగులు వేస్తున్నది. కీలకమైన ద్రవ్య వినిమయ బిల్లును ప్రతినిధుల సభ తిరస్కరించడంతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం రాత్రిలోగా ఈ బిల్లు ఆమోదం పొందకపోతే 'షట్‌డౌన్' తప్పదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి గతంలో బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. దీంతో మార్చి 14 వరకు ప్రభుత్వానికి నిధులను సమకూర్చేలా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ కొత్త బిల్లును ప్రవేశపెట్టారు. రుణాలపై సీలింగ్‌ను రెండేండ్లపాటు సస్పెండ్ చేయడం సహా ట్రంప్ లేవనెత్తిన పలు డిమాండ్లను ఇందులో చేర్చారు. దీంతో కొత్త బిల్లుకు ట్రంప్ మద్దతు తెలపడంతోపాటు దానికి అనుకూలంగా ఓటేయాలని రిపబ్లికన్లకు పిలుపునిచ్చారు. కానీ, ఈ బిల్లును డెమోక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రతినిధుల సభలో ఓటింగ్ నిర్వహించడంతో ఆ బిల్లు 235-174 తేడాతో తిరస్కరణకు గురైంది. ఈ బిల్లును వ్యతిరేకించిన డెమోక్రాట్లకు ఏకంగా 38 మంది రిపబ్లికన్లు మద్దతు తెలపడం చర్చనీయాంశంగా మారింది. సెనేట్‌లో



కూడా డెమోక్రాట్ల పట్టు కొనసాగుతుండటంతో ఈ బిల్లుకు ఆమోదం లభించడం క్లిష్టంగా మారింది. శుక్రవారం రాత్రిలోగా ప్రభుత్వానికి నిధులు సమకూర్చడంలో పార్లమెంట్ విఫలమైతే అమెరికాలో మరోసారి షట్‌డౌన్ తప్పదని, ఇది ఎంత కాలం కొనసాగుతుందో చెప్పలేమని నిపుణులు అంటున్నారు. గతంలో ట్రంప్ హయాంలో 35 రోజులపాటు షట్‌డౌన్ కొనసాగిందని గుర్తుచేస్తూ.. అమెరికా చరిత్రలో ఇదే సుదీర్ఘమైన షట్‌డౌన్ అని పేర్కొంటున్నారు.

# విగ్రహాలు కాదు బతుకులు మార్చాలె



మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్ చేపడుతున్న మార్పు రాజకీయాలు వివాదస్పదంగా మారుతున్నాయి. రేవంత్ తీరును గమనిస్తే తెలంగాణ ప్రజలకు ఏదో చేయాలనే తలంపు కాకుండా, కేసీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేయాలనే కక్షతోనే ఆయన ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి పదవి శాశ్వతమైనది కాదు. తీన్మార్ మల్లన్న ట్యాగ్‌లైన్‌లో చెప్పాలంటే సీఎం జీతగాడు మాత్రమే. కానీ, రేవంత్ మాత్రం తనకు అధికారం శాశ్వతమన్నట్లు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసినవన్నీ మార్చుకుంటూపోతే ప్రజాధనం వృథాకావడంతో పాటు ఒక ప్రాంతం ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే టీఎస్‌ను టీజీగా మార్చారు. ఆ తర్వాత తెలంగాణ రాజముద్రలో మార్పులు చేసేందుకు ప్రయత్నించి చేతులు కాల్చుకున్నారు. ఇటీవల తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేశారు. వాస్తవానికి ఉద్యమకాలంలో మనకూ ఒక తల్లి ఉండాలనే భావన మొదలైంది. అయితే, ఉద్యమ ప్రతీకగా తెలంగాణ తల్లిని ముందుకు తేవాలన్న ఆలోచన మాత్రం ఉద్యమ సారథి కేసీఆర్‌దే. ప్రముఖ రచయిత బీఎస్ రాములు, బీయూ ఆర్ చారిలు తెలంగాణ తల్లి విగ్రహానికి రూపం ఇవ్వగా.. గంగాధర్, ఎక్కా యాదగిరిరావు, దుర్గం రవీందర్, కాపు రాజయ్య, ఏలె లక్ష్మణ్ తదితర రచయితలు, జర్నలిస్టులు, ఉద్యమకారులతో సమావేశమై మార్పుచేర్పుల గురించి కేసీఆర్ సూచించారు. వెనుకబడ్డ తెలంగాణకు గుర్తుగా, పేద తల్లిగా తెలంగాణ తల్లి ఎందుకు ఉండాలనే ప్రశ్నను కేసీఆర్ లేవనెత్తారు. కేసీఆర్‌తో పాటు ఇతర మేధావుల సూచనల మేరకు ప్రొఫెసర్ గంగాధర్ తెలంగాణ తల్లికి తుదిరూపమిచ్చారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా బతుకమ్మ.. గద్వాల, పోచంపల్లి చీర, కరీంనగర్ వెండి మట్టెలు, కోహినూర్ వజ్రం, జాకబ్ వజ్రం, మక్క కంకులు, బంగారు నగలు, అందమైన కిరీటం, వడ్డాణం, జరీ అంచు చీర, నిండైన కేశ సంపదతో తెలంగాణ తల్లి ప్రాణం పోసుకున్నది. ఉద్యమ కాలంలో ఊరూరా వేల విగ్రహాలు ఏర్పాటయ్యాయి. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా భరతమాత విగ్రహం రూపు మారలేదు. ఏపీలో తెలుగుతల్లి విగ్రహం అలాగే ఉంది. కానీ, మార్పు అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ మాత్రం తెలంగాణ తల్లిని మార్చేసింది. నాడు ఏర్పాటైన తెలంగాణ తల్లి విగ్రహం కేసీఆరో, బీఆర్ఎస్ పార్టీనో ఏర్పాటు చేయలేదు. కేసీఆర్ సర్కార్ అధికారంలో ఉన్నప్పుడూ కాదు. ఉద్యమసమయంలో మేధావులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, ఉద్యమకారులతో చర్చించి ఏర్పాటు చేశారు. తెలంగాణ తల్లి కూడా తెలుగు తల్లి, భరతమాత మాదిరిగా సిరిసంపదలకు ప్రతీకగా ఉండాలి. అంతేకానీ, పేద తల్లిగా విగ్రహాన్ని తయారు చేయించడం తెలంగాణ వెనుకబాటుతనానికి నిదర్శనం. అంతేకాదు, తెలంగాణ అస్తిత్వాన్ని, తెలంగాణ ఎదుగుదలను అవమానించడమే. తెలంగాణ ఆడపడుచులకు ప్రతీకగా ఉండే బతుకమ్మను తొలగించడం దారుణం. పండుగలు, పబ్బాలకు పోతే మన ఆడపడుచులు నగలు కచ్చితంగా వేసుకుంటారు. కనీసం రోల్డ్‌గోల్డ్ అయినా ధరిస్తారు. పాలకుల కుటుంబీకులు మాత్రం బంగారు ఆభరణాలతో మెరిసిపోవాలి. మన తెలంగాణ తల్లి మాత్రం బీద తల్లిగా ఉండాలా? ఇప్పటికైనా ఇలాంటి రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలకు చరమగీతం పాడాలి. తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ముందుకు సాగవద్దు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలె కానీ, విగ్రహాలు, రాజముద్ర, కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో కాదు. 'మీ ఇంటికి మా ఇల్లు ఎంత దూరమో, మా ఇంటికి మీ ఇల్లు అంతే దూరం అన్నట్లు భవిష్యత్‌లో అధికారంలోకి వచ్చే పార్టీలు రేవంత్ మార్పు కార్యక్రమాలను మార్చడం ఖాయం.

# ఇన్‌స్టాంట్ కిక్ నానోషిప్

'అనుకోకుండా కలిశాం.. ఎంజాయ్ చేశాం.. నేనేం గుర్తుంచుకోను.. మళ్లీ కలవాలని కూడా కోరుకోవట్లేదు!! ఈ రిలేషన్ ఇక్కడితో సమాప్తం.. గుడ్ బై!!'.. అనగానే 'ఓకే బేబీ బై..' అని సమాధానం. నిన్నమొన్నటి వరకు చెట్టాపట్టాలేసుకొని తిరిగిన జంట విపరీత ప్రవర్తనకు మనకు మతిపోయినంత పనవుతుంది. అనుకోకుండా కలుసుకొని, అమాంతం దగ్గరై, అంతలోనే ఇంత తేలికగా దూరమైన ఆ ఇద్దరి గురించి మీరేం ఆలోచిస్తారు? 'ఏంట్రా బాబు.. ఇలా మాట్లాడుతున్నారు. వీళ్లకేం ఫీలింగ్స్ లేవా? ఇప్పటి వరకూ ఎంతో ఎమోషన్‌గా కలిసే ఉన్నారు. ఇప్పుడేంటి ఇలా?' అని షాక్‌కు గురవుతాం కదా! మీరు ఆందోళన చెంది, బుర్ర బద్దలు కొట్టుకోవాల్సినంత సీన్ ఏం లేదక్కడ? వింతగాకలిసి, అంతలోనే విడిపోయే ఈ తరహా వ్యక్తులది ఫ్రెండ్‌షిప్ కాదు రిలేషన్ షిప్ అంతకన్నా కాదు! మరైతే.. అదేంటి అంటారా? 'నానోషిప్!!'- ఇదో రకమైన డేటింగ్. వీళ్లేం ఆలోచిస్తారంటే.. 'జస్ట్ ఆ క్షణం!! వాళ్లకి ఎదురుపడే మనుషుల్ని కలవడం.. అక్కడికక్కడే బాండింగ్ పెంచుకోవడం.. వెళ్లేముందు అన్నీ వదిలేసి జాయ్‌ఫుల్‌గా బై చెప్పడం. ఇదేదో కాస్త చిత్రంగానే ఉంది అనుకోకండి.. ఎందుకంటే.. ఇప్పుడిదో కొత్తట్రెండ్. రానున్న రోజుల్లో నానోషిప్‌దే ట్రెండింగ్ అంటున్నది ఈతరం.

### ఎప్పటికప్పుడు కొత్త వెర్షన్‌లు..

ఈ రోజుల్లో డేటింగ్ ట్రెండ్ అనేది సాఫ్ట్‌వేర్‌లా తెగ అప్‌డేట్ అవుతున్నాయి. ఉన్నది అర్థమయ్యేలోపే నయా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వస్తుంది. మళ్లీ దానిపై ఫోకస్ చేయాలి. డేటింగ్‌లోనూ అదే వైఖరి కనిపిస్తున్నది. తీరం దాటేలోపు తుఫాను మార్చుకున్న దిశల కన్నా ఎక్కువగా మానవ సంబంధాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రిలేషన్‌షిప్స్.. రిచ్యువేషన్‌షిప్స్.. టెక్స్టేషన్‌షిప్స్.. ఇలా ఎన్నెన్నో వచ్చేస్తున్నాయ్. ఈ జోరులో నేటితరం నానోషిప్‌లో విహరిస్తున్నదని టిండర్స్ ఇయర్ ఇన్ స్వైప్-2024 నివేదిక తేల్చింది. ఇందుకోసం 8,000 మంది సింగిల్స్, అదే సంఖ్యలో డేటింగ్ చేస్తున్న వ్యక్తులను పలకరించారు సర్వేకారులు. ఫైనల్‌గా 'నానోషిప్" అనే కొత్త ధోరణి వెలుగులోకి వచ్చింది. ఏ పెళ్లిలోనో.. ప్రయాణంలోనో.. వీకెండ్ టూర్‌లోనో.. పబ్‌లోనో.. ఎదురయ్యే పరిచయాలు ఇలా పూసి, అలా పరిమళం పంచి, అంతలోనే వాడిపోతున్నాయని తేలింది. ఒక గంటో, పూటో, మహా అయితే ఒకట్రెండు రోజులు జంటగా గడిపే డేటింగ్ ఇది. ఈ నానోషిప్‌ను కొందరు 'పిదప కాలం పిదప బుద్ధులు' అని ఏవగించుకుంటున్నారు. అదే సమయంలో సింగిల్స్ మాత్రం ఊరట పొందుతున్నారట. వాళ్లలో ఉన్న ఒంటరితనాన్ని పోగొట్టుకునేందుకు నానోషిప్స్ పైనే ఎక్కువగా ఆధారపడుతున్నారట. ఈ ఇన్‌స్టాంట్ ఫీలింగ్స్ నుంచి ఎదురయ్యే సంతోషమైనా, బాధ అయినా.. జీవితంపట్ల వారిలో ఓ పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుతున్నాయని జెన్ జీ అభిప్రాయపడుతున్నది.

### ఇన్‌స్టాంట్ ఫీలింగ్...

మీరో సింగిల్.. పెళ్లికి వెళ్లారు. అక్కడంతా ఒకటే సందడి.. ఓ అమ్మాయి కనిపించింది. చూసీ చూడనట్టుగా ఒకసారి, ఐమూలగా చూస్తూ ఇంకోసారి, క్రీగంట చూస్తూ మరోసారి మిమ్మల్ని గమనిస్తే.. ఆ కాసేపు మీ ఫీలింగ్ ఎలా ఉంటుంది? మాట్లాడకపోయినా.. కళ్లు పలకరించుకుంటాయి. చిరునవ్వులు ఎక్స్ఛేంజ్ అవుతాయి. ఇంతలోనే ఆ పెళ్లితంతు ముగుస్తుంది. భోజనాలు అయిపోతాయి. ఎక్కడివాళ్లు అక్కడికివెళ్లిపోతారు. ఈ అమ్మాయి, ఆ అబ్బాయి కూడా బై అన్నట్టుగా చూపులు విసురుకొని ఎవరి దారిన వాళ్లు పోతారు. ఆ డేటింగ్ ఓవర్. ఇదే నేటి తరానికి క్షణాల్లో కిక్ పంచుతున్న 'నానోషిప్'గా మానసిక శాస్త్ర నిపుణుల విశ్లేషణ. ఇంకా సింపుల్ గా చెప్పాలంటే.. మీరు మెట్రోలో ప్రయాణిస్తున్నారు. డోర్ పక్కనే మీరు.. అటుగా విండోవైపు మరొకరు. చూపులు కలుస్తాయంతే.. ఆ కాసేపు కళ్లు కళ్లు ప్లస్, వాళ్లు వీళ్లు మైనస్ అయిపోతారు! ఈ తరహా రిలేషన్‌కూ ఓ పేరుంది తెలుసా? అదే 'ఐకాంటాక్ట్‌షిప్'. ఏదేమైనా నేటి సింగిల్స్.. సోల్‌మేట్స్‌ని వెతికే క్రమంలో ఇలా నానోషిప్స్ దాటుకొని వెళ్తున్నారు. మనిషి ఒంటరిగా ఉన్నప్పుడు 'క్రేవింగ్ కనెక్షన్స్' అవసరం అవుతాయి. అలాంటప్పుడు చిన్నచిన్న ఆనందాలు దొరికేది నానోషిప్స్‌లోనే! కానీ, ఈ నానో రిలేషన్స్ ఎదుటివారిని నొప్పించనంత వరకే బాగుంటాయి! 2025 డేటింగ్ ట్రెండ్స్ టిండర్ నివేదిక ప్రకారం.. వచ్చే ఏడాదిలో మరికొన్ని డేటింగ్ ట్రెండ్స్ జెన్-జీకి పరిచయం కానున్నాయట. అందులో లౌడ్ లుకింగ్ ఒకరకం. తమ అవసరాలను స్పష్టంగా చెప్పేసి.. జట్టుకట్టడం అన్నమాట. రెండోది కిస్-మెట్ (%ఖఆం౦-ఎవ్%). ఇందులో అనుకోకుండా పరిచయమైనా, జీవితకాలం కలిసి ఉండే నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తారట.



# ముల్లంగి తిని ఆకులను పడేస్తున్నారా ఇవి తెలిస్తే ఇకపై అలా చేయరు



ముల్లంగి పేరు చెబితేనే చాలా మంది ఆమడ దూరం పారిపోతారు. ఎందుకంటే ముల్లంగి రుచికి చాలా ఘాటుగా ఉంటుంది. వాసనగా కూడా ఉంటుంది. కను ముల్లంగిని తినేందుకు చాలా మంది ఇష్ట పడరు. అయితే ముల్లంగిని తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఇక ముల్లంగిని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని కూరలు, సలాడ్లు, పరాటాల తయారీకి ఉపయోగిస్తుంటారు. ముల్లంగితో చేసే వంటలు రుచిగానే ఉంటాయి. కానీ చాలా మంది దీన్ని తినరు. అయితే ముల్లంగి మాత్రమే కాకుండా దీని ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇప్పుడు చెప్పబోయే లాభాలు తెలిస్తే ఇకపై ఎప్పుడూ ముల్లంగి ఆకులను మీరు పడేయరు. ముల్లంగి ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

ముల్లంగి ఆకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, సి, కె ఉంటాయి. అలాగే క్యాల్షియం, ఐరన్, పొటాషియం వంటి మినరల్స్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. ముల్లంగి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల సుఖ విరేచనం అవుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముల్లంగి ఆకులు సహజసిద్ధమైన డిటాక్సిఫయర్లుగా పనిచేస్తాయి. అంటే శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తాయన్నమాట. ముఖ్యంగా లివర్, కిడ్నీల్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీంతో ఆయా అవయవాల పనితీరు మెరుగు పడుతుంది.


### శ్వాసకోశ సమస్యలకు..

ముల్లంగి ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముల్లంగి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం డ్యామేజ్ అవకుండా కాపాడుకోవచ్చు. అలాగే ముఖంలో కాంతి పెరుగుతుంది. ముల్లంగి ఆకుల్లో ఉండే విటమిన్ ఎ చర్మాన్ని రిపేర్ చేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది. ముల్లంగి ఆకుల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ముల్లంగి ఆకులు వరమనే చెప్పవచ్చు. ఈ ఆకులతో షుగర్ అదుపులో ఉంటుంది.

### వాపులు తగ్గుతాయి..

ముల్లంగి ఆకుల్లో శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి. చలికాలంలో వచ్చే నొప్పులకు చెక్ పెట్టవచ్చు. ముల్లంగి ఆకులను మనం అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటితో పరాటాలను తయారు చేసి తినవచ్చు. లేదా సూప్ తయారు చేసుకోవచ్చు. పప్పులోనూ ముల్లంగి ఆకులను పెట్టుకోవచ్చు. కూరగా చేసుకుని తినవచ్చు. ఎలా తిన్నా కూడా ముల్లంగి ఆకులతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## పతంజలి బిగ్ అప్‌డేట్..
## ఆ రోజే మొదటి త్రైమాసిక ఫలితాల విడుదల




పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ తన మొదటి త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చింది. మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. బాబా రామ్‌దేవ్ పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ 30 జూన్ 2025తో ముగిసిన త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. కంపెనీ తన మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న డైరెక్టర్ల బోర్డు సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను చర్చించి ఆమోదించడం జరుగుతుందని స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు కంపెనీ తెలిపింది.

### ఫలితాల తర్వాత ట్రేడింగ్ విండో క్లోజ్

ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. అంటే ఈ సమయంలో కంపెనీతో సంబంధం ఉన్న ఏ ఇన్‌సైడర్ షేర్లను కొనుగోలు చేయలేరు లేదా విక్రయించలేరు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనల ప్రకారం ఈ క్లోజింగ్ అమల్లో ఉండనుంది.

### వాటాదారులకు బోనస్ షేర్లు

పతంజలి ఫుడ్స్ తన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను ఇవ్వబోతోంది. 2:1 బోనస్ షేర్లను జారీ చేయాలనే ప్రతిపాదనను తమ బోర్డు ఆమోదించిందని కంపెనీ జూలై 17న ప్రకటించింది. కంపెనీలో 1శాతం వాటా ఉంటే, అదనంగా 2షేర్లు ఉచితంగా లభిస్తాయి. అయితే, బోనస్ షేర్లకు రికార్డు డేట్‌ను ఇంకా ప్రకటించబడలేదు.

### 4లో అదిరే లాభాలు

మార్చి త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ మంచి ఫలితాలను నమోదు చేసింది. కంపెనీ ఏకీకృత నికర లాభం గతేడాది ఇదే కాలంలో రూ. 206.3 కోట్లు ఉంటే ఈ సారి రూ. 358.5 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఆదాయం 17.8% పెరిగి రూ. 9,692.2 కోట్లకు చేరుకుంది. కంపెనీ కూడా అద్భుతంగా ఉంది. గతేడాది ఇదే సమయంలో రూ. 376.5 కోట్లు ఉండగా.. రూ. 37.1% పెరిగి రూ. 516.2 కోట్లకు చేరుకుంది. మెరుగైన వ్యయ నియంత్రణ, పెరుగుతున్న స్కేల్ కారణంగా, కంపెనీ నిర్వహణ మార్జిన్ కూడా 4.6% నుండి 5.3శాతానికి పెరిగింది.

## జియో యూజర్లకు గుడ్‌న్యూస్..
## రూ.51లకే 5% డేటా.. నెలరోజుల వ్యాలిడిటీ!




డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి. అలాగే..జియో తన కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తూనే ఉంది. దేశంలో మొట్టమొదటి టెలికాం నెట్‌వర్క్ ప్రొవైడర్‌గా జియో అటువంటి ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది కేవలం రూ. 51 చెల్లించడం ద్వారా వినియోగదారులకు అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. జియో 5% నెట్‌వర్క్ కవర్ ప్రాంతంలో నివసించే, 5% స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులకు ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. మీరు జియో కస్టమర్ అయితే అపరిమిత 5% డేటా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### జియో రూ.51 ప్లాన్ ప్రయోజనాలు

జియో అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. జియో రూ.51 ప్లాన్ వినియోగదారులకు డేటాను అందించడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ప్లాన్ 3%హై స్పీడ్ 4 డేటాతో పాటు అపరిమిత 5% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ చెల్లుబాటు ప్రత్యేకంగా 1.5% రోజువారీ డేటాతో కూడిన ప్లాన్‌కు వర్తిస్తుంది. ఇది 1 నెల వరకు చెల్లుతుంది. ఈ డేటా ప్లాన్‌ను ఈ కొనసాగుతున్న యాక్టివ్ ప్లాన్‌లతో కలపడం ద్వారా వినియోగదారులు అపరిమిత 5 డేటాను పొందవచ్చు. దీనితో పాటు జియో రూ.101, రూ.151 ప్లాన్‌ల సబ్‌స్క్రైబర్‌లకు అపరిమిత 5%+% డేటా కూడా అందించనుంది.

జియో రూ.101 ప్లాన్ 6% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ అన్ని రోజువారీ 1% డేటా ప్లాన్‌లకు చెల్లుతుంది. అదే సమయంలో రోజువారీ 1.5% డేటా ప్లాన్‌తో ఇది 2 నెలల చెల్లుబాటుతో చెల్లుతుంది. 4 హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత, ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో రూ.151 ప్లాన్ 9%+దీ% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ 2 నెలల చెల్లుబాటుతో రోజువారీ 1.5% డేటాతో కూడిన ప్లాన్‌తో చెల్లుతుంది. 4% హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో గత నెలలో రూ.198 ఖరీదు చేసే చౌకైన 5% ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. జియో రూ.198 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాలింగ్ అందిస్తుంది. ఈ ప్లాన్‌లో రోజువారీ 2 డేటా సౌకర్యం అందుబాటులో ఉంది. ఈ ప్లాన్ రోజుకు 100 ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ 14 రోజుల పాటు ఉంటుంది. ఈ ప్లాన్ అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి.

## సడెన్‌గా మీ అకౌంట్‌లో రూ.కోటి జమయితే ఏం
## చేయాలో తెలుసా..? లేదంటే చిక్కుల్లో పడతారు సుమా..




అకస్మాత్తుగా మీ ఖాతాలోకి కోట్ల రూపాయలు వస్తే.. మీరేం చేస్తారు. ఖర్చు చేస్తారా..? అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే. డిజిటల్ యుగంలో, ప్రతి లావాదేవీ ట్రాక్ చేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో డబ్బును వేరే అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. ఒక్కోసారి ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి. వాటిని చూసి మనమే ఆశ్చర్యపోతాం.. ఉన్నట్లుండి బ్యాంక్ అకౌంట్‌లో కోట్లు జమ అవుతాయి. ఎక్కడి నుంచి వచ్చాయో కూడా మనకు తెలియవు. ఇప్పటికే ఇటువంటి ఘటనలు చాలా సార్లు విని ఉండొచ్చు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఇటువంటి ఘటనే జరిగింది. గ్రేటర్ నోయిడాలోని దంకౌర్‌లో మరణించిన ఒక మహిళ ఖాతాలోకి కోట్ల రూపాయలు డిపాజిట్ అయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకవేళ మీకే ఇలా అకౌంట్‌లో ఉన్నట్టుండి కోట్ల డబ్బు డిపాజిట్ అయితే మీరు ఏం చేస్తారు. ఆ అకౌంట్ నుంచి డబ్బు ఖాళీ చేస్తారా..? ఒకవేళ మీరు అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే.. అలా చేయడం వల్ల మీరు చట్టపరమైన ఇబ్బందుల్లో పడవచ్చు.. చివరకు జైలుకు కడా వెళ్లాల్సి రావచ్చు. నేటి డిజిటల్ యుగంలో ప్రతి లావాదేవీ రికార్డ్ అయి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీ అకౌంట్‌లో పడ్డ అమౌంట్‌ను ఖర్చు చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. అందుకే అలా డబ్బు పడిన వెంటనే ఫిర్యాదు చేయాలి. మీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోని హెల్ప్ విభాగానికి వెళ్లి ఫిర్యాదు చేయండి. మీ ఫిర్యాదులో లావాదేవీ %×ణ%ని చేర్చడం మర్చిపోవద్దు. లేదా మీరు నేరుగా బ్యాంకుకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు.

**ఆర్బీఐ పోర్టల్‌లో ఫిర్యాదు ..**

అదే సమయంలో చట్టపరమైన చిక్కుల్లో పడొద్దని అనుకుంటే ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్ కి వెళ్లి "ఫిర్యాదును సమర్పించు"పై క్లిక్ చేసి కంప్లైంట్‌ను ఫైల్ చేయండి. ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత.. మీకు ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్ వస్తుంది. దానిని మిస్ చేయకుండా దగ్గర ఉంచుకోవాలి. భవిష్యత్తులో ఏదైన దర్యాప్తు జరిగినప్పుడు మీకు అది ఎంతో ఉపయోగపడుతుంది.

**పాస్‌వర్డ్‌లను మార్చండి**

కొన్ని సార్లు డబ్బు జమ చేసి అకౌంట్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భంలో సడెన్‌గా డబ్బు మీ అకౌంట్‌లో పడితే.. మీ అన్ని బ్యాంకింగ్ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ యొక్క పాస్‌వర్డ్‌లను మార్చండి. దీంతో పాటు టూ ఫ్యాక్టర్ సెక్యూరిటీ ఫీచర్‌ను ఆన్ చేయండి.లా చేయడం ద్వారా, మీ ఖాతాలలో దేనినైనా హ్యాక్ చేసే ప్రయత్నం జరిగితే.. అది విఫలమవుతుంది.

## మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు పట్టంగట్టిన భారతీయులు..
## రాఖీ సందర్భంగా 17 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా






రాఖీ పండగ వస్తుందంటే చాలు నెల రోజుల ముందు నుంచే మార్కెట్ లో సందడి మొదలవుతుంది. తోబుట్టువులు ఆనందంగా జరుపుకునే పండగ. ఈ సంవత్సరం రాఖీ పండుగ ఆగస్టు 9న జరుపుకోనున్నారు. ఇప్పటికే సోదరీమణులు రాఖీ కట్టేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఈ ఏడాది రాఖీ పండగ కేవలం సాంప్రదాయ పండుగగా మాత్రమే కాదు.. పెద్ద వ్యాపారాన్ని జరిపిన పండగగా నిలిచిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ వెల్లడించింది. సోదరులు , సోదరీమణులు ప్రేమతో జరుపుకునే అతిపెద్ద పండుగ రాఖీకి కేవలం ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ నుంచి గల్లీ వరకూ మార్కెట్లలో షాపింగ్ చేయడానికి జనం భారీగా తరలివస్తున్నారు. మన దేశంలో వ్యాపారుల సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ఈ పండుగకు సంబంధించి ఒక అంచనా వేసింది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా రాఖీ పండగ సందర్భంగా జరిగిన వ్యాపారం దాదాపు రూ.17,000 కోట్లు ఉంటుందని అంచనా వేసింది. దీనితో పాటు స్వీట్లు, పండ్లు, బహుమతుల కోసం దాదాపు రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని అంచనా. ఈసారి మార్కెట్లో లభించే రాఖీలు చాలా ప్రత్యేకంగా ఉన్నాయి. రాఖీలలో కూడా అనేక కొత్త డిజైన్లు, థీమ్‌లు కనిపిస్తున్నాయి.

### మార్కెట్లలో కనిపించే స్వావలంబన

ప్రత్యేకత ఏమిటంటే ఈసారి చైనాలో తయారు చేసిన రాఖీ లేదా పండుగ వస్తువులు మార్కెట్లో అస్సలు అందుబాటులో లేవు. ఈ సంవత్సరం రాఖీ పండుగ అన్నదమ్ముల, అక్కాచెల్లెల ప్రేమకు మాత్రమే కాదు, దేశభక్తి, స్వావలంబన భారతదేశం స్ఫూర్తిని కూడా కలిగి ఉంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా దేశ సైన్యం తన ధైర్యాన్ని ప్రదర్శించింది. క్విట్ ఇండియా ఉద్యమం కూడా ఆగస్టు 9న జరుపుకుంటారు. ఈ ఏడాది రాఖీ పండుగ కూడా అదే రోజున జరుపుకోనున్నారు. అందువల్ల ఈసారి రాఖీ పట్ల మార్కెట్లలో భిన్నమైన ఉత్సాహం, దేశభక్తి భావన కనిపిస్తుంది. ఈసారి రాఖీ దేశభక్తికి, సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా ఉంటుందని చాందినీ చౌక్ ఎంపీ, అఖిల భారత వర్తకుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. ముఖ్యంగా సైనికులకు అంకితం చేసిన రాఖీలకు డిమాండ్ కూడా బాగా పెరిగింది. ప్రతి నగరంలో సైనికులకు రాఖీ కట్టి వారిని సత్కరిస్తున్నారు.

### రాఖీలో కొత్త డిజైన్లు, థీమ్‌లు హిట్

ఈసారి మార్కెట్లో అనేక కొత్త , ప్రత్యేకమైన డిజైన్ల రాఖీలు కనిపిస్తున్నాయి. సాంప్రదాయ రాఖీలతో పాటు, వోకల్ ఫర్ లోకల్, డిజిటల్ రాఖీ, మోడీ రాఖీ, ఆత్మనిర్భర్ భారత్ రాఖీ, జై హింద్ రాఖీ, వందేమాతరం రాఖీ వంటి అనేక థీమ్ ఆధారిత రాఖీలు బాగా అమ్ముడవుతున్నాయి. దీనితో పాటు పర్యావరణం పట్ల అవగాహన కారణంగా పర్యావరణ అనుకూల రాఖీల పట్ల క్రేజ్ కూడా పెరిగింది. నేల, విత్తనాలు, ఖాదీ, వెదురు, పత్తి వంటి సహజ వస్తువులతో తయారు చేసిన రాఖీలను ప్రజలు ఇష్టపడుతున్నారని చెప్పారు.

### విభిన్న సంస్కృతులు, కళలకు సంబంధించిన రాఖీలు

ఈసారి దేశంలోని వివిధ సంస్కృతులు,యు కళలు కూడా రాఖీలలో చోటు సంపాదించాయి. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా రాఖీ, కోల్‌కతా నుంచి జనపనార రాఖీ, ముంబై నుంచి సిల్క్ రాఖీ, నాగ్‌పూర్ నుంచి ఖాదీ రాఖీ, జైపూర్ నుంచి సంగనేరి రాఖీ, పూణే నుంచి సీడ్ రాఖీ, జార?ండ్ నుంచి వెదురు రాఖీ, అస్సాం నుంచి టీ లీఫ్ రాఖీ, బీహార్ నుంచి మధుబని రాఖీలు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ రాఖీలు అందంగా కనిపించడమే కాదు స్థానిక మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలు, చేతివృత్తులవారికి కూడా సహాయపడతాయని ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. ఇది మహిళా సాధికారతకు, స్థానిక పరిశ్రమను ప్రోత్సహించడానికి మంచి మార్గంగా మారుతోందని చెప్పారు. ఇప్పుడు భారతీయ వినియోగదారులు గర్వంగా, ఆత్మగౌరవంతో పండుగలను జరుపుకోవడం ప్రారంభించారు. దేశ ప్రజలు మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ఇష్టపడుతున్నారు. నా దేశం ఇక్కడ తయారీ అయ్యే వస్తువులనే ఉపయోగించాలంటే భావన ప్రతి ఇంటికి చేరుకుంటోందని చెప్పారు.


## పెరుగుతున్న బంగారం ధర.. తులం ఎంత అంటే?











బంగారం కొనుగోలు చేయాలని ఎవరు అనుకోరు, మహిళలు ఎక్కువగా ఇష్టపడేది బంగారమే. అందుకే వీరు ఎక్కువగా గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ఏ చిన్న శుభకార్యం అయినా బంగారం తప్పనిసరి. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ మాసంలో పెళ్లీలు, శుభకార్యాలు చాలా ఉంటాయి. దీంతో చాలా మంది గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. కానీ గోల్డ్ కొనుగోలు చేసే వారికి ఇది షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే నేడు గోల్డ్ ధర స్వల్పంగా పెరిగింది.బంగారం కొనుగోలు చేయాలని ఎవరు అనుకోరు, మహిళలు ఎక్కువగా ఇష్టపడేది బంగారమే. అందుకే వీరు ఎక్కువగా గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ఏ చిన్న శుభకార్యం అయినా బంగారం తప్పనిసరి. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ మాసంలో పెళ్లీలు, శుభకార్యాలు చాలా ఉంటాయి. దీంతో చాలా మంది గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. కానీ గోల్డ్ కొనుగోలు చేసే వారికి ఇది షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే నేడు గోల్డ్ ధర స్వల్పంగా పెరిగింది.బంగారం ధరలు అనేవి రోజు రోజుకు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బ ం గా రం ఎ ే ముందుంటుంది. కానీ ప్రస్తుతం గోల్డ్ రేట్స్ అనేవి ఆకాశాన్నంటు తున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్షమార్క్ దాటిన విషయం తెలిసిందే. కాగా, నేడు శుక్ర వారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. ఆగస్టు 8, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,560 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.94,010గా ఉంది.ఆగస్టు 07, 2025 శు క్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,550గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.102,560గా ఉంది ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,560ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.94,010 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,27,000లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,560 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.94,010లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,560, 22 క్యారెట్ల ధర 94,010లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,27,000లుగా ఉంది.

## లోన్ పూర్తిగా కట్టేసినా.. మీ సిబిల్ స్కోర్ పెరగలేదా?
## అయితే ఇలా తప్పకుండా చేయండి!
















రుణం పూర్తిగా చెల్లించినా, క్రెడిట్ స్కోర్‌లో వెంటనే మార్పు కనిపించకపోవచ్చు. రుణదాతల నుండి క్రెడిట్ బ్యూరోలకు సమాచారం నవీకరణకు సమయం పడుతుంది. లోన్ క్లోజర్ డాక్యుమెంట్లు, నో-డ్యూస్ సర్టిఫికేట్ పొందండి. క్రెడిట్ స్కోర్ అప్డేట్ కాకపోతే, క్రెడిట్ బ్యూరో వెబ్‌సైట్ ద్వారా వివాద పరిష్కారాన్ని అన్వేషించండి

రుణం చెల్లించడం అనేది తీసుకున్నవారి బాధ్యత. దాంతో పాటు ఒక ముఖ్యమైన ఆర్థిక మైలురాయి. ఇది మీ రుణ భారాన్ని తగ్గించడమే కాకుండా మీ క్రెడిట్ స్కోర్‌ను కూడా పెంచుతుంది. కానీ రుణం ముగిసిన తర్వాత కూడా మీ క్రెడిట్ స్కోర్ అప్డేట్ అవ్వకుంటే ఏమి చేయాలి? ఇప్పుడు తెలుసుకుందాం..

1 / 5

మీ ఆర్థిక ఆరోగ్యాన్ని నిర్ణయించడంలో మీ క్రెడిట్ స్కోరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు కొత్త లోన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నా లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నా, మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి రుణదాతలు తరచుగా మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తారు. మంచి స్కోరు మీరు డిఫాల్ట్ లేకుండా రుణాన్ని తిరిగి చెల్లించగలరనే హామీని ఇస్తుంది.

2 / 5

రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా క్రెడిట్ స్కోరు వెంటనే మార్పును ప్రతిబింబించకపోవచ్చు. ఎందుకంటే రుణదాతలు నవీకరించబడిన సమాచారాన్ని క్రెడిట్ బ్యూరోలకు నివేదించడానికి 30 నుండి 60 రోజులు పట్టవచ్చు - అందుకే రుణ స్థితి ఇప్పటికీ యాక్టివ్‌గా కనిపించవచ్చు. దీనికి కొన్ని కారణాలు ఉండవచ్చు, వాటిలో రుణదాత వారి వైపు స్థితిని నవీకరించకపోవడం, క్రెడిట్ బ్యూరో ప్రాసెసింగ్ సమయం, ఆలస్యమైన రిపోర్టింగ్ ప్రక్రియ, సరిపోలని సమాచారం లేదా డేటాను సమర్పించడంలో సాంకేతిక లోపం ఉన్నాయి.

3 / 5

ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి మీ రుణదాతను సంప్రదించి లోన్ క్లోజర్ డాక్యుమెంట్ల కోసం అడగండి. నో-డ్యూస్ సర్టిఫికేట్ లేదా లోన్ క్లోజర్ లెటర్ వంటి ముఖ్యమైన పత్రాలను మీరు పొందారని నిర్ధారించుకోండి. దానిలో మీ చివరి %జువీ×% తేదీ కూడా పేర్కొనబడాలి. మీ రుణదాత క్లోజర్‌ను నిర్ధారించినప్పటికీ మీ నివేదిక మారకపోతే, మీరు క్రెడిట్ బ్యూరో అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి, వివాద పరిష్కార పోర్టల్‌ను ఎంచుకుని, ఇంకా యాక్టివ్‌గా కనిపిస్తున్న లోన్ వంటి సమస్యను రుజువుతో ఎంచుకోవాలి.

4 / 5

ఈ సమస్య 7 నుండి 21 పని దినాలలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మీరు ఒక వివాదాన్ని లేవనెత్తిన తర్వాత, మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. క్రెడిట్ స్కోర్ లేదా %జ×దీ×ూ% స్కోర్ అనేది మీ క్రెడిట్ అర్హతను సూచించే మూడు అంకెల సంఖ్య. ఈ స్కోర్ మీ క్రెడిట్ చరిత్రపై ఆధారపడి ఉంటుంది, రుణ చెల్లింపులు, క్రెడిట్ కార్డ్ వినియోగం లేదా బిల్లుల చెల్లింపుతో సహా. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుండి 900 వరకు ఉంటాయి. స్కోరు ఎంత ఎక్కువగా ఉంటే, రుణాలకు ఆమోదం పొందే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి.

## అసలు మునగాకులను ఎలా తినాలి..?

# వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### మునగాకుల పొడి..

మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

### మునగాకులు..

మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

### లాభాలు..

మునగాకుల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మునగాకుల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. ఈ ఆకుల్లోని మెగ్నిషియం కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గిపోతాయి. రాత్రి పూట పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. మునగాకుల్లో క్వర్సెటిన్, క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఇకిగాయ్ తో శతమానం భవతి



నిండు నూరేండ్ల మనిషి జీవితకాలం తగ్గుతూ వస్తున్నది. మన దేశంలో మనిషి సగటు ఆయుష్షు 67.7 సంవత్సరాలే! అదే జపాన్‌లో అయితే ఇది 85 వసంతాలు! అంతేకాదు, అక్కడ వందేండ్ల జీవితం అనుభవిస్తున్న వాళ్ల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. దీనికి కారణం, జపనీయులు ఆచరించే 'ఇకిగాయ్' జీవన విధానమే అని చెబుతున్నారు. ఈ జీవనశైలిని ఆచరిస్తే.. ఆయురారోగ్యాలు పెరుగుతాయని శాస్త్రవేత్తల ఉవాచ.

### ఇంతకీ ఏంటీ ఇకిగాయ్?

ఇకిగాయ్ అంటే ఎప్పుడూ ఏదో ఒక వ్యాపకంలో ఉండటమే! జీవించడానికి ఒక కారణాన్ని వెతుక్కోవడం, అలాగే జీవితానికి ఒక అర్థాన్ని, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవడం. నవ్వుతూ ఉండటం, నచ్చినవారితో ఉండటం కూడా ఇకిగాయ్‌లో భాగమే. అప్పుడు ప్రతీ మనిషి తాను చేస్తున్న పనిని ఆస్వాదిస్తూ ఆనందంగా ఉంటాడు. దానివల్ల జీవితంలో అసంతృప్తి దూరమై సంతోషంగా జీవించగలుగుతాడు.

02

**అన్వేషణ**

**ఎవరి ఇకిగాయ్‌ని వారే అన్వేషించుకోవాలి. వారివారి ఇష్టాలకు అనుగుణంగా దీన్ని ఎంచుకోవాలన్నమాట.**

**మీరు దేన్ని ప్రేమిస్తున్నారు?**

**మీరు ఎందులో నిష్ణాతులు?**

**మీరు నచ్చిన దానికోసం ఏం ఇవ్వగలరు?**

**ప్రపంచానికి మీ నుంచి ఏం కావాలి?**

**ఇలా మీకు మీరు అనుకొని.. ఇకిగాయ్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.**

01

**ప్రయోజనాలుజి**

**సొంతంగా వర్క్ లైఫ్‌స్టయిల్‌ను రూపొందించుకోవచ్చు.**

**పని చేసే చోట సత్సంబంధాలు ఏర్పడతాయి.**

**వర్క్-లైఫ్ రెండూ సంతృప్తికరంగా సాగుతాయి.**

**కెరీర్ కోసం కన్న కలలను త్వరగా నిజం చేసుకోవచ్చు.**

**పనిని ఇష్టంగా, ఆనందంగా చేస్తారు.**

**వెతుకులాటలో వెతలా?!**

ఎవరి జీవితానికి వారే తమ ఇకిగాయ్‌ను వెతుక్కోవాలి. అయితే మొదట్లో అది కష్టంగా అనిపిస్తుండొచ్చు. ఉదాహరణకు అప్పటికే జీవితంలో బిజీగా ఉంటే, కొత్త ఇకిగాయ్‌ను అలవాటు చేసుకోవడం కష్టంగా ఉంటుంది. అలాంటప్పుడు చిన్నచిన్న బ్రేక్స్‌తో మొదలుపెట్టాలి. అంటే ఆఫీసులో ఉన్నప్పుడు లంచ్ బ్రేక్, టీ బ్రేక్ సమయాల్లో వ్యాపకాన్ని మొదలుపెట్టొచ్చు. తర్వాత సమయం పెంచుకుంటూ, ఆపైన దాన్నే ప్రవృత్తిగానో, వృత్తిగానో మార్చుకోవచ్చు.

### ఎలా మొదలుపెట్టడం?

మొదట నచ్చిన వ్యాపకాన్ని ఎంచుకున్నారు సరే. మరి దాన్ని ఎలా మొదలుపెట్టాలనే మీమాంసలో ఉన్నారా? అయితే ఈ చిట్కాలు పాటించొచ్చు. కొత్త కార్యకలాపాలు ప్రారంభించినప్పుడు రకరకాల సందేహాలు రావడం సహజం. వాటిని అర్థం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. అంతేకాని 'నా వల్ల కాద'ని ప్రయోగాలు ఆపొద్దు.

**ఇతరుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవచ్చు.**

**ఏది ఎక్కువ ఉత్సాహాన్ని అందిస్తే, దానిపైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాలి.**

**ఇది చేస్తూనే, వేరే ప్రాజెక్ట్స్ చేయడం ఆర్థికంగా తోడ్పడుతుంది.**

**ఆసక్తిని చంపుకోకుండా కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందడుగు వేయాలి.**

**ఆనందమే అల్టిమేట్ గోల్..**

ఇకిగాయ్ జీవన విధానాన్ని అలవర్చుకుంటే జీవితంలో ఆనందం మాత్రమే ఉంటుంది. కారణం నచ్చిన పని చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తినడం, ప్రకృతితో మమేకమవ్వడం, ఎప్పుడూ మనస్ఫూర్తిగా నవ్వడం, ప్రతి క్షణాన్ని ఆస్వాదించడం, నచ్చిన వాళ్లతో సమయం గడపడం, సమస్యలకు బెదరకుండా అర్థం చేసుకోవడం వంటివన్నీ ఇకిగాయ్ నేర్పిస్తుంది. అందువల్ల మనిషి సంతోషంగా ఉంటాడు. ఫలితంగా ఆరోగ్యం మెరుగవుతుంది. ఆయుర్దాయం వృద్ధి చెందుతుంది.

# కళకు పెట్టిన..కోటగోడ



తెలంగాణ, దక్కన్ కళారంగానికి విశేష సేవలు అందించిన జగదీశ్ మిట్టల్ జనవరి 7న తన వందో ఏట హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌కు చెందిన ఆయన 1925, సెప్టెంబర్ 16న ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో జన్మించారు. 1950లలో హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డారు. పదో ఏట ప్రారంభమైన కళారూపాల సేకరణ దాదాపు 9 దశాబ్దాలపాటు అంటే ఆయన తుదిశ్వాస విడిచే వరకు కొనసాగింది. తెలంగాణ కళారూపాలకు ఆయన అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిపెట్టారు. రాయల్ కోర్ట్ పెయింటింగ్‌లు, స్కెచ్‌లు మొదలుకొని తెలంగాణ స్క్రోల్ పెయింటింగ్ (కుల పురాణాల చిత్ర పటాలు), చేర్యాల నకాషా చిత్రాలు, బిద్రీ కళాఖండాలు, కరీంనగర్ ఫిలిగ్రీ, చేనేత డిజైన్స్‌తో పాటు బహమనీ, కుతుబ్ షాహీ, అసఫ్‌జాహీ కాలపు పెయింటింగ్‌లు, ఇత్తడి, రాగి, కంచు, వెండి, బంగారు, కళాఖండాలు, చారిత్రక ప్రాధాన్యం గల వస్తువులను దాదాపు 3 వేల వరకు సేకరించి మ్యూజియం ఏర్పాటుచేశారు. కళారంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1990లో 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. మిట్టల్ 1960, 70లలో చేర్యాల కళాకారులను గుర్తించి ప్రోత్సహించారు. ఇక్కడి చేనేత కళాకారుల డిజైన్, పెంబర్తి కళలను గుర్తించి ప్రచారం చేశారు. స్క్రోల్ పెయింటింగ్స్ గొప్పతనాన్ని, ప్రాముఖ్యాన్ని వివరిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ లో అనే ప్రామాణిక గ్రంథాన్ని రాసి ప్రచురించారు. 'దక్కన్ పెయిటింగ్'తో పాటు పలు ఇతర పుస్తకాలు రాశారు. 1954లో 'భారతీయ కసిదా' అనే పుస్తకాన్ని సహ రచయితగా చేశారు. జగదీశ్ మిట్టల్ సేకరణలో చేరియాల్ స్క్రోల్ పెయింటింగ్ గురించి గొప్పగా చెప్తారు. మూడడుగుల వెడల్పు, 30 అడుగుల పొడవైన స్క్రోల్ పెయింటింగ్ అయిన ఇది 1625 నాటిది. దీనిపై మార్కండేయ ముని, భావన రుషి చిత్రాలు నకాషీలుగా చెక్కి ఉన్నాయి. దీనిని ఆయన కునపులి వారి వద్ద కేవలం రూ. 500కు కొనుగోలు చేశారు. దీని వెనక కూడా ఓ కథ ఉన్నది. ఈ పాతబడిన స్క్రోల్ పెయింటింగ్‌ను వారు జల విసర్జన చేయాలని అనుకుంటున్న వేళ వారికి రూ. 500 ఇచ్చి మిట్టల్ దానిని కొనుగోలు చేశారు. ఇప్పుడు దీని ఖరీదు కోట్లలో ఉంటుంది. అలాగే, ప్రముఖ పహాడీ చిత్రకారుల్లో ఒకరైన నైన్సుఖ్ నుంచి ఆరు పెయిటింగ్‌లను కొనుగోలు చేశారు. మిట్టల్ తన భార్య కమలతో కలిసి దేశంలోని వివిధ పత్రికలు, మ్యాగజైన్లకు భారతీయ కళలోని వివిధ అంశాలపై ఎన్నో వ్యాసాలు రాశారు. భారతీయ కళ, వారసత్వ పరిరక్షణ, ప్రోత్సాహానికి వీరు చేసిన కృషి అమోఘం. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ వ్యవస్థాపక సభ్యుడైన మిట్టల్ దేశంలోని పలు మ్యూజియంలు, వర్సిటీలు, న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియంలో భారతీయ కళలు, పెయిటింగ్‌లు, హస్తకళలు, జానపద కళారూపాలపై ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. లండన్, లాస్ ఏంజెలెస్, చికాగో తదితర నగరాల్లో కళపై ఉపన్యాసాలు ఇచ్చారు. అగర్వాల్ సమాజ్ కళారత్న పురస్కారం, సనాతనధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారం, యుధ్వీర్ అవార్డు, ఏపీ ప్రభుత్వం నుంచి 2006లో జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు. అలాగే, ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్స్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాచ్) వ్యవస్థాపక సభ్యుడిగా, తంజావూరులోని సౌత్‌జోన్ కల్చరల్ సెంటర్ పాలక మండలి సభ్యుడిగానూ పనిచేశారు. మిట్టల్ మ్యూజియంలో 50 శాతం వరకు మినియేచర్ పెయింటింగ్స్, డ్రాయింగ్‌లు ఉన్నాయి. మ్యానుస్క్రిప్ట్‌లు, ఇస్లామిక్ కాలిగ్రఫీ, జానపద, సంప్రదాయ కంచు విగ్రహాలు, బొమ్మలు, టెర్రకోట వస్తువులు, దారు శిల్పాలు. దంతపు బొమ్మలు, గాజు వస్తువులు వంటి కళాత్మక చిత్రాలు ఉన్నాయి. అలాగే, క్రీ.పూ. ఒకటో శతాబ్ది నాటి ప్రాచీన కళారూపాలు మొదలుకొని మొఘల్, దక్కన్ పెయింటింగ్స్ వరకు ఉన్నాయి. 2015లో న్యూయార్క్‌లోని మెట్రో పాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ సుల్తాన్స్ ఆఫ్ డెక్కన్ ఇండియా, 1500-1700 వెల్త్ అండ్ ఫాంటసీ పేరుతో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో మిట్టల్ కళాఖండాలు ప్రదర్శించారు. మిట్టల్-కమల దంపతులు భారత్‌కే కాదు, ప్రపంచం నలుమూలల ఉన్న ప్రముఖ ఆర్ట్ కలెక్టర్లు, చరిత్ర పరిశోధకులకు సుపరిచితమే. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ సతీమణి జాక్వెలిన్ కెన్నడీ, ప్రముఖ చరిత్రకారుడు డాల్రింపుల్ వంటి వారు హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని మిట్టల్ ఇంటిని సందర్శించారు. మిట్టల్ దంపతులు వుడ్ కట్, ఎంబ్రాయిడరీలో కూడా కృషిచేశారు. కనుమరుగవుతున్న బాతిక్ కళకు సహకారమందించారు. వీరి చిత్రాలు సాలార్జంగ్ మ్యూజియం హైదరాబాద్, వారణాసిలోని భరత్ కళాభవన్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్‌తో సహా వివిధ మ్యూజియంలలో కనిపిస్తాయి. కళల పట్ల ఉన్న ప్రేమతో మిట్టల్ తన ఇంటినే మ్యూజియంగా మార్చేశారు. ప్రస్తుతం దీనిని ఆయన మనుమడు, మనుమరాలు చూసుకుంటున్నారు. ఇతర మ్యూజియంల మాదిరిగా కాకుండా, దీన్ని సందర్శించడానికి ప్రత్యేక పద్ధతి ఉన్నది. ముందే అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. సందర్శకులకు వారి సేకరణ మొత్తం చూపరు. నిర్ణీత రోజున వారికి ఆసక్తిగల వాటినే అందుబాటులో ఉంచుతారు. ప్రతి కళాఖండానికి మిట్టల్ వ్యాఖ్యానం ఉంటుంది. వాటిలో ప్రతి ఒక్క కళాఖండానికి ఒక కథ ఉంటుంది. ఇండియన్ పెయింటింగ్, టెక్స్‌టైల్స్ స్టడీస్ అంశంపై 2025 జనవరి 9 నుంచి 11 వరకు 3 రోజుల అంతర్జాతీయ సెమినార్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తూనే మిట్టల్ మరణించారు. అంతకు 13 ఏండ్ల ముందే ఆయన భార్య కమల మృతి చెందారు. తెలంగాణ, దక్కన్ కళలు, సంస్కృతి, వారసత్వాన్ని రక్షించడానికి, ప్రోత్సహించడానికి జగదీశ్ మిట్టల్ చేసిన కృషి అనన్య సామాన్యం. మిట్టల్-కమల దంపతులు భారత్‌కే కాదు, ప్రపంచం నలుమూలల ఉన్న ప్రముఖ ఆర్ట్ కలెక్టర్లు, చరిత్ర పరిశోధకులకు సుపరిచితమే. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ సతీమణి జాక్వెలిన్ కెన్నడీ, ప్రముఖ చరిత్రకారుడు డాల్రింపుల్ వంటి వారు హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని మిట్టల్ ఇంటిని సందర్శించారు.

# వినోద రంగంలో వినూత్న మార్పులు





సరళీకృత ఆర్థిక విధానాల ఆలంబనతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం సమాచార, వినోద రంగాల రూపురేఖలను నిత్యనూతనంగా మార్చి వేస్తోంది. ఒకప్పుడు టెలివిజన్ అంటే సంపన్నులకు ఒక ప్రతిష్ఠా చిహ్నం. అందులోనూ రంగుల టీవీ మరీ కొద్దిమందికి మాత్రమే పరిమితం. 1982లో ఢిల్లీలో ఆసియా క్రీడోత్సవాలు మొదలయ్యే వరకు భారతదేశంలో రంగుల టీవీ అనేది అత్యధికులకు తెలియదు. ఆసియాడ్ క్రీడోత్సవాలు దుబారా ఖర్చు అని జనతా ప్రభుత్వం వాటి నిర్వహణ నుంచి తప్పుకోవాలని యోచిస్తున్న సమయంలోఇందిరా గాంధీ మళ్ళీ అధికారంలోకి వచ్చారు. దేశప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి ఆసియాడ్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆమె నిర్ణయించారు. ఇందిరా గాంధీ ఆసక్తిని ఎక్కడో దుబాయిలో ఉంటున్న మనూ (మనోహార్) ఛాబరియా అనే ప్రవాస భారతీయుడు గమనించి భారత్‌లో విదేశీ టీవీ సెట్ల బహుమతి పథకానికి శ్రీకారం చుట్టాడు. ప్రవాస భారతీయులు స్వదేశంలో ఎవరికైనా ఒక కలర్ టివి సెట్‌ను రాయితీతో కూడిన 190 శాతం కస్టమ్స్ సుంకం చెల్లించి బహుమతిగా ఇవ్వవచ్చనే ఇందిరా గాంధీ ప్రభుత్వ నిర్ణయం వెనుక మనూఛాబరియా ప్రేరణ, ప్రోత్సాహం ఉంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో సుప్రసిద్ధ జపనీస్ సంస్థ సోనీకి దుబాయిలో విక్రేతగా ఉన్న జంబో ఎలక్ట్రానిక్స్ యాజమాని మనూ ఛాబరియా. దుబాయితో పాటు మొత్తం గల్ఫ్ దేశాల నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళే ప్రతి భారతీయుడి వెంట ఒక టీవీ సెట్ పంపించిన వ్యాపారశ్రేష్ఠుడు మనూ ఛాబరియా. అంతేకాకుండా ఒక్క దుబాయి నుంచే ఏడు ప్రత్యేక కార్గో విమానాల ద్వారా కలర్ టెలివిజన్లను భారతదేశానికి పంపించగా వాటికి కస్టమ్స్ సుంకం చెల్లించడానికి జనాలు ఉదయం నుంచి రాత్రి వరకు క్యూలో నిలబడేవారు! చెన్నై, ముంబైలలో క్యూల వద్ద తొక్కిసలాట జరిగి పోలీసు లాఠీ చార్జి వరకు పరిస్థితి చేయిదాటిపోయిన సందర్భాలూ ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని ప్రభుత్వం అంచనా వేసిన సందర్భం అది.

నలుపు, తెలుపు సాంకేతికత మాత్రమే తెలిసిన దూరదర్శన్, రంగుల సాంకేతికతల్లో శిక్షణ పొందడానికై తమ సిబ్బందిని విదేశాలకు పంపించింది. రంగుల టీవీలో ఆసియాడ్ క్రీడోత్సవాలను వీక్షించడం ఒక అద్భుతం. ఆ తరం వారికి ఒక అవిస్మరణీయమైన అనుభవం.పరుగుల రాణి పి.టి. ఉషాను,నాటి ప్రధాని ఇందిరా గాంధీనిరంగులలో చూడడం భారత ప్రజలకు అదేతొలిసారి. ఆసియాడ్ ప్రత్యక్ష ప్రసారం తర్వాత, హిందీ సీరియల్ హమ్ లోగ్ భారతదేశంలో ప్రథమ రంగుల ప్రసారం కాగా ఆ తర్వాత వచ్చిన రామానంద్ సాగర్ 'రామాయణ్' ఒక చరిత్రను సృష్టించి పరోక్షంగా బిజెపి బలం పుంజుకోవడానికి దోహదం చేసింది. గల్ఫ్ దేశాల నుంచి ఏరికోరి మరీ తీసుకువచ్చే కలర్ టీవీ సెట్లే ప్రధాన దిక్కుగా ఉన్న కాలం నుంచి థియేటర్‌కు వెళ్ళకుండానే చేతిలోని మొబైల్ ఫోన్‌పై సినిమాలు వీక్షించే నేటికాలం వరకు వినోద రంగంలోఅనేకానేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఓటీటీ విధానానికి దేశ వ్యాప్తంగా హిందీ కంటే తెలుగు, తమిళభాషా సినిమాలకు ఆదరణ అధికంగా ఉంది. వకీల్ సాబ్, జై భీం, తాజాగా పుష్ప సినిమాలే ఇందుకు నిండు నిదర్శనాలు. ఇప్పుడు దేశంలో ఉన్న స్మార్ట్ టీవీసెట్లలో యూ ట్యూబ్ వీక్షణ సదుపాయం ఉండటమే కాకుండా టీవీ ఉత్పాదక సంస్థలే కొన్ని చానళ్ళను ప్రమోట్ చేస్తున్నాయి. వీటిలో అత్యధికం చైనాకు చెందినవి కావడం ఇక్కడ గమనార్హం. పది బిలియన్ డాలర్ల భారతీయ వినోద టీవీ మార్కెట్‌పై సోనీ టీవీ ఉత్పాదక సంస్థకు అనుబంధంగా ఉన్న సోని ఎంటర్‌టైన్‌మెంట్, జీటీవీ రెండు కలిసి రానున్న కాలంలో ఒక నూతన ఒరవడి సృష్టించనున్నాయి. ఒక్క వార్తలే కాదు, ఏ రకమైన వినోదం ప్రజలకు అందించాలి, ప్రజలు ఏది చూసి నవ్వాలి, ఏడ్వాలి అనేది కూడ ప్రజలకు సంబంధం లేకుండా జరుగనుంది. ఇప్పుడు దేశంలోని వార్తాప్రసార రంగంలో ఉన్న సంకుచిత ధోరణి ముమ్ముందు వినోద రంగానికి కూడ వ్యాపించనుంది. రంగుల టీవీని ఒక్క వినోద రంగానికే కాకుండా అధికార పీఠం పదిలపర్చుకోవడానికి ఏ విధంగా మలుచుకోవాలో పాలకవర్గాలపెద్దలు ఇప్పటికే చేసి చూపించారు. ఇక ముందు కూడ సామాజిక మాధ్యమాల ఆసరాతో వారు అదే వ్యూహాన్ని అనుసరిస్తారనడంలో సందేహం లేదు.

# కోపైలట్.. చూసుకుంటుంది!

ఫోన్‌లో యాప్‌లే కాదు.. వెబ్ విహారానికి వాడే బ్రౌజర్లు కూడా ఏఐ సపోర్ట్‌తో ముందుకొస్తున్నాయి. బ్రౌజింగ్‌లోనూ వినూత్నమైన ఫీచర్స్ పరిచయం అవుతున్నాయి. మైక్రోసాఫ్ట్ 'కోపైలట్' ఇలాంటి ఫీచరే! మనం బ్రౌజర్ వాడుతున్నప్పుడు చాలా ట్యాబ్‌లు ఓపెన్ చేస్తుంటాం. వాటిని పదే పదే యాక్సెస్ చేయడం విసుగు తెప్పిస్తుంది. 'కోపైలట్' మోడ్ ఎంపిక చేసుకుంటే బ్రౌజింగ్ ఎక్స్‌పీరియన్స్ పూర్తిగా మారిపోతుంది. కోపైలట్ చాట్‌బాట్‌ను ఉపయోగించి ఓపెన్ చేసిన అన్ని ట్యాబ్స్‌ను సులభంగా మేనేజ్ చేయొచ్చు. అన్ని ట్యాబ్‌లను ఎక్స్‌ప్లోర్ చేస్తూ.. రెస్టారెంట్ బుకింగ్‌లు, ప్రొడక్ట్ కంపారిజన్‌లు, కంటెంట్‌ను సమ్మరైజ్ చేయడం.. లాంటి పనులు క్షణంలో చక్కబెట్టొచ్చు. వేర్వేరు ట్యాబ్‌లలో ఓపెన్ చేసిన హోటల్ లిస్టింగ్‌లను పోల్చవచ్చు. ఈ-షాపింగ్‌లో ఉత్తమ ప్రొడక్ట్‌ను ఎంచుకోవడానికి సాయం తీసుకోవచ్చు. వీటన్నిటికీ మీరు ట్యాబ్‌లను మార్చాల్సిన అవసరం లేదు. ఒకే క్లిక్‌తో అన్ని పనులూ జరిగిపోతాయి. అంతేకాదు.. వాయిస్ కమాండ్స్‌తో బ్రౌజర్‌ని ఆపరేట్ చేయొచ్చు. దీంతో బ్రౌజర్‌తో ఇంటరాక్ట్ అవ్వడం చాలా సులభం అవుతుంది. ఈ ఏఐ అసిస్టెంట్ యూజర్లకు సందర్భోచితంగా సాయం చేస్తుందన్నమాట. కోపైలట్ గురించి ఎడ్జ్ ప్రొడక్ట్ వైస్ ప్రెసిడెంట్ సీన్ లిండర్‌సే మాట్లాడుతూ.. 'భవిష్యత్తులో ఈ మోడ్ యూజర్ల వర్క్‌ఫ్లోకు అనుగుణంగా టాపిక్-బేస్డ్ జర్నీని రూపొందించడానికి సహాయపడుతుంది. యూజర్ పర్మిషన్‌తో, బ్రౌజర్ హిస్టరీ, క్రెడెన్షియల్స్‌ను కూడా యాక్సెస్ చేసే సామర్థ్యాన్ని కోపైలట్ మోడ్‌కు ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ ప్లాన్ చేస్తున్నద'ని చెప్పుకొచ్చారు. సింపుల్‌గా చెప్పాలంటే.. కోపైలట్ మోడ్ రాకతో బ్రౌజింగ్ మరింత సులభంగా, వ్యక్తిగతంగా మారుతుందన్నమాట! అయితే, ఏఐ అందించే సమాచారంలో కొన్నిసార్లు తప్పులు ఉండవచ్చు. కాబట్టి, ఏదైనా చర్య తీసుకునే ముందు, వాస్తవాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవడం ముఖ్యమని మైక్రోసాఫ్ట్ హెచ్చరిక చేయడం గమనార్హం.



# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

# యూజర్లకు బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్ ఈ ప్లాన్స్ వ్యాలిడిటీని పెంచిన ప్రభుత్వ టెలికాం సంస్థ




ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది. ఇది వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరం చేకూరనున్నది. ఈ ఆఫర్‌ను కంపెనీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. మార్చి నెలలో యూజర్ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను తీసుకురావాలని బీఎస్ఎన్ఎల్ యోచిస్తున్నది. పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించనున్నది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ సరసమైన రీచార్జ్ ప్లాన్ ద్వారా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి సవాల్ విసురుతున్నది.

**హోలీ ధమాకా ఆఫర్..**

బీఎస్ఎన్ఎల్ హోలీ సందర్భంగా యూజర్లకు రీచార్జ్ ప్లాన్స్ వాలిడిటీని పెంచింది. బీఎస్ఎన్ఎల్ రూ.2399 ప్రీపెయిడ్ ప్లాన్‌కు 30 రోజుల అదనంగా వ్యాలిడిటీని పెంచింది. గతంలో ఈ ప్లాన్ చెల్లుబాటు 395 రోజులు ఉండగా.. ప్రస్తుతం 425 రోజులకు పెంచింది. ఈ ప్లాన్‌లో భారత్ అంతటా అపరిమిత కాలింగ్ సౌకర్యం అందించనున్నది. అలాగే, ఢిల్లీ, ముంబయిలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో కూడా ఉచిత కాలింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతిరోజూ 2జీబీ హై స్పీడ్ డేటా, వంద ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో మొత్తం 850 జీబీ డేటా అందుతుంది. దాంతో పాటు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ బీటీవీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో కొన్ని ఓటీటీ యాప్‌ల యాక్సెస్ సైతం లభించనున్నది. బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్లను అందించడమే కాకుండా దాని నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. 2025 ప్రథమార్థంలో భారతదేశం అంతటా ఒక లక్ష కొత్త 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. గత సంవత్సరం బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 65వేల కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. మిగతా టవర్లు రాబోయే నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దాంతో వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీని అందించనున్నాయి. బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త ప్లాన్స్, నెట్‌వర్క్ విస్తరణ ప్రస్తుత కస్టమర్లకు ప్రయోజనకరంగా ఉండడంతో పోటీ యుగంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు పెద్ద ఇబ్బందికరంగా మారాయి. ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ సేవలను మెరుగుపరిచేందుకు వినియోగదారులకు తక్కువ ధరకే.. అధిక నాణ్యత గల టెలికాం సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొంది.

# సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ

**ఫిబ్రవరిలో 26వేల కోట్లకే పరిమితం..**




ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకుముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యాప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు, రూ.3,063 కోట్లుగా ఉన్నాయి. ఇక సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)లోకి గత నెల వచ్చిన పెట్టుబడుల విలువ రూ.25,999 కోట్లుగా ఉన్నది. అయితే ఇది మూడు నెలల కనిష్ఠం. జనవరిలో రూ.26,400 కోట్లు, డిసెంబర్‌లో రూ.26,459 కోట్లుగా ఉన్నాయి. కాగా, థీమ్యాటిక్ ఫండ్స్‌లోకి రూ.5,711 కోట్లు, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.5,104 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీలు కాకుండా గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లోకి ఫిబ్రవరిలో రూ.1,980 కోట్ల పెట్టుబడులు రాగా, జనవరిలో ఇవి రూ.3,751 కోట్లుగా ఉండటం గమనార్హం. డెట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి మాత్రం ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు తరలిపోయాయి.

# కోరమాండల్ చేతికి ఎన్‌ఏసీఎల్

Coromandel

ప్రముఖ ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్.. హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను హస్తగతం చేసుకోబోతున్నది. రూ.820 కోట్లతో 53 శాతం వాటాను కొనుగోలు చేసిన సంస్థ..మరో 26 శాతం అదనపు వాటాను ఒపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. 53.13 శాతం వాటాకు సమానమైన 10,68,96,146 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయడానికి కంపెనీ బోర్డు అనుమతినిచ్చింది. ఇందుకు సంబంధించి కోరమాండల్ ఇంటర్నేషనల్, ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కే లక్ష్మి రాజు(ప్రమోటర్), బ్రైట్ టౌన్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ ప్రైవేట్ లిమిటెడ్‌లు వాటా కొనుగోలు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కొనుగోలు ఒప్పందం వచ్చే కొన్ని నెలల్లో ముగియనున్నదని కోరమాండల్ వర్గాలు వెల్లడించాయి.

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

**మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా**
**3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం**
**రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం**




ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట.

**2027కల్లా 10 శాతం..**

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు.

**మరికొన్నింటిలో..**

వచ్చే మూడేండ్లకుపైగా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో భాగంగా ఎల్ఐసీతోపాటు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లోనూ వాటాలను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆయా కంపెనీల జాబితాను కూడా సిద్ధంగా ఉంచినట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, లీగల్ అడ్వైజర్ల సహాయార్థం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) దరఖాస్తులను ఆహ్వానించింది.

**నష్టాల్లో ఎల్ఐసీ షేర్లు**

గడిచిన ఏడాదికిపైగా కాలంలో ఎల్ఐసీ షేర్ విలువ 23.29 శాతం క్షీణించడం గమనార్హం. గత ఆరు నెలల్నే తీసుకుంటే 26.66 శాతం పతనం కనిపిస్తున్నది. ఈ నెల రోజుల్లోనే 3.37 శాతం పడిపోయింది. దీంతో ఎల్ఐసీ షేర్లలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నష్టాలే మిగులుతున్నట్టవుతున్నది. నిజానికి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ. వందలాది కంపెనీల్లో ఎల్ఐసీకి వాటాలున్నాయి. అయితే స్టాక్ మార్కెట్లు గతకొద్ది నెలలుగా నేలచూపుల్నే చూస్తుండటంతో ఈ వాటాలు కాస్తా ఆవిరైపోతున్నాయి. భారీ ఎత్తునే నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తున్నది. దాంతో స్టాక్ మార్కెట్ల వల్ల అటు బయటి కంపెనీల్లో పెట్టుబడులు, ఇటు సొంతంగా షేర్లు దిగజారిపోతుండటం.. ఎల్ఐసీ పాలసీదారులనూ కలవరపెడుతున్నదిప్పుడు.

# అమెరికాతో అంటకాగొద్దు

**కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశానికి నష్టమే**
**ట్రంప్ ఒత్తిళ్లకు మోదీ తలొగ్గడం దురదృష్టకరం**
**అగ్రరాజ్యం స్వార్థ ప్రయోజనాలను గుర్తించాలి**
**ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు**



ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అమెరికా భయం పట్టుకుంది. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు దిగుతుండటమే ఇందుకు కారణం. ఇరుగుపొరుగు దేశాలకు ఇప్పటికే సుంకాల సెగను తగిలించిన ట్రంప్.. వచ్చే నెల నుంచి భారత్‌కూ అది తప్పదని ప్రకటించేశారు. ఇక మన పొరుగు దేశం చైనాతో అమెరికా ఎప్పుడూ కాలు దువ్వుతూనే ఉంటుంది. ఇందుకు అనేక సమీకరణాలున్నాయి. ఈ విషయంలో ట్రంప్ రెండాకులు ఎక్కువే చదువుకున్నారు. అందుకే తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడైనా లేక మలిసారి అధ్యక్షుడిగా ఎన్నికై వచ్చినా చైనాపై గుడ్లురిమే చూస్తున్నారు. కానీ ఇక్కడ నొక్కిమరీ చెప్పుకోవాల్సిందేమిటంటే.. అమెరికా, ముఖ్యంగా ట్రంప్ నాకు ప్రాణమిత్రుడంటూ ప్రధాని నరేంద్ర మోదీ తిరుగుతున్నా.. భారత్‌పై సుంకాల సమరానికి తెర లేవడమే. ఇదే అంశంపై ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**ఇదీ సంగతి..**

అన్ని దేశాలను చూసినట్టుగానే ట్రంప్ భారత్‌నూ చూస్తున్నారు. కానీ ఇది అర్థం కాని మన పాలకులు ట్రంప్ సేవలో తరించిపోతున్నారు. ఆయన అడుగులకు మడుగులొత్తుతూ వంగివంగి దండాలు పెట్టడమే కాదు.. సాష్టాంగపడిపోతుండటం నిజంగా దురదృష్టకరం. అమెరికా-భారత్ రాజకీయాల్లో భావసారుప్యత కలిగిన రిపబ్లికన్ పార్టీ, బీజేపీలకు పెద్దలుగా ఉన్న ట్రంప్, మోదీలు.. అంతర్జాతీయ వేదికలపై చెట్టాపట్టాలేసుకుని తిరిగినా భారత్‌ను ఓ అవసరంగా అగ్రరాజ్యం చూస్తున్నదే తప్ప మరొకటి కాదు. ప్రధానంగా అన్నింటా తమ ఆధిపత్యానికి అడ్డుగా వస్తున్న చైనాను దెబ్బతీయాలంటే ప్రత్యామ్నాయం భారతేనని అమెరికాకు బాగా తెలుసు. అయితే చైనాతో మనకున్న (బీజేపీ భావజాలం) విభేదాల దృష్ట్యా అమెరికాను గుడ్డిగా అనుసరిస్తుండటమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పు అని చెప్పక తప్పదు. చైనాపై అమెరికాకున్న కసి తీరితే.. అప్పుడు భారతే టార్గెట్ అన్నది మరువద్దు. నిజానికి ట్రంప్ తమ దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారుగానీ భారత్‌కు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా చేస్తున్న మేలేమీ లేదు. మొదట్నుంచీ ట్రంప్ వైఖరి 'మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు.. మా ఇంటికొస్తే ఏం తెస్తారు' అన్నట్టుగానే ఉంటున్నది. తాను చెప్పదల్చుకున్నది ట్రంప్ సూటిగా చెప్తున్నా.. చైనాపై అమెరికా సుంకాలు పెంచితే ఏర్పడే వాణిజ్య యుద్ధం మనకు కలిసొస్తుందేమోనన్న భ్రమలో భారత్ ఉండటం చాలా విచారకరమే. ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ ఫార్మా రంగానికి ఎదురుదెబ్బే. ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. అయినప్పటికీ మా దేశంలోకి వచ్చే ఫార్మా దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ చెప్పడం.. దానికి బెంబేలెత్తిపోయి అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై సుంకాలను తగ్గించడం, మరికొన్నింటినీ పరిశీలిస్తుండటం మోదీ సర్కారు అపరిపక్వతకు నిదర్శనం. పైగా ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి అవసరం లేకున్నా, నష్టమని తెలిసినా.. అమెరికా నుంచి రక్షణ, చమురు దిగుమతుల్ని చేసుకోవాలనుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకే ముప్పు. రష్యా, అరబ్ దేశాలతో పోల్చితే అమెరికాలోని శిలాజ ఇంధనం ఖరీదెక్కువ. అయితే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని అమెరికా-భారత్ భావిస్తున్న నేపథ్యంలో మనపై ఈ భారం తప్పేట్టు లేదు. మన దగ్గర్నుంచి ఏం కొంటామన్నది చెప్పని ట్రంప్ సర్కారు.. మా దగ్గర్నుంచి మాత్రం ఇంత కొనాలని భారత్‌ను ఆదేశిస్తుండటం అమెరికా ఆధిపత్య ధోరణికి నిలువుటద్దమే.

**అన్నింటా వైఫల్యం**

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు, పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, కరోనాను ఎదుర్కోవడం, ద్రవ్యోల్బణం అదుపు, నిరుద్యోగం ఇలా చెప్పుకుంటూపోతే గడిచిన దాదాపు పదకొండేండ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నింటా విఫలమైందనే చెప్పవచ్చు. చివరకు 'మేక్ ఇన్ ఇండియా' అంటూ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రకటించిన పీఎల్ఐ స్కీమ్ కూడా దాదాపు ఉత్తదే అని తేలిపోయింది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్‌లను పెంచితే భారత్‌లో తయారై అమెరికాకు ఎగుమతి అవుతున్నవన్నీ ఒక్కసారిగా పిరమైపోతాయి. ముఖ్యంగా దేశంలో తయారవుతున్న స్మార్ట్‌ఫోన్లకు అమెరికాలో ధరలు పెరిగి గిరాకీ తగ్గిపోతుంది. ఇదే జరిగితే ఇక్కడున్న యాపిల్ (ఐఫోన్) తదితర సంస్థలన్నీ వెనక్కిపోవడం ఖాయమే. అల్యూమినియం, ఉక్కు మరికొన్నింటిపైనా సుంకాల భారం తప్పడం లేదు. కాబట్టి స్పష్టంగా చెప్పాలంటే ట్రంప్ టారిఫ్‌లతో భారత్‌కే ఎక్కువ నష్టం. అమెరికా నిర్ణయాలకు చైనా గట్టిగా స్పందిస్తుండటంతో దానికొచ్చే నష్టమేమీ లేదు. ఎటొచ్చి అటు అమెరికాకు, ఇటు చైనాకు దగ్గర కాలేక రెంటికీ చెడ్డ రేవడిలా మిగిలేది భారతే. ఈ ట్రేడ్ వార్‌తో చైనా నుంచి పరిశ్రమలు భారత్‌కు వచ్చినా.. అవే సుంకాలు ఇక్కడా ఉన్నందున కార్పొరేట్లు ఆఖరుకు అమెరికాకే వెళ్లిపోయే వీలున్నది. అయితే వాణిజ్యం విషయంలో కలిసి నడుద్దామంటూ ముందుకొచ్చిన చైనాతో భారత్ జట్టు కడితే లాభదాయకమనే చెప్పవచ్చు. సుంకాల సెగను తప్పించేందుకు ఆగమేఘాలపై అమెరికాకు వెళ్లిన మన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఒనగూరిందేమీ లేదు మరి. మొత్తానికి ట్రంప్ ధృతరాష్ట్ర కౌగిలి నుంచి మోదీ బయటపడితేనే భారత్‌కు భవిష్యత్తు. దేశ ప్రయోజనాలను ఫణంగా పట్టైనా, పార్టీ ప్రయోజనాలను చూసుకుంటే మాత్రం అంతకన్నా ఘోర తప్పిదం మరొకటి ఉండదు.

**జీటీఆర్ఐదీ ఇదే మాట..**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కారు అనవసరంగా భయపడిపోతున్నదని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడుతున్నది. ట్రంప్ టారిఫ్‌లకు బెంబేలెత్తిపోయి చర్చలు జరుపాల్సిన పనిలేదని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ అంటున్నారు. చైనా, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు స్పందిస్తున్నట్టుగానే ట్రంప్ సుంకాల విషయంలో భారత్ వైఖరి ఉండాలని సూచించారు. అమెరికా మోటర్‌సైకిళ్లు తదితరాలపై సుంకాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జీటీఆర్ఐ వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. అమెరికా ప్రయోజనాలు ఎక్కువగా ఉండేలా ట్రంప్ చేస్తున్న ఒత్తిళ్లకు భారత ప్రభుత్వం తలొగ్గితే నష్టమేనంటున్న ఆయన.. తప్పుడు గణాంకాలు, సమాచారంతో ట్రంప్ సర్కారు లేనిపోని విమర్శలకు దిగుతున్నదని మండిపడ్డారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమెరికా డిమాండ్లను ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుండటం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తున్నది.

# ఇండస్‌ఇండ్ లెక్కల్లో 2,100 కోట్లు తేడా




**డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో బయటపడ్డ వైనం**
**ఒక్కరోజే 27 శాతానికిపైగా పడిపోయిన బ్యాంక్ షేర్ విలువ**

దేశంలోని టాప్-5 ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో ఏకంగా రూ.2,100 కోట్ల తేడా బయటపడింది. గత ఏడాది డిసెంబర్ నాటికున్న బ్యాంక్ నికర విలువలో ఇది దాదాపు 2.35 శాతానికి సమానం కావడం గమనార్హం. కాగా, డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో ఈ వ్యత్యాసాన్ని బ్యాంక్ గుర్తించింది. నిరుడు సెప్టెంబర్, అక్టోబర్ అకౌంటింగ్‌లో తప్పుల్ని కనుగొన్నామని, గత వారమే ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు ప్రాథమికంగా తెలియపర్చామని బ్యాంక్ సీఈవో, ఎండీ సుమంత్ కత్‌పాలియా తాజాగా తెలిపారు. అయితే బ్యాంక్ లాభాలు, మూలధనం దృష్ట్యా సదరు రూ.2,100 కోట్లను సర్దుబాటు చేసుకునే సామర్థ్యం తమకున్నదని చెప్పినా.. స్టాక్ మార్కెట్లలో మదుపరుల భయాలను అడ్డుకోలేకపోయారు. మంగళవారం ట్రేడింగ్‌లో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో 27 శాతానికిపైగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్ విలువ దిగజారింది. బీఎస్ఈలో 27.17 శాతం కోల్పోయి రూ.655.95 వద్ద ముగియగా, ఒకానొక దశలో 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.649కి పతనమైంది. ఎన్ఎస్ఈలోనూ 27.06 శాతం నష్టపోయి రూ.656.80 వద్ద నిలిచింది. నిజానికి సోమవారమే ఈ సమాచారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియపర్చగా.. లెక్కల్లో అసలు తేడా ఎంతన్నది వచ్చే నెల్లోగానీ తెలియకుండా ఉన్నది. ఓ బయటి ఏజెన్సీతో బ్యాంక్ విచారణ జరిపిస్తున్నది. ఆ నివేదిక వస్తేగానీ అకౌంటింగ్‌లో కచ్చితమైన వ్యత్యాసం వెలుగుచూడదు.

**అసలేం జరిగింది..**

గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. దీనివల్ల రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసం వచ్చింది. దీన్ని చక్కదిద్దేంత మూలధనం ఉందని చెప్పినా ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు తెగబడ్డారు. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న ఆందోళనలు మదుపరుల్లో నెలకొన్నాయి. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది. దీంతో సోమవారం బ్యాంక్ షేర్ 4 శాతం వరకు నష్టపోయింది. ఈ క్రమంలో మంగళవారం ఏడాది కనిష్ఠానికి క్షీణించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com